RNI.No. APTEL/2014/57702
ESTD: 1999
www.voodayam.com
Postal Regd. No. GTR/117/2025-27




# వుదయం




గుంటూరు | 30-01-2026 శుక్రవారం | సంపుటి : 12 | సంచిక : 336 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal
Follow us on






## ఉత్సాహంగా అరకు ఫెస్ట్

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

అరకు: అల్లూరి జిల్లాలో ఆంధ్రా ఊటీ అరకులోయలో అరకు ఉత్సవాలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ ఫెస్‌ట్‌ను మంత్రులు కందుల దుర్గేశ్, గుమ్మడి సంధ్యారాణి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను మంత్రులు పరిశీలించారు. అనంతరం కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## చిన్నారులను సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంచాల్సిందే

- తరచూ ఫేక్ పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు
- మంత్రి లోకేశ్ నేతృత్వంలో మంత్రుల బృందం సమావేశం



**అమరావతి (వుదయం):** నిర్ణీత వయసుకు లోబడిన మైనర్లను సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంచే విషయమై విధివిధానాలను రూపొందించాలని మంత్రి నారా లోకేశ్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. సామాజిక మాధ్యమ జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడంపై మంత్రి లోకేశ్ అధ్యక్షతన సచివాలయంలో బుధవారం మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, హోం మంత్రి అనిత, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, అధికారులు పాల్గొన్నారు. లోకేశ్ మాట్లాడుతూ...చిన్నారులకు సంబంధించి సామాజిక మాధ్యమాల వాడకాన్ని నిషేధం విధించే అంశంపై సింగపూర్, ఆస్ట్రేలియా, మలేసియా, ఫ్రాన్స్‌లలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ... మలేసియాలో మై డిజిటల్ ఐడీ, పాస్‌పోర్ట్ వివరాలతో ఈకేవైసీ అనుసంధానం ద్వారా 16 సంవత్సరాల పైబడిన వారికి మాత్రమే సోషల్ మీడియా యాక్సెస్ ఉందని తెలిపారు. చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలన్న విషయమై మంత్రుల బృంద సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఎంత వయోపరిమితి విధించాలనే విషయమై వివిధ దేశాల్లో చట్టాలను పరిశీలించాలని మంత్రుల బృందం అధికారులకు సూచించింది.

**కులం, మతం, ప్రాంతం అంటూ విద్వేషం చిమ్మితే కఠిన చర్యలు**

సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వార్తలు పోస్టు చేసే వారితో పాటు కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే హ్యాబిచ్యువల్ అఫెండర్స్‌ను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. దీనిపై చర్చించేందుకు గూగుల్, మెటా, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమ ప్లాట్‌ఫాం కంప్లయన్స్ ఆఫీసర్లను కూడా వచ్చే సమావేశానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## లాభాపేక్ష లేకుండా ఆసుపత్రులు నిర్మిస్తే రాయితీలు



- నియోజకవర్గానికో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి
- ఏప్రిల్ 1నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ : సీఎం చంద్రబాబు

**వుదయం, అమరావతి:** రాష్ట్రంలో ఆసుపత్రుల ఏర్పాటుకు ముందుకొచ్చే ప్రముఖ ఆసుపత్రుల యాజమాన్యాలకు..లాభాపేక్ష లేకుండా వైద్యశాలల నిర్వహణ చేపట్టేవారికి రాయితీలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం వైద్యారోగ్య శాఖపై సీఎం సమీక్షించారు. ప్రతి నియోజకవర్గంలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మల్టీస్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీ అమల్లోకి రానున్న క్రమంలో వైద్యారోగ్య శాఖ చేపట్టే చర్యలపై సీఎం ఆరాతీశారు. ప్రజారోగ్యమే ప్రధాన ఎజెండాగా సంజీవని: ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేలా క్షేత్రస్థాయిలో వివిధ ప్రణాళికలు చేపట్టాలని వైద్యాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. 'ప్రజారోగ్యం వివరాలు నమోదుచేసి, పర్యవేక్షించేలా చిత్తూరు జిల్లాలో చేపట్టిన సంజీవని ప్రాజెక్టును త్వరలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలి. ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేసేలా ఈ ప్రాజెక్టు రూపొందిస్తున్నాం. ప్రజలకు వైద్యసేవలు అందించడంతో పాటు.. ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా ఈ ప్రాజెక్టు తీర్చిదిద్దుతున్నాం. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలి? పోషకాహారాల వల్ల ఉపయోగాలేంటనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. న్యూట్రిషన్ యాప్ కూడా అందుబాటులోకి తేవాలి. ప్రజారోగ్యమే ప్రధాన ఎజెండాగా సంజీవని ప్రాజెక్టు చేపట్టాం' అని సీఎం పేర్కొన్నారు. నియోజకవర్గాల్లో టాస్క్‌ఫోర్స్: సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్‌ను ప్రాధాన్యంగా తీసుకోవాలని, ఇందులోభాగంగా 72.73 లక్షల మందికి వైద్యపరీక్షలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 'ప్రజల ఆరోగ్య సమాచారం ప్రభుత్వం వద్ద సిద్ధంగా ఉండాలి.ఎనీమియా, గుండెవ్యాధులు, మధుమేహం, కిడ్నీ సమస్యలు, కాలేయ వ్యాధులపై అధ్యయనం చేయాలి. హైరిస్క్‌లో ఉన్నవారిని ఎలర్ట్ చేసి మెరుగైన వైద్యం అందేలా చూడాలి. ప్రజారోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నియోజకవర్గాల్లో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలి. ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య తగ్గించేలా ప్రజల్లో ఆరోగ్య అవగాహన కల్పించడమే లక్ష్యంగా సంజీవని ప్రాజెక్టు అమలుచేయాలి' అని స్పష్టంచేశారు. అవేర్ 2.0 ద్వారా అప్రమత్తం: క్షేత్రస్థాయిలో ప్రజారోగ్యం, వ్యాధుల తీవ్రత లాంటి అంశాలపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలి సీఎం సూచించారు. 'మలేరియా, టైఫాయిడ్, డెంగీ, స్క్రబ్ టైఫస్ లాంటి వ్యాధులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. ఈ సమాచారం ఎప్పటికప్పుడు అవేర్ 2.0 వ్యవస్థలో అప్‌డేట్ చేయాలి. ఆ సమాచారం ఆధారంగా క్షేత్రస్థాయిలో అప్రమత్తం చేయాలి. కాన్పు అవ్వగానే జనన రిజిస్ట్రేషన్ జరిగేలా చూడాలి' అని ఆదేశించారు.

**ఎంపీహెచ్‌ఏలకు ఊరట**

మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ల (మేల్) నియామకాల అంశాన్ని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు సీఎం వద్ద ప్రస్తావించారు. 730 మంది ఎంపీహెచ్‌ఏలు ఉన్నారని, సుప్రీంకోర్టు తీర్పు విషయాన్ని దృష్టికి తెచ్చారు. స్పందించిన సీఎం.. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఎంపీహెచ్‌ఏలను విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు.

## ఐజీఓటీలో చరిత్ర సృష్టించిన ఏపీ






**వుదయం, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరోసారి జాతీయస్థాయిలో చారిత్రక విజయాన్ని అందుకుంది. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కమిషన్ కర్మ యోగి కార్యక్రమంలో భాగంగా నడుస్తున్న ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆన్‌లైన్ ట్రైనింగ్ (ఐజీఓటీ) ప్లాట్ ఫాం పై రాష్ట్రం నుంచి కోటి కోర్సులకు నమోదు చేసుకోగా.. 80 లక్షల కోర్సులు పూర్తిచేసిన తొలి రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఈ అసాధారణ విజయం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్య వృద్ధి, నిరంతర శిక్షణ, ఆధునిక పాలనా విధానాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు సాక్ష్యంగా నిలుస్తోంది. ప్రజలకు మరింత సమర్థంగా, పారదర్శకంగా సేవలు అందించాలనే దృఢ సంకల్పాన్ని స్పష్టం చేస్తోంది. ఐజీఓటీ కర్మ యోగి వేదిక ద్వారా రాష్ట్రంలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాలనా నైపుణ్యాలు, ఆర్థిక నిర్వహణ, సాంకేతిక జ్ఞానం, ప్రజాసేవ, నాయకత్వం, విధాన రూపకల్పన లాంటి కీలక రంగాల్లో శిక్షణ పొందుతున్నారు. వ్యక్తిగత అభివృద్ధితో పాటు సంస్థాగత సామర్థ్యాన్ని పెంచడమే ఈ కార్యక్రమం లక్ష్యం. ప్రజా కేంద్రీకృత పాలన దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రయత్నాలకు ఇది బలమైన పునాదిగా నిలుస్తోంది. రాబోయే రోజుల్లో మరిన్ని విభాగాల వారీగా ప్రత్యేక కోర్సులు, ఆధునిక టెక్నాలజీ ఆధారిత లెర్నింగ్ మాడ్యూళ్లు, అదనపు శిక్షణ కార్యక్రమాలను అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## పేరు మార్చి ఏమార్చిన భోలే బాబా!



- అన్నీ తెలిసీ తనిఖీ బృందాల తప్పుడు నివేదికలు
- అడ్డగోలుగా టెండర్.. నిబంధనల మార్పు
- భారీ నెయ్యి మోసానికి అదే కారణం
- సిట్ దర్యాప్తులో వెల్లడి

**అమరావతి, (వుదయం):** మొదట్లో హర్ష్ డెయిరీ పేరుతో తితిదేకి కల్తీ నెయ్యి సరఫరా చేసిన సంస్థ తర్వాత భోలే బాబా సంస్థగా పేరు మార్చుకుని ఏమార్చినట్లు సిట్ దర్యాప్తులో బయటపడింది. వైకాపా హయాంలో తితిదే నిబంధనల్ని తుంగలో తొక్కుతూ ప్రైవేటు డెయిరీలకు ఎర్ర తివాచీ పరచి, సహకార డెయిరీలు టెండర్లలో పాల్గొనకుండా చేసిన వైనం తేటతెల్లమైంది. ప్రైవేటు డెయిరీల సాంకేతిక అర్హతల్ని నిర్ధారించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో ఏర్పాటైన కమిటీలు భోలే బాబా డెయిరీకి అనుకూలంగా పదే పదే తప్పుడు నివేదికలు ఇచ్చాయి. ఆ సంస్థకు టెండర్లు దక్కుతూనే ఉన్నాయి.

**తప్పుడు నివేదికల ఆధారంగా టెండర్లు**

డెయిరీలను తనిఖీ చేసి సాంకేతిక అర్హతల్ని నిర్ధారించేందుకు ఏర్పాటైన అధికారులు, నిపుణుల కమిటీలు ప్రలోభాలకు లొంగి కళ్లు మూసుకుని నివేదికలు ఇచ్చాయి. హర్ష్ ఫ్రెష్ డెయిరీ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.. భోలే బాబా డెయిరీకి మొదట్లో ఉన్న పేరు ఇది. హర్ష్ డెయిరీ 2018 నుంచి తితిదే నెయ్యి టెండర్లలో పాల్గొంటోంది. 2018 ఏప్రిల్ 17న అప్పటి ఈవో ఆదేశాల మేరకు.. హర్ష్ డెయిరీని తనిఖీ చేసేందుకు కమిటీని నియమించారు. కొనుగోళ్ల విభాగం జీఎం జి.జగదీశ్వర్‌రెడ్డి, ఎస్వీ గో సంరక్షణశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డి, డెయిరీ రంగ నిపుణుడు బత్తుల సురేంద్రనాథ్ భగవాన్‌పుర్‌లోని ఆ సంస్థ డెయిరీని సందర్శించారు. ఆ సంస్థ రోజుకు 1,33,500 లీటర్ల ఆవుపాలు సేకరిస్తోందని, నిత్యం 4 టన్నుల నెయ్యి ఉత్పత్తి చేస్తోందని తప్పుడు నివేదిక ఇచ్చారు.

**సహకార డెయిరీల్ని తప్పించేందుకు..!**

నెయ్యి కొనుగోలుకు సంబంధించిన టెండర్ నిబంధనల్ని మరింత కట్టుదిట్టం చేసేందుకు 2019 ఏప్రిల్‌లో అప్పటి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ఆమోదం మేరకు తితిదే అధికారులు, డెయిరీ రంగ నిపుణులతో కమిటీ ఏర్పాటైంది. నేషనల్ కేటగిరీ టెండర్లలో పాల్గొనే డెయిరీలకు అర్హత నిబంధనలపై కమిటీ పలు సిఫారసులు చేసింది. అంతవరకు రోజుకు 6 టన్నుల నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం ఉండాలన్న నిబంధనను 12 టన్నులకు పెంచింది. వార్షిక టర్నోవర్‌ను రూ.150 కోట్ల నుంచి రూ.250 కోట్లకు పెంచింది. రోజుకు 4 లక్షల లీటర్ల పాల సేకరణ సామర్థ్యం ఉండాలన్న నిబంధన పెట్టింది. 2019 ఆగస్టు నుంచి అవి అమల్లోకి వచ్చాయి. కానీ 4 నెలలు గడవక ముందే ఈ సారి టెండర్ నిబంధనల్ని ప్రైవేటు సంస్థలకు అనుగుణంగా మార్చేందుకు 2020 జనవరిలో మరో కమిటీ ఏర్పాటైంది. రోజుకు 4 లక్షల లీటర్ల పాలసేకరణ నిబంధన తీసేశారు. కనీసం మూడేళ్ల అనుభవం ఉన్న డెయిరీనే టెండర్లలో పాల్గొనాలన్న నిబంధన ఏడాదికి తగ్గించారు. 12 టన్నుల నెయ్యి ఉత్పత్తి సామర్థ్యాన్ని 8 టన్నులకు తగ్గించారు. వార్షిక టర్నోవర్ సామర్థ్యాన్ని రూ.250 కోట్ల నుంచి 150 కోట్లకు తగ్గించారు. అసలు పాలే సేకరించని ప్రైవేటు డెయిరీలకు రాచబాట పరిచేందుకు ఈ నిబంధనలు 2020 ఫిబ్రవరి నెలాఖరు నుంచి అమల్లోకి తెచ్చారని సిట్ పేర్కొంది.

**పేరు మార్పులో మతలబు**

హర్ష్ డెయిరీ పేరుతో టెండర్‌లో పాల్గొని నెయ్యి సరఫరా టెండర్ దక్కించుకోలేమని అర్థమవడంతో దాని డైరెక్టర్లు డెయిరీ పేరుని 2021 జులైలో భోలే బాబా ఒరొగానిక్ డెయిరీ మిల్క్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చేశారు. 2021 అక్టోబరులో 25 లక్షల కిలోల నెయ్యిని ట్యాంకర్లలో సరఫరా చేసేందుకు తితిదే పిలిచిన టెండర్లలో భోలేబాబా పేరుతో పాల్గొన్నారు. ఈసారి తనిఖీకి వెళ్లిన కమిటీ దానికి సాంకేతిక అర్హత ఉందని తేల్చేసింది. ఆ సంస్థ ఆవుపాలు, వెన్న కొనుగోలు చేసి నెయ్యి ఉత్పత్తి చేస్తున్నట్టు సర్టిఫికెట్ ఇచ్చేసింది. అక్కడ సదుపాయాలు బాగున్నాయని పేర్కొంది. కానీ తనిఖీ బృందం తప్పుడు నివేదిక ఇచ్చిందని, భోలేబాబా సంస్థ ఎప్పటిలానే ఒక్క లీటరు ఆవుపాలు కూడా కొనలేదని దర్యాప్తులో తేలింది. ఆ టెండర్లలో ఎల్2గా నిలిచిన భోలే బాబా సంస్థ 7,17,500 కిలలో నెయ్యి సరఫరా ఆర్డర్ దక్కించుకుని కల్తీ నెయ్యి సరఫరా చేసింది. అదే కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా మరో 72,450 కిలోల నెయ్యి సరఫరా ఆర్డర్ దక్కించుకుంది. ఆ తర్వాత కూడా ఆ కమిటీ పదే పదే టెండర్లు దక్కించుకుంటూనే ఉంది.

## రెండు కంటైనర్లు ఢీ డ్రైవర్ సజీవదహనం



**వుదయం:** కాకినాడ జిల్లాలోని కత్తిపూడి జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు సజీవ దహనం కాగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భీమవరం నుంచి మూలపేటకు ఆక్వా మేతతో వెళుతున్న ఓ కంటైనర్ కత్తిపూడి జంక్షన్ వద్ద మలుపు తిరుగుతున్న క్రమంలో.. కోల్‌కతా నుంచి చెన్నై కాటన్ వేస్ట్ బండిల్స్ లోడుతో వస్తున్న మరో కంటైనర్ ఢీకొంది. వెంటనే మంటలు చెలరేగి రెండు కంటైనర్ల ముందు భాగాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో కాటన్ లారీ డ్రైవర్ కమల్ షేక్(43) సజీవ దహనమయ్యాడు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సజీవ దహనమైన డ్రైవర్ కోల్‌కతాకు చెందిన వ్యక్తిగా నిర్ధారణ అయినట్లు ప్రత్తిపాడు సీఐ సూర్య అప్పారావు తెలిపారు. అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హోంగార్డు నివాసంలో ఏసీబీ సోదాలు



**వుదయం:** విజయనగరం జిల్లాలో ఏసీబీ సోదాలు చేపట్టింది. ఎస్.కోటలో హోంగార్డు నెట్టి శ్రీనివాసరావు నివాసంలో తనిఖీలు చేసింది. అక్రమ సంపాదనతో ఆయన భారీగా డబ్బు, ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయనగరం, గుర్లతో పాటు విశాఖలో రెండు చోట్ల తనిఖీలు జరుగుతున్నాయి. శ్రీనివాసరావు సుమారు 15 ఏళ్లుగా హోంగార్డుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆయన విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్నారు.



## అంగన్వాడీ అవార్డుల్లో ధర్మ తాళ్ల గూడెం గిరిజన బిడ్డ లక్ష్మీ కుమారి

**వీఆర్ పురం జనవరి 29 వుదయం న్యూస్.** కూనవరం ఐసిడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని వి.ఆర్.పురం మండలం వడ్డిగూడెం గ్రామానికి చెందిన అంగన్వాడీ కార్యకర్త" లక్ష్మి కుమారి "ఒకరిగా ఎంపిక కావడం గర్వ కారణంగా నిలిచింది.ఈ అవార్డు అందుకొని మండలానికి వచ్చిన సందర్భంగా కూనవరం ఐసిడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ మల్లిక సమక్షంలో అంగన్వాడీ సిబ్బంది లక్ష్మి కుమారి దంపతులను సన్మానం చేశారు.ఈ అవార్డు రావడానికి ప్రధాన కారణంగా నిలిచాయి. అభినందన కార్యక్రమంలో సూపర్వైజర్లు , నాయోమి రాణి, పద్మావతి, వనజాక్ష్మి ప్రతమ్ సంస్థ కోఆర్డినేటర్ పవన్ కుమార్, కూనవరం వీఆర్పురం పరిధిలోని అంగన్వాడీ వర్కర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొని లక్ష్మి కుమారిని ఘనంగా అభినందించారు. గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి అవార్డు వరకు ఆమె ఎదగడం వడ్డిగూడెం గ్రామానికి గర్వకారణమని, అంగన్వాడీ కార్యకర్తల సేవలకు ఇది పెద్ద ప్రోత్సాహకంగా నిలుస్తుందని గ్రామ స్తులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ మేడం వి మల్లిక,సుపర్ వైజర్ నసయోమి రాణి, పద్మ వతి,వనజాక్ష్మిప్రతమ్ సంస్థ కోఆర్డినేటర్ పవన్ కుమార్ ,ఆఫీస్ సిబ్బంది ,కూనవరం,వి.ఆర్.పురం వర్కర్స్ పాల్గొన్నారు .

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

### డాక్టర్ దీప్తి



**కావలి, జనవరి 29, వుదయం న్యూస్:** క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఒంగోలుకు చెందిన హెచ్.సి.జి ఎం.ఎస్.ఆర్ క్యాన్సర్ సెంటర్ వైద్యులు ఆంకాలజిస్ట్ డాక్టర్ దీప్తి పేర్కొన్నారు. అవగాహన లేమితో అనేక మంది క్యాన్సర్ వ్యాధి లక్షణాలను గుర్తించలేక వ్యాధి తీవ్రత అధికమైన సమయంలో వ్యయ, ప్రయాసలకు గురవుతున్నారని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమయంలో కావలి ఐఎంఏ సభ్యులు, సీనియర్ వైద్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పాల్గొని ఆయా రకాల క్యాన్సర్ వ్యాధులపై, తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కావలి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బ్రిజిత మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో ఆశ వర్కర్లు, ఏ.ఎన్.యంల ద్వారా క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, వారి నుంచి కొన్ని ప్రశ్నలు అడుగుతూ, సమాధానాలు సేకరించే పనిలో ఉన్నారని, ప్రజలు చెప్పే సమాధానాలను ఆధారంగా క్యాన్సర్ సూచనలను తెలుసుకోగలమన్నారు. అలాగే క్యాన్సర్ వ్యాధి సంబంధించి వ్యాక్సిన్ కూడా రాబోతుందని అందుకు సంబంధించిన కార్యాచరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం కావలి ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో సూపర్నెంట్ డాక్టర్ ఉషాబాల, ఆర్.ఎం.ఓ డాక్టర్ ప్రమీల కుమారిల ఆధ్వర్యంలో హెచ్.సి.జి ఎం.ఎస్.ఆర్ క్యాన్సర్ సెంటర్ వారితో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆంకాలజిస్ట్ డాక్టర్ దీప్తి 150 మంది మహిళలు, పురుషులకు కలిపి స్క్రీనింగ్ పరీక్షలు చేపట్టారు. అందులో పలువురిని మెరుగైన స్క్రీనింగ్ టెస్ట్ ల కొరకు సిఫారసు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని హెచ్.సి.జి ఎం.ఎస్.ఆర్ క్యాన్సర్ సెంటర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సిహెచ్ శరత్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టడం జరిగింది.

## ఆర్ఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**పులివెందుల, జనవరి 29, (వుదయం ప్రతినిధి)** పులివెందుల ఎంపీ కార్యాలయంలో ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండరు ఎంపీ వై. యస్.అవినాష్ రెడ్డి ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో గండి దేవస్థాన చైర్మన్ కావలి కృష్ణ తేజ, ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంశీ, ప్రధాన కార్యదర్శి సాయి, జిల్లా ఉపాధ్యక్షులు బాల సుందరం, మల్లికార్జున తదితరులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరమ్ (ఆర్ యస్ యఫ్ ) నిరంతరం విద్యారంగ సమస్యలపై, రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం పోరాడుతున సంఘం అని కడప ఎంపీ వై. యస్. అవినాష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న పెండింగ్లో ఉన్న 6,400కోట్లరూ. స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో ఘోరం విఫలమైందన్నారు ప్రభుత్వ వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమన్నారు విభజన చట్టంలో చెప్పబడిన కడప ఉక్కు పరిశ్రమకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని , పెండ్లిమర్రి వరకు ఆగిన కడప బెంగళూరు రైల్వే లైన్ పూర్తి చేయాలని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11,12,13 తేదీలలో కన్యతీర్థం నుండి కడప వరకు బైక్ యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ యాత్ర జయప్రదానికి రాయలసీమ ప్రజానికం పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## చంద్రబాబు నాయుడు, లోకేష్‌తో ఎంవీ రమణ యాదవ్





**రాయచోటి, జనవరి 29, (వుదయం ప్రతినిధి)** రాయచోటి నియోజవర్గానికి అధిక నిధులు కేటాయించాలని కోరుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ను కలిసిన తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ యదవ్ రాయచోటి నియోజవర్గానికి అధిక నిధులు కేటాయించాలని కోరుతూ బుధవారం అమరావతి టిడిపి కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నపించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ యదవ్ మాట్లాడుతూ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిత్యం ప్రజలలో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నారని, రాయచోటి నియోజకవర్గం అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అధిక నిధులు ఇచ్చేటట్లు అధికారులను ఆదేశించాలని విన్నపించారు.

## వసంతపేటకు చెందిన సురేష్ బాబు ఏఎస్ఓగా ఎంపిక



**ప్రొద్దుటూరు, జనవరి 29, (వుదయం ప్రతినిధి)** పట్టణంలోని వసంత పేట కు చెందిన మోతుకూరు సుబ్రహ్మణ్యం, అంజనమ్మ పెద్ద కుమారుడు మోతుకూరు సురేష్ బాబు ఇటీవల ఏపీపీఎస్సీ విడుదల చెసిన గ్రూప్2 ఫలితాల్లో విజయం సాధించి ఆంధ్ర ప్రదేశ్ జనరల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా సెలెక్ట్ అయ్యారు. తండ్రి స్థానిక పాత మార్కెట్ ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నారు. తమ కుమారుడు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా విభాగంలో ఏఎస్ఓ గా సెలెక్ట్ అవ్వడం తో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక ప్రజలు, బందు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## జిలాని కుమార్తె వివాహంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**ఆత్మకూరు (వుదయం ప్రతినిధి) జనవరి 29 తేదీ** ఆత్మకూరు పట్టణంలోని 18 వార్డు లో కొమ్మి అభిమాని జిలానీ కుమార్తె వివాహంలో పాల్గొనటువంటి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులుకొమ్మి లక్ష్మయ్య నాయుడు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పుట్టుపల్లి రంతుల్ల ,ఆషీకిన్ మరియు వారి మిత్ర బృందం పాల్గొన్నది.

## దేశం కోసం పోరాడిన కుటుంబానికే రక్షణ లేదు

- కడప ఎమ్మెల్యే మాధవరెడ్డి అనుచరులు కూల్చివేత గోరం
- అఖిలపక్ష నాయకులు



**కడప, జనవరి 29, (వుదయం ప్రతినిధి)** భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల అయినప్పటికీ రెండో ప్రపంచ యుద్ధంలో పోరాడిన కుటుంబానికే కడపలో రక్షణ లేదని అనేక అఖిలపక్ష పార్టీలు నాయకులు తెలిపారు. గురువారం కడప నగరం ఎర్రముక్కపల్లి సర్కిల్ నుంచి కొత్త బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ సర్కిల్ వరకు కలిసి వచ్చిన పార్టీలన్నిటిని కలుపుకొని కడప ఎమ్మెల్యే మాధవరెడ్డి అనుచరులు కూల్చివేసిన గోరాతి ఘోరం అన్నారు. కూల్చిన ఇంటికి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు గాలి చంద్ర, వైసిపి నాయకులు వల్లూరి కిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు జయచంద్ర, కాంగ్రెస్ నగర అధ్యక్షులు గౌస్ పీర్ వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ భాస్కర్ భార్గవి ప్రమీలారాణి కుటుంబాలకు చెందిన 12 సెంట్స్ స్థలాన్ని తిరుపతికి చెందిన వెంకటసుబ్బారెడ్డి దగ్గర తాకట్టుపెట్టి 20 లక్షల రూపాయలు 2012లో తెచ్చుకున్నారు. అందుకు 2019 సంవత్సరానికి 98 లక్షల రూపాయలు కట్టారంట కానీ వారికి రెండు కోట్ల రూపాయలు కావాలని ఇంటి పట్టాలు ఇవ్వకుండా వేధింపులు మొదలుపెట్టారు. ఈ విషయం పోలీస్ స్టేషన్లో ఉండగా 2024లో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత కడప ఎమ్మెల్యే మాధవరెడ్డి బంధువర్గం లక్ష్మిరెడ్డి, ద్వారకనాథరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి ఆ స్థలానికి సంబంధించిన కాగితాలను తీసుకొని టెక్నాలజీని ఉపయోగించుకొని తప్పుడు రిజిస్ట్రేషన్ వెంకటసుబ్బారెడ్డి నుంచి చేపించుకున్నారు.

ఈ విషయం కోర్టులో ఇంకా తేలకున్నప్పటికీ ప్రభుత్వ మాదే అంటూ దౌర్జన్యాలు చేస్తూ ఉన్నారు. మూడు రోజుల క్రితం ఎమ్మెల్యే భర్త అయినా శ్రీనివాస్ రెడ్డి దగ్గర పంచాయతీ జరిగింది కానీ రిపబ్లిక్ డే రోజున అధికారులందరూ బిజీగా ఉంటారని తెలిసి వంద మంది బలగాలతో రెండు జెసిబి లు తీసుకొచ్చి ఇంట్లో పండుకొని ఉన్న స్త్రీలను పిల్లలను వృద్ధులను బయటకు ఈడ్చుకొని వచి రోడ్డులో పడేసి తమ వద్ద ఉన్న సెల్ ఫోన్ లను తాళిబొట్లు కూడా తెంపుకొని గట్టిగా అరిచితే గొంతులో కత్తి దింపుతా అంటూ బెదిరించి నోరు అధమం బట్టి పడేసి ఇండ్లను జెసిబి లతో అర్ధరాత్రి నేలమట్టం చేశారని తెలిపారు ఇంతటి కర్కోటకమైన పనులు మనుషులు ఎవరు చేయరని వారు ఏ పార్టీకి చెందిన వారైనా మానవత్వం లేని మృగాలని చట్టపరంగా వారినీ ఉరితీయాలని సమాజంలో ఉండడానికి అర్హులు కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట శివ ఆంట్ మాల్యాద్రి కొండ సుబ్బయ్య సురేష్ కంచుపాటి బాబు రామోజీ ఇమ్మానియేల్ వినోద్ కుమార్ ఓ బులేష్ పుల్లయ్య సి కె కుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ధార్మికతపై దాడి చేసిన వైసీపీ ప్రభుత్వానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ

### ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ



**విజయవాడ జనవరి 29 వుదయం న్యూస్ బ్యూరో:** –శ్రీవారి తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న విషయం సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటైన సిట్ దర్యాప్తు సంస్థ స్పష్టంగా తేల్చి చెప్పిందని ఇది జగన్ ప్రభుత్వానికి చెప్ప పెట్టులాంటిదని, ధార్మికతపై దాడి చేసిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు కూడా బుద్ది చెప్పారని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ తెలిపారు. గురువారం గురునానక్ నగర్ లోని ఎం.పి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మీడియా వారితో మాట్లాడుతూ ఇది కేవలం ఒక నాణ్యత లోపం కాదని, ఇది హిందూ మతంపై జరిగిన నీచమైన దాడి అని ఆమె తీవ్రంగా మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు జగన్ మోహన్ రెడ్డి పాలనలో తిరుమల లడ్డూ ప్రసాదంలో సరైన నెయ్యి వాసన కూడా రావడం లేదని భక్తులు అప్పుడే ఆవేదన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ఆ రోజునే టీడీపీ ఈ అంశంపై అనుమానాలు వ్యక్తం చేసినా, వైసీపీ నాయకులు బుకాయించారని విమర్శించారు. ఈ రోజు సుప్రీం కోర్టు పర్యవేక్షణలోని సిట్ దర్యాప్తులో లడ్డూ తయారీలో వాడింది అసలు నెయ్యే కాదని తేల్చి చెప్పిందన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఇంత ఘోరమైన పాపం చేసిన జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. వైకాపా వారికి ధార్మికతన్నా, భక్తుల మనోభావాలన్నా లెక్క లేదని దేవుడి ప్రసాదంలో కూడా అవినీతి చేయగలిగే స్థాయికి దిగజారారని ఘాటుగా వ్యాఖ్యానించారు. జగన్ మోహన్ రెడ్డి పాలన మొత్తం అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలతో నిండిపో3యిందన్నారు. హిందువులు దేవదేవుడిగా భావించే వెంకటేశ్వర స్వామి లడ్డూలో జంతు నూనెలు కలపడం కంటే నీచమైన చర్య ఇంకేదీ లేదన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిసిపోగు రాజేష్ ( దళిత రత్న ) తో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## సుదీర్ఘ ప్రజా సేవతో కృష్ణారావు చిరస్మరణీయులు

### లక్ష్మీపురం పీఏసీఎస్ చైర్మన్, చల్లపల్లి మాజీ ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్

**అవనిగడ్డ జనవరి29 (వుదయం ప్రతినిధి):** సుదీర్ఘ ప్రజాసేవతో ఎంవీ కృష్ణారావు చిరస్మరణీయులయ్యారని లక్ష్మీపురం పీఏసీఎస్ చైర్మన్, చల్లపల్లి మాజీ ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంకబాబు) అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ పునర్నిర్మాత స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం అవనిగడ్డ వంతెన సెంటరులో ఎంవీ కృష్ణారావు విగ్రహానికి లంకబాబు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా అనేక శాఖలను సమర్థవంతంగా నిర్వహించి, రాష్ట్ర అభివృద్ధిలో ఎంవీ కృష్ణారావు కీలక భాగస్వామిగా నిలిచారన్నారు. అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధికి, దివిసీమ పునర్ నిర్మాణానికి, తెలుగు భాష అభివృద్ధికి ఎంవీ కృష్ణారావు విశేష కృషి చేసారని తెలిపారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీ, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, అన్నపరెడ్డి రామదాసు, బచ్చు శ్రీహరి, దేగల రాఘవ, పులిగడ్డ బాలు శ్రీనివాస్, ఆకుల సీతా మహాలక్ష్మి, డైరెక్టర్ వెంకటేశ్వరమ్మ, బాలమ్మ, కూనపరెడ్డి చంద్రశేఖర్, మండలి రామ్మోహనరావు, విశ్వనాధుని మురళీ మోహన్, కూనపరెడ్డి చంద్రశేఖర్, లుక్కా పిచ్చియ్య, చెన్ను గాంధీ, భోగాది బాలకృష్ణ, గుగ్గిలం శ్యాంకుమార్, షేక్ మొగల్ మురాద్ బేగ్, సోమిరెడ్డి, మెగావత్ గోపి, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, యాసం శ్రీరాములు, మైలా హరిబాబు, వాహేదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఊరికి దూరంగా సచివాలయాలు

### ఆర్సీపీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్

**కడప, జనవరి 29, (వుదయం ప్రతినిధి)** ఊరికి పరిసర ప్రాంతాలలో ఉండాల్సిన సచివాలయాలు, ఎక్కడో 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని, ఏ ఊరికి సంబంధించిన సచివాలయం ఆ వూరి పరిధిలోనే ఉండేలా చూడాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, లక్ష్మీదేవి కోరారు.గురువారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవి నమోదు చేసుకోవాలన్న సచివాలయాలకు వెళ్లాల్సిందేనని! అలాంటి సచివాలయాలు, పది ఊర్లను దాటుకొని వెళ్లాల్సి ఉందని, సంక్షేమ పథకాల వల్ల వచ్చే ప్రయోజనాల కంటే, సచివాలయాలకు తిరిగే ఖర్చులే ఎక్కువగా ఉన్నాయని, ఒకసారితో సచివాలయాల్లో పని కావడం లేదని, ఏవేవో కారణాలు చెప్పి ఒకటికి నాలుగు సార్లు తిప్పుకుంటున్నారని, ఆయన తెలిపారు. 14వ డివిజన్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ దగ్గరలోని నిరంజన్ నగర్ సంబంధించిన సచివాలయం మద్రాస్ రోడ్డు రామాంజనేయ పురం మేడ కన్వెన్షన్ వెనుక భాగాన 16, వ డివిజన్ ఇందిరానగరకు సంబంధించిన సచివాలయం 17, డివిజన్ మామిళ్ళపల్లిలో ఉన్నదని దీనికి సరైన రవాణా సౌకర్యం కూడా లేవని, బాడిగ ఆటోలో వెళితే సద్దెంత కూరగాయ అవుతున్నదని, నగరంలో ఇలాంటివి అనేకం కలవని ఆయన వివరించారు. ఏ ఊరికి సంబంధించిన సచివాలయాలు ఆ ఊరి ప్రజలకు నడిచి వెళ్లేంత పరిధిలోనే ఉండాలని, సచివాలయానికి సంబంధించిన అధికారుల పేర్లను, వారి ఫోన్ నెంబర్లను ప్రజలందరికీ తెలిసేలా కుడళ్లలో బోర్డులను ఏర్పాటు చేసేలా అధికారులు చొరవ చూపాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి చేస్తున్నారు.



## శిక్షణ ఫలాలు యువతకు చేరాలి

### ముగిసిన మూడు రోజుల శిక్షణ

**కడప, జనవరి 29, (వుదయం ప్రతినిధి)** వై వి యు వి సి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ శిక్షణలో పొందిన జ్ఞానము విద్యార్థుల చెంతకు చేరి వారికి ఉపయోగపడినప్పుడే శిక్షణలు సార్థకత అవుతాయని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకొలపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. జాతీయ సేవా పథకం యువతలో ఆరోగ్యకర జీవనశైలుల ప్రోత్సాహం అనే అంశంపై నిర్వహించిన ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ కార్యక్రమం గురువారం సాయంత్రం ముగిసింది. ముఖ్యఅతిథిగా హాజరైన యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించిన ఆర్.జి.ఎన్.వి.ఐ.డి. సంస్థను, వైవియూఎన్ఎస్ఎస్ సమన్వయకర్తను, శిక్షణలో పాల్గొన్న పీవోలను అభినందించారు.ఆరోగ్యంపై అవగాహనతో సమాజ, దేశ సేవలో యువతను భాగస్వాములను చేయాలని పి.వోలకు సూచించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా. వి. బ్రహ్మారెడ్డి ఆరోగ్యకర జీవనశైలిలో సీపీఆర్ ప్రధమ చికిత్స ప్రత్యక్ష ప్రదర్శనలు చేసి అవగాహన కల్పించారు. తణుకు వెటర్నరీ కాలేజీకి డా. అశోక్ రెడ్డి మాట్లాడుతూ యువతపై సోషల్ మీడియా ప్రభావం, దాని వల్ల కలిగే సమస్యల అవగాహన కల్పించారు. సోషల్ మీడియా దుష్ప్రభావాల నుండి ఎలా బయటపడాలి అనే అంశాలపై వివరించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. ఎన్. వెంకటరాం రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణ అర్థవంతంగా ముగిసిందన్నారు. శిక్షణకు సహకరించిన ఆర్ జి ఎన్ వి ఐ డి సంస్థ కు, విసి, రిజిస్ట్రార్ కు, ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అతిథులు 40 మంది శిక్షకులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డా. రాజగోపాల్ రెడ్డి, కార్యక్రమాధికారులు, వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమ విజయానికి తోడ్పడ్డారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో తారా స్థాయికి వర్గ విభేదాలు

### ఓ పంచాయతీ కార్యదర్శి వ్యవహార శైలితో విస్తుపోతున్న అధికారులు, సిబ్బంది




**నాయుడు పేట, జనవరి 29, వుదయం ప్రతినిధి:** తిరుపతి జిల్లా నాయుడుపేట మండల ప్రజాపరిషత్ అధికారి కార్యాలయంలో వర్గవిభేదాలు తారాస్థాయికి చేరినట్లు జోరుగా చర్చ నడుస్తుంది. ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ సీనియర్ పంచాయతీ కార్యదర్శి వ్యవహార శైలితో ఇటు అధికారులు అటు సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారనే చర్చ నడుస్తుంది. నాయుడుపేట మండలంలో ఓ సీనియర్ పంచాయతీ కార్యదర్శి గత ప్రభుత్వం నుంచి వివిధ పంచాయతీలలో విధులు నిర్వహిస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఆర్థిక వనరుల పుష్కలంగా ఉన్న పంచాయతీలను ఓ సీనియర్ పంచాయతీ కార్యదర్శి ఎంపిక చేసుకొని తప్పుడు బిల్లులతో కోట్ల రూపాయలను కూడబెట్టారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ సంపాదనకు అలవాటుపడిన ఓ సీనియర్ పంచాయతీ కార్యదర్శి సాక్షాత్తు ఎంపీడీఓను పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. మండలంలో ఉన్న అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులపై ఓ సీనియర్ పంచాయతీ కార్యదర్శి జులుం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా స్థాయి అధికారులు ఓ సీనియర్ పంచాయతీ కార్యదర్శి కనుసన్నల్లో ఉన్నారని తద్వారా మాట వినకపోతే అందరినీ ఇబ్బంది పెడతానని ఓ సీనియర్ పంచాయతీ కార్యదర్శి ఎంపీడీఓ కార్యాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరిపై బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొత్తానికి ఎంపీడీవో ఆదేశాలను దిక్కరిస్తూ అక్రమ సంపాదనే ధ్యేయంగా విధులు నిర్వహిస్తూ కార్యాలయం సిబ్బందితోపాటు సహచర పంచాయతీ కార్యదర్శులపై బెదిరింపులకు పాల్పడుతూ చక్రం తిప్పుతున్న ఓ సీనియర్ పంచాయతీ కార్యదర్శి ఆగడాలపై జిల్లా కలెక్టర్ శాఖాపరమైన విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## గోల్డ్ బావార్చి హోటల్ ప్రారంభం

**కడప, జనవరి 29, (వుదయం ప్రతినిధి)** హైదరాబాదులో ప్రఖ్యాతిగాంచిన గోల్ బావార్చి బిర్యానీ ఇప్పుడు మన కడపలో ఉదయాన్నే పూజా కార్యక్రమాలతో దేరెంగుల సుధాకర్, ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ హైదరాబాదులో బావార్చి బిర్యానీ ఎంతో పేరుగాంచింద ని అంతే రుచిని ,శుభ్రతను ,నాణ్యతలతో కూడిన ఆహారాన్ని కడప ప్రజలు కూడా అందించాలని కోరికతోనే కడప పట్టణంలో ఈ హోటల్ ప్రారంభించామని వారు తెలిపారు. ఈ హోటల్లో పనిచేసే చెఫ్స్ కూడా హైదరాబాదు నుంచి వచ్చారన్నారు చాలా తక్కువ రేట్లతోనూ పౌష్టికారమైన ఆహారాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఇక్కడ టి మరియు టిఫిన్ ఉంటాయని బిర్యాని లో వెజ్ – నాన్ వెజ్ ఉంటాయని శుక్ల వారము, శనివారము, ఆదివారము ఆఫర్స్ ఉంటాయని , పెళ్లిళ్లకు, బర్త్ డే లకు ఏ విధమైన ఫంక్షన్ లలో కూడా క్యాటరింగ్ సౌకర్యం కలదని కడప జిల్లా ప్రజలు మా సేవలు వినియోగించుకోవాలని కోరేవారు. ఈ కార్యక్రమంలో నారాయణ, జగన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పేద గిరిజనులకు టీవీఎస్ సేవలు

### దుస్తుల పంపిణీ చేసిన వైనం

**కావలి, జనవరి 29, వుదయం న్యూస్:** సమ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో టి.వి.ఎస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద గిరిజన ప్రజలకు ఉచిత దుస్తులు పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వాహకులు చేపట్టారు. కావలి పట్టణంలోని పెంకుల ఫ్యాక్టరీ వద్ద ఉన్న గిరిజన ప్రజలకు దుస్తులు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన తండ్రి దివంగత తోట వెంకట శేషయ్య జ్ఞాపకార్థం ట్రస్ట్ ను 2019 సంవత్సరంలో నెలకొల్పి నిరంతరము సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి మాట్లాడుతూ గిరిజనులు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగో స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థపాక అధ్యక్షులు షేక్ జమీర్, అమెరిశెట్టి హాజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగలవేటూరులో యూరియా పంపిణీ



**ఆత్మకూరు రూరల్ (వుదయం ప్రతినిధి) జనవరి 29వ తేదీ** చేజర్ల మండలం నాగులవేటూరు గ్రామంలో చేజర్ల మండల ఏ ఎస్ ఓ హిమబిందు ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేయడం జరిగింది.ఇప్పటికీ చేజెర్ల మండలంలో రబీ లో 10600 ఎకరాలవరకు వరి సాగు చేయడం జరిగింది అని . ఎకరాకు 3 బస్తాల చొప్పున 1431 మెట్రిక్ టన్నులు కుగాను ఇప్పటివరకు 1360 మెట్రిక్ టన్నులు రైతు సేవ కేంద్రాలకు తెప్పించి రైతులకు పంపిణీ చేయడం జరిగింది అని, యూరియా కొరత ఎక్కడ కూడా లేదు.అవసరం ఉన్నచోట రైతు సేవ కేంద్రాలకు తెప్పించడం జరుగుతుంది అని .కనుక రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మనవి చేయుచున్నాను అని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగులవేటు రైతులు పాల్గొన్నారు.

## పీఎం ఉషా కార్యక్రమాలను విజయవంతం చేయాలి

### వైవీయూవీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



**కడప, జనవరి 29, (వుదయం ప్రతినిధి)** ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి అధ్యాపకుడు క్రియాశీలకంగా వ్యవహరించాలని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ (పియం ఉష) కోఆర్డినేటర్ డాక్టర్ టి. చంద్రశేఖర్ తో కలిసి పీఎం ఉష కార్యక్రమాలపై సమీక్షా సమావేశం గురువారం సాయంత్రం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు పియం ఉష కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు బృందాన్ని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే పంథాను అనుసరించాలన్నారు. రానున్న సైన్స్ డే విజయవంతానికి ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. సైన్స్ డే వేడుకలకు అవసరమైన శాస్త్రవేత్తలను ఆహ్వానించాలన్నారు. సమీక్షా సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ, డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్ర రెడ్డి, ఐ క్యు ఏసి సంచాలకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ, పీఎం ఉష సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిపై మత్తు మందు చల్లి దోపిడీ

### వృద్ధురాలు ధరించిన బంగారు నగలు లాక్కొని పరారైనట్లు సమాచారం



**ప్రొద్దుటూరు, జనవరి 29, (వుదయం ప్రతినిధి)** ప్రొద్దుటూరు మండలం చౌటపల్లె గ్రామంలో ఓ వృద్ధురాలిపై జరిగిన దోపిడీ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామంలోని రామాలయం వీధికి చెందిన సుభద్ర అనే వృద్ధురాలిపై గుర్తు తెలియని దుండగులు మత్తు మందు చల్లి ఆమె ధరించిన బంగారు నగలతో పరారైనట్లు సమాచారం. ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. మత్తు మందు ప్రభావంతో అపస్మారక స్థితికి చేరుకున్న వృద్ధురాలిని గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నప్పటికీ వైద్యుల పర్యవేక్షణలో ఉంచినట్లు బంధువులు తెలిపారు. ఘటనపై వృద్ధురాలి బంధువులు తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దుండగుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. గ్రామంలో జరిగిన ఈ ఘటనతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. పోలీసులు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తూ వివరాలు సేకరిస్తున్నారు.

## కడపలో లూనా కేఫ్



**కడప, జనవరి 29, (వుదయం ప్రతినిధి)** కడపలో ప్రారంభమైన లూనా కేఫ్ ను ప్రజలు ఆదరించాలని కేఫ్ ఓనర్లు సోనా, సోహన్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలకు తక్కువ ప్రైజ్ ఎక్కువ క్వాలిటీతో కూడిన కేక్స్ ,బర్గర్స్, ఇటాలియన్ ఐటమ్స్ అందిస్తున్నామని వారు పెట్టిన కాస్ట్ ఏమాత్రం తక్కువ కాకుండా అంతే నాణ్యమైన సరుకు అందిస్తామని ఒక్కసారి లూనా కేఫ్ ను సందర్శించి తెలుసుకోవచ్చని ప్రజలను కోరారు. ఈ కేఫ్ లో వీక్లీ ఆఫర్స్ ఉంటాయని తెలిపారు ప్రజలందరికీ బర్త్డే కి ,మ్యారేజ్ డే కి ,ఆనివర్సరీ డే కి కావాల్సిన ఆర్డర్లను క్యాటరింగ్ ద్వారా అందించగలమణి ప్రజలందరూ వీటి వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఫ్రెండ్స్ శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పన్ను బకాయిలను వెంటనే వసూలు చేయాలి

- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి
- మున్సిపల్ కౌన్సిల్ సమావేశం





ప్రొద్దుటూరు, జనవరి 29, (వుదయం ప్రతినిధి) స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో గురువారం మున్సిపల్ చైర్మన్ భీముని పల్లె లక్ష్మి దేవి నాగరాజు అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత అజెండా లోని మొదటి అంశం డిసెంబర్ నెలకు సంబంధించిన ఆదాయ, వ్యయాలపై చర్చించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ప్రొద్దుటూరు మున్సిపాలిటీ వార్షిక ఆదాయ వ్యయాలు తెలపాలని కోరగా, మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి సెలవులో వున్న కారణంగా అసిస్టెంట్ కమిషనర్ మంజునాథ గౌడ్ వార్షిక ఆదాయం, ఖర్చులు దాదాపు 40 కోట్ల రూపాయల వరకు వుంటాయని తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీకి రావాల్సిన పన్ను బకాయిలను వెంటనే వసూలు చేయాలని, తద్వారా మున్సిపాలిటీలో పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయవచ్చని తెలిపారు. కాగా 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ ఇస్లాంపురం వీధి పరిధిలో పైపైన్ పాడై, మురుగు నీరు వస్తోందని, దీని వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు తెలియచేసినా వారు మరమ్మత్తులతో సరి పెట్టారని, కానీ శాశ్వత పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పైపైన్ ఆధునీకరణ పనులు చేపడితే ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ఆ పనులు రద్దయ్యాయని, పైపైన్ సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలని తెలిపారు. తాను ఈ సమస్యను తెలిపినా అజెండా లో చేర్చలేదన్నారు. యుద్ధ ప్రాతిపదికన పైపైన్ ఆధునీకరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ ఈ పైపైన్ మరమ్మత్తుల పనుల విషయంలో అధికారులు అలసత్వం వీడాలని ఆదేశించారు. ఎంత మాట్లాడుతూ ఈ పైపైన్ దాదాపు 50 సంవత్సరాల క్రితంది కావటంతో సమస్య ఏర్పడుతోందని, కాగా ప్రస్తుతం మురుగునీరు కలిసే పలు కనెక్షన్లను గుర్తించి తొలగించాలని తెలిపారు. వారం రోజుల లోపు తాత్కాలిక పరిష్కారాన్ని ఏర్పాటు చేస్తామని, అవసరమైతే ట్యాంకు ద్వారా నీటిని సరఫరా చేసి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలో జరుగుతున్న పలు రకాల అభివృద్ధి పనుల పట్ల మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం వుందని పలువురు కౌన్సిలర్లు తెలుపగా, ఎమ్మెల్యే కూడా అధికారులు ప్రతి ఒక్క అభివృద్ధి పనిని పర్యవేక్షించి, భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యతగా పనులు జరిగేలా చూడాలని సూచించారు. అదేవిధంగా కౌన్సిలర్లు రాచమల్లు రమాదేవి, సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ వార్డులలో పారిశుధ్య సిబ్బంది కొరత కారణంగా రోడ్లపై చెత్తను వదిలేస్తున్నారని తెలిపారు. పూడికతీత పనులు కూడా సమర్థవంతంగా నిర్వహించ పోవడం వలన దోమల బెడద ఏర్పడుతోందని వివరించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చెప్పిన ఏ సమస్య కూడా అధికారులు పరిష్కరించక పోవడంతో ప్రతి కౌన్సిల్ సమావేశంలో తెలుపాల్సి వస్తుందన్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు తెలిపే సమస్య తర్వాత వచ్చే కౌన్సిల్ సమావేశానికి పరిష్కరించి తీరాలని ఆదేశించారు. కౌన్సిలర్ కమాల్ బాషా మాట్లాడుతూ తాము తెలిపే పనులను అజెండాలో చేర్చడం లేదని తెలిపారు. కాగా అజెండాలో పేర్కొన్న 25 అంశాలలో 2 అంశాలు రద్దు చేయగా, 4 అంశాలను టిడిపి కౌన్సిలర్లు డీసెంట్ తెలపగా, మిగిలినవి ఆమోదం పొందాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ తూర్పు తీరాన్ని...
# అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే ప్రభుత్వ సంకల్పం

- అట్టహాసంగా ప్రారంభమైన 'అరకు ఉత్సవ్–2026'
- పాల్గొన్న పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి
- కళాకారులను ఘనంగా సన్మానం
- లంబసింగిలో టెంట్ సిటీ, పోలవరం జిల్లా మారేడుమిల్లిలో హోమ్ స్టేల అభివృద్ధి ఏర్పాటుకు శంకుస్థాపన
- రూ. 29.88 కోట్లతో అంతర్జాతీయ స్థాయికి బొర్రా గుహల అభివృద్ధి, అరకులో రూ. 42.30 కోట్లతో హరిత రిసార్ట్స్ ఆధునీకరణ చేస్తున్నామని వెల్లడి
- రేపు అరకు ఉత్సవాల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొంటారని వెల్లడి
- తమిళ్ లో ప్రసంగిస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పై ప్రశంసల జల్లు కురిపించిన మంత్రి





**అరకు జనవరి 29 వుదయం ప్రతినిధి :** అరకు వ్యాలీ,అల్లూరి సీతారామరాజు జిల్లా: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక ప్రాభవాన్ని ప్రపంచపటంలో నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో కలిసి మంత్రి కందుల దుర్గేష్ 'అరకు ఉత్సవ్–2026' ను వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లంబసింగిలో టెంట్ సిటీ, పోలవరం జిల్లా మారేడుమిల్లిలో హోమ్ స్టేల అభివృద్ధి ఏర్పాటు తదితర పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, స్థానిక కళాకారులను మంత్రులు సన్మానించారు. రాబోయే పదేళ్లలో "ప్రతి కుటుంబానికి ఒక పర్యాటక ఉపాధి" లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి కందుల దుర్గేష్ ఉద్ఘాటించారు.అరకు ఉత్సవ్ మన సంస్కృతిని కాపాడుతూ, మన ప్రాంత అభివృద్ధికి బాటలు వేస్తుందని నమ్ముతున్నానని తెలిపారు.

### విశాఖ ఉత్సవ్‌లో అరకు ఉత్సవ్ అంతర్భాగం

ఈ సందర్భంగా అరకు ఉత్సవ్ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు మంత్రి దుర్గేష్ తమిళ్ లో ప్రత్యేక అభినందనలు తెలిపి ఆశ్చర్యపరిచారు. అరకును ఆంధ్రా ఊటీ అంటారు.. తమిళనాడు ఊటిని ఆంధ్రా అరకు అనేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. అరకులో అందాలు, సోయగాలు, లోయలు, చల్లని గాలులు, వృక్ష సంపద మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయన్నారు. పర్యాటకుడు ఒక్కరోజు అరకులో ఉండగలిగితే పూర్తిగా ఆనందంలోకి వెళ్తారని నమ్ముతున్నామన్నారు. విశాఖ ఉత్సవ్ లో అరకు ఉత్సవ్ కు అంతర్భాగమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహారాష్ట్ర మాజీ సీఎం అజిత్ పవార్ అంత్యక్రియలకు వెళ్లాల్సి రావడంతో నేటి కార్యక్రమానికి హాజరుకాలేదని, త్వరలోనే వారు అరకు సందర్శిస్తారని మంత్రి దుర్గేష్ తెలిపారు. అలాగే, రేపు (శుక్రవారం) ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ ఉత్సవాల్లో పాల్గొంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ ద్వారా గిరిజన ప్రాంతాల్లో రోడ్లు వేస్తున్నారని, అటవీశాఖ ద్వారా సంపూర్ణ కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు.

### సీబీడీడీ తదితర స్కీమ్ ల ద్వారా రూ.450 కోట్ల నిధులు

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద సీ (సముద్రం – విశాఖ), సన్ (సూర్యుడు – అనకాపల్లి), స్కై (ఆకాశం – అరకు) పండుగగా ఈ ఉత్సవాలను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు తీరాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే తమ సంకల్పం అని మంత్రి దుర్గేష్ అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారి పేరు మీద ఉన్న ఈ జిల్లా, పర్యాటక రంగంలో ఏఎస్ఆర్ అంటే అడ్వెంచర్, సస్టెయినబుల్, రెస్పాన్సిబుల్ (సాహస, స్థిరమైన మరియు బాధ్యతాయుత పర్యాటకం) పర్యాటకానికి నిదర్శనమని అభివర్ణించారు. "జల్–జంగిల్–జమీన్" (నీరు–అడవి–భూమి) స్ఫూర్తితో అరకును పర్యావరణ హిత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. నేడు కేంద్ర ప్రభుత్వ నిధులతో పలు కీలక ప్రాజెక్టులను ప్రారంభించడం గర్వకారణంగా ఉందన్నారు. ఇప్పటి వరకు స్వదేశీ దర్శన్ 2.0, ప్రసాద్, శాస్కి, సీబీడీడీ తదితర స్కీమ్ ల ద్వారా దాదాపు 450 కోట్ల నిధులు తీసుకొచ్చి పర్యాటకాభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తద్వారా అఖండ గోదావరి, గండికోట, సూర్యలంక బీచ్ అభివృద్ధి, నాగార్జున సాగర్, అహోబిలం, అరకు, అన్నవరం తదితర ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ 2.0 పథకం ద్వారా రూ. 29.88 కోట్లతో బొర్రా గుహలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ ప్రకటించారు. అందులో భాగంగా అత్యాధునిక లైటింగ్, ఫ్లోరింగ్, ప్రాజెక్ట్ మ్యాపింగ్, సేఫ్టీ రేయిలింగ్స్, పార్కింగ్, విజిటర్స్ ఎమినిటీస్, రెస్టారెంట్స్, సావనీర్ షాప్స్, ఈవీ బగ్గీలు, పర్యాటక సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. హరిత రిసార్ట్స్ ఆధునీకరణకు రూ. 42.30 కోట్లు వెచ్చిస్తున్నామని, అరకు, మయూరి, తైడ జంగిల్ బెల్స్‌లో గదుల సంఖ్యను భారీగా పెంచామని తెలిపారు. మారేడుమిల్లి క్లస్టర్‌లోని 5 గ్రామాల్లో 33 గిరిజన హోమ్‌స్టేల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించామన్నారు.. తద్వారా ఎకో టూరిజం అభివృద్ధి చేయడంతో పాటు గిరిజనుల జీవన ప్రమాణాలు పెంపుకు కృషి చేస్తున్నామన్నారు. లంబసింగిలో రూ. 6.50 కోట్లతో రాష్ట్రంలోనే తొలిసారిగా 15 జియోడెసిక్ టెంట్లతో కూడిన 'టెంట్ సిటీ'ని, రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ ద్వారా రూ.5 కోట్లతో క్యారవాన్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా అరకు పైనరీ, చింతపల్లి కాఫీ ఎస్టేట్, ముంచింగిపట్టు, మారేడుమిల్లి, గాంధీ నగర్ రిజర్వాయర్ వంటి ప్రాంతాల్లో రోడ్డు ఆధారిత గ్రామీణ పర్యాటకం కోసం క్యారవాన్ మరియు క్యాంపింగ్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా క్యారవాన్ బస్సుల తీరును వివరించారు. పీఎం జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ పథకం ద్వారా రూ.1.23 కోట్లతో గిరిజన హోమ్‌స్టేలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే ఏటికొప్పాక వారసత్వాన్ని చాటేలా రూ. 3 కోట్లతో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అరకు, పాడేరు, లంబసింగిలలో 60 హోమ్ స్టేలను గుర్తించామని తెలిపారు. అరకు కాఫీ తోటలను పర్యాటకంతో అనుసంధానం చేసి, గిరిజన రైతులకు లాభం చేకూర్చేలా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆదివాసీలకు ఉపాధి కల్పన చేసే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి కల్పన చేపట్టామన్నారు.

### 2019–24 వరకు పర్యాటకం, పర్యావరణం పూర్తిస్థాయిలో నాశనం

ఈ సందర్భంగా పర్యాటక ఉత్సవాల తీరుపై విమర్శలు చేస్తోన్న విపక్ష పార్టీని మంత్రి దుర్గేష్ ఘాటుగా హెచ్చరించారు. ఇటీవల నిర్వహించిన గండికోట, విజయవాడ, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్, ఫ్లెమింగో ఫెస్టివల్ తదితర ఉత్సవాలకు భారీ ఎత్తున జనం తరలి వస్తున్నారంటే అది కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలకు ఉన్న సంతృప్తి అన్నారు. 2019–24 వరకు పర్యాటకం, పర్యావరణం పూర్తిస్థాయిలో నాశనమైందని, కనీసం పర్యాటక ఉత్సవాలను కూడా గత ప్రభుత్వం నిర్వహించకుండా విస్మరించిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పర్యాటక రంగం నిర్వీర్యమైందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే పండుగ వాతావరణం నెలకొందని మంత్రి దుర్గేష్ విమర్శించారు. గతంలో పర్యాటకం అంటే విలాసవంతమైన హోటళ్లు, రిసార్టులకే పరిమితం అనే భావన ఉండేది. కానీ, నేటి పర్యాటకులు 'అథెంటిక్' (సహజమైన) అనుభూతిని కోరుకుంటున్న నేపథ్యంలో మారుతున్న ధోరణిని అందిపుచ్చుకుంటూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దిశానిర్దేశంలో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పనతో పాటు నూతన పర్యాటక విధానం 2024–2029 రూపొందించబడిందని వివరించారు. ఆదివాసీల నృత్యాలు సహా అంతరించిపోతున్న సాంస్కృతిక కార్యక్రమాలను నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని ఇందుకు కారణమైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. గడిచిన ఐదేళ్లలో కళా సాంస్కృతిక వైభవం నీరుగారిందని విమర్శించారు. విశాఖ మన్యంలోని గిరిజన యువతకు తమ సొంత ఇళ్లే ఆదాయ వనరులుగా మారడం, స్థానిక వంటకాలకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం మేం సాధించిన అతిపెద్ద విజయమని తెలిపారు. ఆంధ్రుడి ఆతిథ్యం ఇప్పుడు ప్రపంచ పర్యాటకులకు 'సరికొత్త చిరునామా'గా మారుతోందని మంత్రి కందుల దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు



## పాత బకాయిలు ఉన్నాయని
# విద్యుత్ కట్ చేయడం సమంజసం కాదు

**ఆత్మకూరు రూరల్ అనంతసాగరం (వుదయం ప్రతినిధి)** జనవరి 29వ తేదీ అనంతసాగర్ మండలం అనంతసాగరంలో ఎస్సీ కాలనీలో 20 కుటుంబాలకు పాత విద్యుత్ బకాయిలు ఉన్నాయని చెప్పి విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరా కట్ చేశారు.ఈ చర్యను సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కమిటి ఖండిస్తున్నది. 200యూనిట్ల వరకు ఎస్సీ లకు ఉచిత విద్యుత్ ఉన్నది. ప్రతి నెల విద్యుత్ బిల్లులు తీస్తున్నారు.కనీసం ఆ సమయంలో కూడా మీరు విద్యుత్ బకాయిలు ఉన్నాయని చెప్పలేదు.పాత బకాయిల పేరుతో ఒక్కొక కుటుంబానికి 20వేలు,15వేలు బకాయిలు ఉన్నాయని,కనీసం వారికి నోటీసులు ఇవ్వకుండా విద్యుత్ సరఫరా కట్ చేయడం దుర్మార్గం.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణలు అమలు అయితే విద్యుత్ ఛార్జీలు పెరిగి ప్రజలు విద్యుత్ ఛార్జీలు కట్టలేక భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ప్రజలకు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. విద్యుత్ రంగంలో తీసుకొచ్చే సంస్కరణలను ప్రజలు వ్యతిరేకించాలని ప్రజలకు కోరు తున్నాం.అలాగే అనంతసాగరం ఎస్సీ కాలని నందు విద్యుత్ సరఫరా కట్ చేసిన కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కమిటి డిమాండ్ చేస్తున్నది."లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమలు నిర్వహిస్తాం అని సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కమిటి తెలియజేస్తున్నది.

## డాక్టర్ ఆదిశేషయ్యకు వైఎస్ఆర్సీపీ టీఏ నూతన సంవత్సర డైరీని అందజేసిన యూనియన్ లీడర్స్



**ఆత్మకూరు (వుదయం ప్రతినిధి) జనవరి 29వ తేదీ** నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సీపీ ఉపాధ్యక్షులు డా. సీ హెచ్. ఆదిశేషయ్యకు నూతన సంవత్సరము మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ వైయస్సార్ టి ఏ యూనియన్ లీడర్స్ 2026 డైరీని అందజేసి, సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టి ఏ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు శ్రీ .టి. గంగాధర్ రెడ్డి ,రాష్ట్ర వైసీపీ ఉపాధ్యాయ వింగ్ ఉపాధ్యక్షులు ఎం. సుబ్బారెడ్డి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్సీపీటీఏ ఉపాధ్యక్షులు ఎస్ .డానియల్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి అరాచకాలతో..
# ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న కడప ఎమ్మెల్యే

### నిరసన చేపట్టిన అఖిలపక్ష నేతలు

**కడప, జనవరి 29, (వుదయం ప్రతినిధి)** దుండగులను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని జిల్లా ఎస్పీకి వినతిపత్రం సమర్పించిన అఖిలపక్షం నేతలు అధికారం మాటున అర్ధరాత్రి అల్లరి మూకలతో బుల్డోజర్ సంస్కృతికి ఆజ్యం పోసిన కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అనుచరులు పై కఠిన చర్యలు చేపట్టి, బాధిత దళిత మాజీ సైనిక కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శిలు గాలి చంద్ర, చంద్రశేఖర్ లు డిమాండ్ చేశారు.గురువారం కంది పాలెం లోని ఇంటి కూల్చివేత ఘటనా స్థలం నుండి రాజీవ్ మార్గ్ మీదుగా పార్టీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించిన అఖిలపక్ష నేతలు నిరసన చేపట్టారు. కడప ఎమ్మెల్యే కి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎప్పుడూ లేని విధంగా కడప నగరంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై కూటమి ప్రభుత్వ అరాచకాలు దౌర్జన్యాలు దాడులు పెరుగుతున్నాయని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా గంజాయి పై మాట్లాడిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి అదే గంజాయి బ్యాచ్ కిరాయి అరాచక శక్తులు కంది పాలెం దళిత కుటుంబ ఇంటి కూల్చివేతలో మూకుమ్మడిగా అమ్మానుష ఘటనకు పాల్పడ్డారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మహాజన రాజ్యం పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సంగటి మనోహర్, ఎస్సీ, ఎస్టీ మానవ హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షులు జే.వీ.రమణ, సిపిఐ నగర కార్యదర్శి ఎన్.వెంకటశివ, సిపిఐ నాయకులు మల్లికార్జున, భాగ్యలక్ష్మి , సీఐటీయూ నాయకులు బెల్లం మనోహర్, కేవీపీస్ నాయకులు మాల్యాద్రి,టీడీపీ నాయకులు దుద్యాల జయచంద్ర, కొండా సుబ్బయ్య, డి హెచ్ పి ఎస్ నాయకులు మునెయ్య, బ్రహ్మం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.ఏ సత్తార్, లక్ష్మయ్య, బాబు.. వైస్సార్సీపీ నాయకులు బిఎస్ఎన్ఎల్ వెంకటేశ్వర్లు, గంటి నాగేంద్ర, త్యాగరాజు, షఫీ, జాషువా, దళిత నాయకులు భూసిపాటి కిషోర్ కుమార్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప, అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు వనం లోకేష్, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక నాయకులు ఆంజనేయులు (అంజీ), రైతు సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. నారాయణ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు మతంగి మత్తయ్య, ఆంజనేయులు, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర నేత చిన్నసుబ్బయ్య యాదవ్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ బి. శ్రీనివాసులు, లోక్ సత్తా ఉద్యమ సంస్థ జిల్లా నాయకులు దేవర శ్రీకృష్ణ, మైనారిటీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ ( జెసిఐపి) జిల్లా అధ్యక్షులు నూకల పెంచలయ్య, ప్రముఖ బిసి నాయకులు, మాజీ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి కల్యా సుధాకర్, మోతుకూరి సుబ్బారాయుడు, ప్రముఖ దళిత నాయకులు, న్యాయవాది అల్లూరి జోజప్పా, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ సమన్వయకర్త న్యాయవాది అమీన్ పీరా, కేంద్రకమిటీ సభ్యురాలు శ్రీమతి హుమేర షేక్, నాయకులు రామ్ దయాళ్ (దయా), పెళ్ళకూరి వెంకటేశు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు రాంజీ ఇమ్మానియేల్, వినోద్ కుమార్, సంగటి పుల్లయ్య, దళిత నాయకులు కానుగల సుబ్బరామయ్య, బండి రమణ, కందిపాలెం శాంసన్, మాతంగి చిన్న సుబ్బారాయుడు, పెద్ద సుబ్బరాయుడు. జేస్టాది భాస్కర్, ఇల్లూరు సురేష్ సహా బాధిత మహిళలు, వారికి అండగా మహిళలతో పాటు ఇంకా అనేక మంది పెద్దసంఖ్యలో పాల్గొనడం జరిగింది. యావన్మంది పౌరగౌరవ సమాజానికి, మీడియా మిత్రులకు తెలియజేస్తున్నామన్నారు.

# ఇల్లు కూల్చివేత ఘటన కారకులందరిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలి

- బాధిత మాజీ సైనిక కుటుంబాన్ని ఆదుకోవాలి
- అమానుష ఘటనా స్థలం కంది పాలెం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ
- నిరసన చేపట్టిన రామోజీ వర్గం, సీఎండిపిఎఫ్, ప్రజా సంఘాలు



**కడప, జనవరి 29, (వుదయం ప్రతినిధి)** స్థానిక కడప పట్టణంలో దళితుల ఇంటిని దుండగులు రాత్రి సమయంలో కూల్చివేశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం కమిటీ నాయకులు, సీఎండిపిఎఫ్ కడప జిల్లా ఇన్చార్జి ఆకుమల్ల ప్రణయ్ కుమార్ సంఘటన స్థలాన్ని పరామర్శించి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర మాల మహా రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్ మాట్లాడుతూ... దుండగులను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని జిల్లా ఎస్పీకి వినతిపత్రం సమర్పించిన అఖిలపక్షం నేతలు అధికారం మాటున అర్ధరాత్రి అల్లరి మూకలతో బుల్డోజర్ సంస్కృతికి ఆజ్యం పోసిన కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అనుచరులు పై కఠిన చర్యలు చేపట్టి, బాధిత దళిత మాజీ సైనిక కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం నాయకులు, సీఎండిపిఎఫ్ కడప జిల్లా ఇన్చార్జి ఆకుమల్ల ప్రణయ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం కంది పాలెం లోని ఇంటి కూల్చివేత ఘటనా స్థలం నుండి రాజీవ్ సర్కిల్ మీదుగా బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించిన రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం కమిటీ నాయకులు, సీఎండిపిఎఫ్ కడప జిల్లా ఇన్చార్జ్ ఆకుమల్ల ప్రణయ్ కుమార్ నేతలు నిరసన చేపట్టారు. డప ఎమ్మెల్యే కి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తదనంతరం రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్ మాట్లాడుతూ.... ఎస్సీ ఎస్టి బిసి మైనార్టీలపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి కానీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. దళితులు అంటే ఇంత చిన్న చూపా అని ప్రశ్నించారు. ఎప్పుడూ లేని విధంగా కడప నగరంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై కూటమి ప్రభుత్వ అరాచకాలు దౌర్జన్యాలు దాడులు పెరుగుతున్నాయని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా గంజాయి పై మాట్లాడిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి అదే గంజాయి బ్యాచ్ కిరాయి అరాచక శక్తులు కంది పాలెం దళిత కుటుంబ ఇంటి కూల్చివేతలో మూకుమ్మడిగా అమ్మానుష ఘటనకు పాల్పడ్డారని విమర్శించారు. తదనంతరం జిల్లా ఎస్పీ ని కూడా రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం కమిటీ నాయకులు, క్రిస్టియన్ ముస్లిం దళిత్ పొలిటికల్ ఫ్రంట్ (సీఎండిపిఎఫ్) అఖిలపక్ష పార్టీల, ప్రజాసంఘాల నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకొమ్మని వినతి పత్రం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మహాజన రాజ్యం పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సంగటి మనోహర్, ఎస్సీ, ఎస్టీ మానవ హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షులు జే.వీ.రమణ, సిపిఐ నగర కార్యదర్శి ఎన్.వెంకటశివ, సిపిఐ నాయకులు మల్లికార్జున, భాగ్యలక్ష్మి , సీఐటీయూ నాయకులు బెల్లం మనోహర్, కేవీపీస్ నాయకులు మాల్యాద్రి,టీడీపీ నాయకులు దుద్యాల జయచంద్ర, కొండా సుబ్బయ్య, డి హెచ్ పి ఎస్ నాయకులు మునెయ్య, బ్రహ్మం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.ఏ సత్తార్, లక్ష్మయ్య, బాబు.. వైస్సార్సీపీ నాయకులు బిఎస్ఎన్ఎల్ వెంకటేశ్వర్లు, గంటి నాగేంద్ర, త్యాగరాజు, షఫీ, జాషువా, దళిత నాయకులు భూసిపాటి కిషోర్ కుమార్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప, అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు వనం లోకేష్, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక నాయకులు ఆంజనేయులు (అంజీ), రైతు సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. నారాయణ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు మతంగి మత్తయ్య, ఆంజనేయులు, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర నేత చిన్నసుబ్బయ్య యాదవ్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ బి. శ్రీనివాసులు, లోక్ సత్తా ఉద్యమ సంస్థ జిల్లా నాయకులు దేవర శ్రీకృష్ణ, మైనారిటీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ ( జెసిఐపి) జిల్లా అధ్యక్షులు నూకల పెంచలయ్య, ప్రముఖ బిసి నాయకులు, మాజీ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి కల్యా సుధాకర్, మోతుకూరి సుబ్బారాయుడు, ప్రముఖ దళిత నాయకులు, న్యాయవాది అల్లూరి జోజప్పా, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ సమన్వయకర్త న్యాయవాది అమీన్ పీరా, కేంద్రకమిటీ సభ్యురాలు శ్రీమతి హుమేర షేక్, నాయకులు రామ్ దయాళ్ (దయా), పెళ్ళకూరి వెంకటేశు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు రాంజీ ఇమ్మానియేల్, వినోద్ కుమార్, సంగటి పుల్లయ్య, దళిత నాయకులు కానుగల సుబ్బరామయ్య, బండి రమణ, కందిపాలెం శాంసన్, మాతంగి చిన్న సుబ్బారాయుడు, పెద్ద సుబ్బరాయుడు. జేస్టాది భాస్కర్, ఇల్లూరు సురేష్ సహా బాధిత మహిళలు, వారికి అండగా మహిళలతో పాటు ఇంకా అనేక మంది పెద్దసంఖ్యలో ప్రజా సంఘాల నాయకులు, సిపిఐ, సిపిఎం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వన్ టౌన్ సిఐ శ్రీరామ్ బదిలీ ఆంతర్యమేమి

- 40 రోజులకే బదిలీ అవ్వడం ప్రొద్దుటూరు వాసుల ఆవేదన
- నిజాయితీగా ఆఫీసర్ గా సీఐ శ్రీరామ్ ప్రజల గుండెల్లో నిలిచిపోయాడు
- వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 29, (వుదయం ప్రతినిధి)వన్ టౌన్ సిఐ శ్రీరామ్ బదిలీ ఆంతర్యమేమిటని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి ప్రొద్దుటూరులో అధికారులు అవినీతి చేయకూడదని ప్రమాణం చేయిస్తారని, కానీ నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న వన్ టౌన్ సిఐ శ్రీరామ్ ను మాత్రం 40 రోజుల్లోనే బదిలీ చేయించారని, దీనిపై ప్రజలు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. శ్రీరామ్ కు ముందు సిఐగా వున్న తిమ్మారెడ్డి చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నారని ఎమ్మెల్యే బదిలీ చేయించారని, కానీ ప్రస్తుతం అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం లేదని బదిలీ చేయించారా, అసలు అతనిని బదిలీ చేయించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. వన్ టౌన్ పరిధిలో నిజాయితీగా విధులు నిర్వహించడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలను నివారించడం, ఎమ్మెల్యే అనుచరుల యొక్క వైన్ షాపులను, నాయకులను ఇబ్బందికి గురి చేస్తున్నాడనే సిఐ శ్రీరామ్ ను బదిలీ చేయించారని విమర్శించారు. రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో ఈ సిఐ ఉంటే కష్టమని, అరాచకాలు చేయలేమని నారా లోకేష్ వద్దకు, డిజిపి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే మొరపెట్టుకుంటే ఆఘమేఘాల మీద సిఐ ట్రాన్స్ఫర్ జరిగిందని విమర్శించారు. భవిష్యత్తులో వైసీపీ అధికారంలోకి రాగానే సిఐ శ్రీరాం ను, అటువంటి పోలీస్ అధికారులమే ప్రొద్దుటూరు కు రప్పిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, జడ్పీ వైస్ ఛైర్మన్ శారద, మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మి దేవి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, రాగుల శాంతి, మన్నె సత్యం, సుబ్బారెడ్డి, అనిల్, నాగేంద్ర రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు ఓబుళరెడ్డి, నాయకులు గంజికుంట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



“2026 ఆర్థిక సంవత్సరంలో భారత్ 7.4 శాతం వృద్ధిని సాధిస్తుంది. 2027లో ఈ వృద్ధి 6.8 - 7.2 మధ్య ఉంటుంది. క్రమబద్ధీకరణ సంస్కరణలు కొనసాగించడం, పెట్టబడులు పెంచాలని ప్రైవేటు రంగానికి మళ్లీ విజ్ఞప్తి చేయడం ద్వారా దీనిని సాధ్యం చేయవచ్చు. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో ఇండియా 7.3 శాతం వృద్ధిని నమోదు చేస్తుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ అంచనా వేసింది. అదే సందర్భంలో ఈ సంవత్సరానికి భారత్ 7.2 శాతం వృద్ధిని సుసాధ్యం చేసుకుంటుందని వరల్డ్ బ్యాంకు భావిస్తోంది. 2027 ఆర్థిక సంవత్సరంలో 6.4 శాతం వద్ద మన వృద్ధి పరిమితమవుతుందని ద్రవ్యనిధి సంస్థ, 6.5 శాతం వద్ద ఆగుతుందని ప్రపంచ బ్యాంకు జోస్యం చెప్పాయి. తయారీ రంగం బలం పుంజుకుంటే కొంత కాలానికి రూపాయి బలోపేతం అవుతుంది.”

- ఆర్థిక సర్వే - 2026 నివేదికలో చీఫ్ ఎకనామిక్ అడ్వయిజర్ వి అనంత నాగేశ్వరన్

## వే'మన'పద్యం

అన్నిదానములను అన్నదానమె గొప్ప
కన్నతల్లికంటె ఘనములేదు
ఎన్న గురునికన్న నెక్కుడ లేదయా
విశ్వదాభిరామ! వినురవేమ!



## సంపాదకీయం

# తయారీ రంగం డీలా!

దేశ ఆర్థిక వృద్ధి రేటు ఈ సంవత్సరం 7.4 శాతం వద్ద ఘనంగా ఉండ గలదని ఆర్థిక సర్వే నివేదిక చెబుతున్నది అదే సమ యంలో రూపాయి విలువ పతనమై భయోత్పాతాన్ని కలిగిస్తున్నది.ఈ నెలలో డాలర్ తో భారతీయ రూపాయి విలువ ఎన్నడూ లేనంతగా పడిపోయి రూ.92.24 కి చేరుకున్నది.అంతర్జాతీయ మారక కరెన్సీ అయిన డాలర్ తో రూపాయి పతనం అన్ని రకాల వస్తువుల దిగుమతి ఖర్చును పెంచివేస్తుంది. పెట్రోల్ అవసరాలకు అత్యధికంగా దిగుమతుల పైనే ఆధారపడుతున్న పరిస్థితుల్లో, నిరుద్యోగం నానాటికీ ప్రబలుతున్న సమయంలో వృద్ధి రేటు ఎంత ఘనంగా ఉన్నా ధరలు దిగి రాక, కంచం ఖాళీగా ఉండి కడుపులు నకనకలాడుతూ ఉంటాయి.అందుచేత 300 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అని గొప్పలు చెప్పుకొని ఏమి లాభం? పరిస్థితులలో పెను మార్పులు రావాలి.రూపాయి బలం పెరిగి అది బాగా పుష్టివంతం కావాలి అని ఈ ఏడాది ఆర్థిక సర్వే చెప్పింది.అభివృద్ధి చెందిన దేశాలన్నీ తయారీ రంగం శిఖరం ఎక్కిన తర్వాతనే బాగుపడ్డాయని వివరించింది.ఎగుమతులు భారీగా పెరిగిన దేశమే దిగుమతులను తట్టుకొంటుందని చెప్పింది.అందుచేత దారుణంగా పడిపోయిన తయారీ రంగాన్ని బాగు చేసుకోవాలి. ఇక్కడ కూడా చైనాయే సవాలుగా తయారయింది.దాని చౌక ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.మౌలిక సదుపాయాలు దారుణంగా కొరవడడం, తగినంత రుణం లభించకపోవడం నాణ్యతలో పోటీ పడలేకపోవడం మన తయారీ రంగాన్ని బాధిస్తున్న ప్రధాన సమస్యలు.దేశంలో గల కార్మికుల్లో 80 శాతం మంది అవ్యవస్థీకృత రంగంలోనే అరకొర వేతనాలతో పని చేస్తున్నారు. వారి నైపుణ్యాలను పెంచి వారిని సద్వినియోగంలోకి తెస్తే తయారీ రంగం మెరుగుపడుతుంది. అందరినీ అన్నింటినీ మన కేంద్ర ప్రభుత్వం స్వార్థపర ప్రైవేటు రంగానికి అప్పగించి చేతులు దులుపుకొంటున్నది.ఇది మారాలి. మానవ వనరులను ఒక పద్ధతి ప్రకారం సద్వినియోగంలోకి తెస్తే చైనాకి దీటుగా తలమానికంగా తయారీ రంగం వర్ధిల్లుతుంది.ఉత్పత్తి ప్రాతిపదిక ప్రోత్సాహకాలు ఇవ్వడం వంటి చర్యలతో ప్రధాని మోడీ 2014 లో మొదలు పెట్టిన మేక్ ఇన్ ఇండియా పథకం విజయం సాధించలేదు. ఈ పథకం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను కొంతవరకు ఆకర్షించగలిగినప్పటికీ దేశ జి డి పి లో తయారీ రంగం వాటా 2013-14 లోని 16.7% నుంచి 2023-24 నాటికి 15.9 శాతానికి పడిపోయింది. మితిమించిన ఆశ్రిత పెట్టుబడి దారీ విధానాలతో మానవ వనరులను నిర్లక్ష్యం చేయడమే తయారీ రంగం మూలబడుతూ ఉండడానికి కారణమని తెలుసుకొని మెరుగైన వ్యూహరచనతో తయారీని సమున్నత స్థాయికి తీసుకొని పోవడమే కార్య దక్షుడైన ప్రధాని మోడీ ముందున్న కర్తవ్యం.

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020



# ఆఖరి నిరాహార దీక్ష

1948 జనవరి 13న మధ్యాహ్నం సుమారు 12 గంటలకు గాంధీజీ రెండు డిమాండ్లతో నిరాహార దీక్షలో కూర్చున్నారు. మొదటి డిమాండ్ పాకిస్తాన్‌కు భారత్ విభజన ఒప్పందంకు సంబంధించిన మిగిలిన రూ.55 కోట్లు ఇవ్వాలి. రెండోది ఢిల్లీలో ముస్లింలపై జరుగుతున్న దాడులు ఆగాలి. దీనికి ముందు గాంధీ తన రోజువారీ పనులను పూర్తి చేశారు. నెహ్రూ, పటేల్, ఆజాద్‌లతో ఆయన సుదీర్ఘ చర్చలు జరిపారు. కొంతమంది బిర్లా హౌస్ పచ్చిక బయళ్లలో గుమిగూడారు. 'వైష్ణవ జన్ తో తేనె కహియే తో పాటు, ఆయనకు ఎంతో ప్రియమైన భజన్లను, శ్లోకాలను పాడారు. తర్వాత ఖురాన్ మరియు గురు గ్రంథ్ సాహిబ్ నుండి శ్లోకాలు పఠించ బడ్డాయి. అలా ఆయన ఢిల్లీలో తన జీవితంలో చివరి ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు. ఎవరెంతగా ప్రాధేయపడినా ఆయన తన దీక్ష మానలేదు. చివరకు భారత ప్రభుత్వం దిగివచ్చి పాకిస్తానుకు 55 కోట్ల డబ్బు ఇవ్వడానికి అంగీకరించింది. 1948 జనవరి 18న ఒక శాంతి కమిటీ ఏర్పాటైంది. ముస్లింలు ఢిల్లీలోని తమ ఇళ్లలోకి వెళ్లవచ్చని, హిందువులు, సిక్కుల ఆక్రమణ నుంచి మసీదులను విడిపిస్తామని, అక్రమ కబ్జాల నుంచి ముస్లింల ప్రాంతాలను విడిపిస్తామని, ఇళ్ల నుంచి భయపడి వెళ్లిపోయిన ముస్లింలు తిరిగి రావడానికి హిందువుల నుంచి ఎలాంటి అభ్యంతరం ఉండదని ఆ కమిటీ మహాత్మా గాంధీకి హామీ ఇచ్చింది. హిందూ, ముస్లిమ్, సిక్కు వర్గాల నాయకులు సఖ్యంగా ఉండటానికి కట్టుబడి ఉన్నామని ఆయనవద్ద ప్రమాణం కూడా చేశారు. జనవరి 18న మధ్యాహ్నం 12.45కు మౌలానా ఆజాద్ ఇచ్చిన నారింజ రసం తాగిన మహాత్మా గాంధీ తన నిరాహార దీక్షను విరమించారు. కాని ఈ మొత్తం వ్యవహారంలో గాంధీ పట్ల మతోన్మాదుల ద్వేషం బలపడింది. మత ప్రాతిపదికన పాకిస్తాన్ ప్రత్యేక దేశం ఏర్పాటుకు గాంధీ వ్యతిరేకిస్తున్నారని ముస్లింలు భావించగా, ముస్లింల వేధింపులపై ప్రతీకారం తీర్చుకునేందుకు గాంధీ తమకు అడ్డుపడుతున్నాడని హిందు తీవ్రవాదులు భావించారు. ఈ నేపథ్యంలో గాంధీ హత్యకు దారితీసింది హిందు- ముస్లింల మధ్య నెలకొన్న కలహాలే అనే వాదన బలంగా ఉంది. ఈ క్రమంలోనే నాథూరామ్ గాడ్సే పథకం ప్రకారం 1948 సంవత్సరం జనవరి 30వ తేదీ నాడు బిర్లా మందిర్ ప్రార్థన మందిరం మైదానంలో హత్య చేయడం జరిగిందని స్పష్టమయింది. "గాంధీ సమ్మతితో కాంగ్రెస్ లోని అగ్రనేతలు అంతా కలిసి దేశాన్ని చీలికలు - పేలికలుగా మార్చారని, దేశ విభజనకు సమ్మతి తెలిపి పెద్ద కుమారుడు వంటి గాంధీ భారత దేశానికి ద్రోహం చేయడం ద్వారా ఆయన తన ధర్మాన్ని నెరవేర్చడంలో ఘోరంగా విఫలం అయ్యాడని, అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే తుది నిర్ణయానికి వచ్చానని, అందుకే తానే గాంధీని కాల్చి చంపానని" .. గాడ్సే కోర్టులో వివరించాడు. స్వతంత్ర భారతదేశంలో ఉరితీయబడిన మొదటి వ్యక్తిగా గాంధీని చంపిన నాథురాం వినాయక్ గాడ్సే చరిత్రలో నిలిచి పోయాడు.



సంగనబట్ల
9440595494

# కేంద్ర ఉద్యోగాల్లో బీసీలకు దగా

భారత ప్రభుత్వ పర్సనల్ అండ్ ట్రెయినింగ్ విభాగం (డీవోపీటీ) 8 సెప్టెంబర్ 1993 నాడు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు 36012/22/93/ఎస్టాబ్లిష్మెంట్(ఎస్‌సిటి) ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో సామాజిక, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు (ఓబీసీ)లకు 27శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అంటే దాదాపు 32 ఏండ్లకు పైగా దేశంలో రిజర్వేషన్లు అమలవుతున్నాయి. గతవారం ఇదే శాఖ ప్రకటించిన తమ వార్షిక నివేదికలో 'ఏ'గ్రూప్ ఉద్యోగాల్లో బీసీ ఉద్యోగుల శాతం 19.14 శాతంగా ఉన్నది. ఇందులో జనరల్ కోటాలో ఎంపికైన బీసీలు కూడా ఉంటారు. అంటే 27 శాతం రిజర్వేషన్లు అమలు ఎంత ఫార్స్‌గా ఉన్నదో అర్థమవుతున్నది. బిసిలు దగాకు గురవుతున్నారా తెలుస్తున్నది. 2024-25 సంవత్సరానికి గాను డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రెయినింగ్ (డీవోపీటీ) శాఖ ప్రకటించిన ఈ వార్షిక నివేదికలో చాలా ఆశ్చర్యం గొలిపే, బీసీలను అన్యాయం చేసిన అంకెలు కనబడుతున్నాయి. గత 20 ఏండ్లుగా ఈ వార్షిక నివేదికలు ప్రకటిస్తున్నప్పటికీ మొదటిసారిగా బీసీ ఉద్యోగుల వివరాలను 2018-19 వార్షిక నివేదికలో పేర్కొన్నారు. ఆనాటి నివేదికలో 'ఏ'గ్రూపు ఉద్యోగాల్లో బీసీ ఉద్యోగుల శాతం 13.1 శాతం ఉండగా ఈ ఏండేండ్లలో కేవలం ఆరు శాతం మాత్రమే పెరిగి 19.14 శాతానికి చేరుకున్నది. ఈ 'ఏ'గ్రూపులో యూనియన్ పబ్లిక్ సర్విస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలు ప్రధానంగా ఉంటాయి. ఇందులో ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ తదితర ఉద్యోగాలుంటాయి. అయితే వీటిలో 32 ఏండ్లుగా రిజర్వేషన్లు అమలవుతున్నా నిర్దీత 27శాతం ఉద్యోగులు లేరు. దానికి ప్రధాన కారణం నిర్ణయాత్మక స్థానంలో జనరల్‌గా ఆధిపత్యకులాలకు చెందినవారుండడం. వారు అభ్యర్థుల ఎంపిక కమిటీలో 'నాట్ ఫౌండ్ సూటబుల్' అని పేర్కొంటారు. అంటే అర్హుడైన అభ్యర్థి లేదు అని చెప్పడం. రిజర్వేషన్లు అమలవుతున్న అన్ని ఉద్యోగాల్లోనూ నిచ్చెనమెట్ల కుల వ్యవస్థ ప్రతిఫలిస్తున్నది. 1,19,178 మంది 'ఏ'గ్రూప్ ఉద్యోగాల్లో ఓబీసీలు 22,807 (19.14 శాతం) ఉన్నారు. ఇందులో 71,658 మంది ఆధిపత్యకులాలకు చెందిన వారున్నారు. ఈ ఆధిపత్యకులాల వారు చీపురు కొలువుల్లోనూ దాదాపు సగం మంది ఉన్నారు. అంటే ఉద్యోగ వ్యవస్థ మొత్తం ఆధిపత్యకులాల అజమాయిషీలో నడుస్తున్నదనేది ఈ అంకెల వల్ల తేటతెల్లమవుతుంది.

గ్రూప్ ఎ, బి, సి, డి అన్నీ కలిపి కేంద్రములో 32,52,152 మంది ఉద్యోగులున్నారు. ఇందులో ఎస్సీలు 16.84 శాతం, ఎస్టీ 8.7 శాతం, ఓబీసీలు 26.32 శాతం ఉన్నారు. చట్ట ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు వరుసగా 15, 7.5శాతం రిజర్వేషన్లు కల్పించాలి. గ్రూప్ 'ఎ' ఉద్యోగాల్లో తప్ప దాదాపు అన్నింటిలో వారి రిజర్వేషన్లు దాదాపు సజావుగానే పాటిస్తున్నారనే ఈ అంకెల వల్ల అర్థమవుతుంది. అదే సమయంలో 'గ్రూప్ ఎ'లో 19.14 శాతం, గ్రూప్ 'బి'లో 21.95 శాతం, గ్రూప్ 'సి'లో 27.29 శాతం, గ్రూప్ 'సి' (సానిటేషన్ వర్కర్స్)లో 21.51 శాతం ఓబీసీలు ఉద్యోగులుగా ఉన్నారు. ఒక్క గ్రూప్ 'సి' (చప్రాసీ)ల్లో తప్ప ఎక్కడా కూడా చట్ట ప్రకారం హక్కుగా దక్కాల్సిన 27శాతం ఉద్యోగాలు బీసీలకు దక్కడం లేదు. ఈ అన్ని పోస్టుల్లోనూ 'ఓపెన్ కోటా'లో ఉద్యోగాలు పొందినవారు, ప్రమోషన్లు పొందిన బీసీలు కూడా ఉంటారు. దీన్నిబట్టి ఇన్నేండ్లుగా బీసీలకు ప్రతి సంవత్సరం ఉద్యోగ నియమాకాల్లో జరుగుతున్న అర్థం చేసుకోవాలి. నిజానికి 13 ఫిబ్రవరి 2014లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ప్రతి నియమాక కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల ప్రతినిధులు ఉండాలనే నిబంధన పెట్టారు. అయితే ఈ నిబంధన ఎంత పకడ్బందీగా అమలవుతున్నది సంశయమే! ఒక వేళ అమలుచేసినా తమకు అనుకూలమైన వారిని కమిటిలో నియమించి వారి ద్వారా అన్యాయం చేస్తున్నారనేది ఈ అంకెల ద్వారా విశదమవుతున్నది. అదే సమయంలో 2019 జనవరి నుంచి అమలవుతున్న 'ఆర్థికంగా వెనుకబడిన వర్గాల' (ఈడబ్ల్యూఎస్) వారి సమాచారాన్ని ఈ నివేదికలో పేర్కొనలేదు. పదిశాతం 'ఇడబ్ల్యూఎస' రిజర్వేషన్‌తో పాటుగా 50శాతం జనరల్ కోటాలో కూడా 'ఓసీ'లను నియమించుకుంటున్నారనేది తేటతెల్లం. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగినప్పుడు వారి తరపున కమిషన్ చర్యలకు ఉపక్రమిస్తుండడంతో ఆ యా నియమాకాల్లో కొంత పారదర్శకత, కొంత నిబద్ధత పాటిస్తున్నారేమో గానీ బీసీల పట్ల పూర్తి అన్యాయంగా వ్యవహరిస్తున్నారు.

2023-24 సంవత్సరానికి గాను డీవోపీటీ 18 సివిల్ సర్వసెస్, ఇతర పరీక్షల ద్వారా 6074 మంది ఉద్యోగస్తులను పరీక్షలు, ఇంటర్వ్యూ అనంతరం ఎంపిక చేసింది. అట్లాగే రక్షణ శాఖలో మరో 1925 మందిని ఎంపికచేసింది. ఇట్లా మొత్తం 7999 ఉద్యోగాలకు గాను 3122 ఉద్యోగాలను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఇడబ్ల్యూఎస్ వారి కోసం రిజర్వు చేశారు. ఈ రిజర్వు చేసిన వాటిలో కేవలం 2924 ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేశారు. అందులోనూ 115 మంది ఓపెన్ కోటాలో ఎంపికయింద్రు. డీవోపీటీ దాదాపు 80 మంత్రిత్వ శాఖలు, విభాగాల కోసం వివిధ సంస్థల ద్వారా (యూపిఎస్‌సి, స్టాఫ్ సెలక్షన్ కమిషన్) ద్వారా నోటిఫికేషన్లు జారీ చేసి ఉద్యోగులను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇస్తుంది. ఈ శాఖ ద్వారా 2023-24 సంవత్సరానికి గాను 1420 ఉద్యోగాలను ప్రకటించి కేవలం 1266 మందిని ఎంపిక చేసింది. తగిన అర్హతలు గల అభ్యర్థులు లేరని (అని చెబుతూ) 154 ఉద్యోగాలను భర్తీ చేయలేదు. భర్తీ అయిన దాంట్లో 707 ఉద్యోగాలు వివిధ వర్గాలకు రిజర్వు చేయగా అందులో 101 పోస్టులను అర్హులు లేరంటూ ఖాళీగా ఉంచారు. రిజర్వు కేటగిరీలోని మిగిలిన 606 ఉద్యోగాల్లో 162 ఎస్సీ, 63 ఎస్సీ, 303 ఓబీసీ, 78 ఇడబ్ల్యూఎస్ వర్గాలతో భర్తీ చేశారు. అర్హత లేదు అని ప్రకటించే ఉద్యోగాలు దాదాపు అన్నీ రిజర్వుడు వర్గాల వారివే ఉంటాయి. అదే విధంగా 'ఇడబ్ల్యూఎస్' కోట కింద నింపే ఉద్యోగాల్లోనూ ఎట్లాంటి కోత లేకుండా వారికి అందరు అర్హులు లభిస్తారు. ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే గత 32 సంవత్సరాలుగా ఓబీసీలకు రిజర్వేషన్లు అమలవుతున్నప్పటికీ వారికి హక్కుగా దక్కాల్సిన 27శాతం రిజర్వేషన్లు దక్కడం లేదు. గ్రూప్ 'ఎ'లో ఓబీసీల ఉద్యోగులు 22807 (19.14 శాతం), గ్రూప్ 'బి'లో 79,952 (21.95 శాతం) మాత్రమే ఉన్నారు. మొత్తం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 32,52,152 మంది ఉండగా అందులో ఓబీసీలు 8,55,900 (26.32 శాతం) ఉన్నారు. 2018లో మొత్తం ఉద్యోగుల స ంఖ ్య 3258663 ఉండగా అందులో ఓబీసీ ఉద్యోగులు 703017 (21.57 శాత ం) ఉ న్నారు. ఉద్యోగులను నియమించేది, వారికి శిక్షణనిచ్చేది, వారి పెన్షన్ వ్యవహారాలను చూసేది డివోపీటీనే అ యిన ప్పటికీ వారికి వివిధ మంత్రిత్వ శాఖలు సమాచారం ఇవ్వడంలో ఆలసత్వం చూపుతున్నారని నివేదికలో వాపోయింద్రు. ఇట్లా ఆలసత్వం ప్రదర్శించే శాఖల అధిపతులు కచ్చితంగా ఆధిపత్యకులాల వారే అయి ఉంటారు. ఈ లెక్కలు ఇవ్వడం మాండేటరీ చేయడమే గాకుండా, అట్లా ఇవ్వడానికి నిరాకరించిన వారి పై డిసిప్లినరీ చర్యలు తీసుకున్నట్లయితే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయి. బీసీ ప్రధాని, అధిక సంఖ్యలో ఓబీసీ మంత్రులు అని బాకాలు ఊదుతున్న భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం ఇప్పటికైనా ఈ ఉద్యోగ నియమాక ప్రక్రియని పారదర్శకంగా చేసి, ఓబీసీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను స్పెషల్ డ్రైవ్ ద్వారా భర్తీ చేయాలి. అంతేగాకుండా నియమాకాల్లో అక్రమాలకు పాల్పడిన వారిని, 'నాట్ ఫౌండ్ సూ టబుల్' అని సాకులు చెప్పే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. 80 మంత్రిత్వ శాఖలకు సంబంధించి సంవత్సరానికి నాలుగైదు వేళా ఉద్యోగాలను మాత్రమే కేంద్రం భర్తీ చేస్తున్నది. ఆ ప్రభుత్వం ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను నింపాలి.







డా. సంగిశెట్టి శ్రీనివాస్
9849220321

# గాంధీ 'మహాత్ముడు'



20వ శతాబ్దపు ప్రపంచ మేటి ఘనుల్లో ప్రముఖమైన మహాశక్తిగా నేటికీ నిలుస్తున్నారు మన మహాత్మా గాంధీ. భారతీయులకే కాకుండా నెల్సన్ మండేలా, లూథర్ కింగ్ జూనియర్ లాంటి అనేక విశ్వ విఖ్యాత నాయకులకు సహితం ప్రేరణగా నిలిచిన మోహన్‌దాస్ కమర్‌చంద్ గాంధీ జీవితం నేటికీ మానవాళికి దారి దీపంగా నిలుస్తున్నది. భారతీయ లాయర్, రాజకీయ నాయకులు, భారత స్వాతంత్ర్య ఉద్యమ నాయకులు, సామాజిక కార్యకర్త, సాహితీవేత్త, అతి సాధారణ జీవనశైలిని పరిచయం చేసిన మహా నేత అయిన గాంధీ అహింస అనే పదునైన ఆయుధాన్ని ప్రయోగించి బ్రిటీష్ పాలకుల గుండెల్లో దడ పుట్టించి భరతమాతకు స్వేచ్ఛను ప్రదానం చేశారు. భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించిందనే సంతోషంతో పాటు దేశ విభజన గాయాలనతో బాధ పడుతున్న వేళ 30 జనవరి 1948న హిందుత్వవాది నాథురామ్ వినాయక్ గాడ్సె తూటాలకు తుది శ్వాస విడిచారు. మహాత్మాగాంధీ వర్ధంతి 30 జనవరి రోజున దేశవ్యాప్తంగా "అమర వీరుల దినం (మార్టిర్స్ డే)" లేదా "గాంధీ పుణ్య తిథి" లేదా "షహీది దివస్"గా పాటించడం ఆనవాయితీగా మారింది. గాంధీ పట్ల అభిమానంతో రవీంద్రనాథ్ టాగూర్ తొలిసారి "మహాత్మా" అని పిలవడంతో వారి పేరు మహాత్మాగాంధీ అని, "జాతి పిత"అని, ప్రేమతో "బాపు" అని నోరారా పిలుచుకునే గాంధీ జీవితం భరతమాత సేవకు అర్పించారు. అహింస, ఏకత, మానవీయత లాంటి సమోన్నత విలువలను మానవాళికి పరిచయం చేసిన అసమాన మానవతీమూర్తి మన బాపు. గుజరాత్ రాష్ట్ర పోర్బందర్ పట్టణంలో 02 అక్టోబర్ 1869న జన్మించిన మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ లండన్‌లో బారిస్టర్ పట్టాను పొంది 21 ఏండ్ల పాటు దక్షిణ ఆఫ్రికాలో గడిపారు. అక్కడ నెలకొన్న జాతి వివక్ష, అసమానతలను చూసిన చలించారు.

### స్వాతంత్ర్య ఉద్యమ రూపశిల్పి

దక్షిణ ఆఫ్రికా నుంచి 1915లో భారత్‌కు తిరిగి వచ్చి భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటూ ఆ ఉద్యమ స్వరూపాన్ని ఆసాంతం మార్చి వేసి బ్రిటీష్ తెల్ల దొరల గుండెల్లో ధడ పుట్టించారు. అహింస అనే అత్యంత పదునైన ఆయుధాన్ని ప్రయోగించి ఉద్యమాన్ని కొనసాగిస్తూనే, వలస పాలకులతో చర్చలు జరుపుతూ, చివరకు బ్రిటీష్ పాలనకు అంతం చూపగలిగారు. సత్యం, అహింస, క్షమాగుణం, నిస్వార్థ సేవ, సానుకూల భావనలు, మానసిక దృఢత్వం, త్యాగం, సత్యాగ్రహాలను పునాదులుగా చేసుకొని ఉద్యమాగ్నికి ఆజ్యం పోశారు. తన జీవిత చరిత్రను "మై ఎక్స్‌పరిమెంట్స్ విత్ ట్రుథ్" అనే ఆత్మకథను రాసి భవిష్యత్తు తరాలకు సన్మార్గం చూపుతున్నారు. విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ వస్తు వినియోగం, ఖాళీ ఉద్యమం, సహాయనిరాకరణ ఉద్యమం, క్విట్ ఇండియా, దండి మార్చ్ లాంటి అనేక రకాలైన ఉద్యమాలను నడిపి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టారు. క్రమశిక్షణ, శాంతి, సమానత్వం, నైతికత, మానవీయ విలువలను శాశ్వత ఆభరణాలు ధరించి జీవితాన్ని కొనసాగించిన గాంధీ మనకు నిత్య ప్రేరణగా నిలుస్తున్నారు. వారి ఆదర్శాల తరంగాలు భారత్‌లో మాత్రమే కాకుండా ప్రపంచమంతటా వ్యాపించడం వాస్తవం, అనుసరణీయం. మానవీయ విలువ నిలువెత్తు రూపం మహాత్మాగాంధీ. చొక్కా తొడగడం వదిలి విలువల వస్త్రాలను ధరించి సాదాసీదా జీవితాన్ని మహోన్నతంగా గడిపిన గాంధీ ఐన్‌స్టీన్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త చేత మహోన్నతుడిగా కొనియాడబడడం హర్షదాయకం, ఆశ్చర్యకరం. గాంధీ చూపిన బాటలో నడుస్తూ, సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని నిలుపుకుంటూ, విలువల పాటించి వ్యక్తిగతంగా ఎదుగుతూ, దేశాభివృద్ధికి సహకరిద్దాం, 'భారతమాతా కీ జై' అంటూ నినదిద్దాం.



మధుసూదన్ రెడ్డి

# బిజినెస్ కాల్స్‌తో చికాకు

ఏదో బిజీ పనిలో ఉండగా మొబైల్ మోగుతుంది. చూస్తే ఏదో నంబర్ నుంచి కాల్. ఎత్తితే- 'మీకు కారు లోన్ కావాలా.. లేదా మీ కారుపై లోన్ తీసుకోవాలనుకుంటున్నారా?' అని ప్రశ్నలు మొదలౌతాయి. ముందు సంస్కారయుతంగా గుడ్ మార్నింగ్ సార్ లేదా గుడ్ ఈవెనింగ్ అన్నా ఆ తర్వాత అడిగే ప్రశ్న అదే. ఒక్క కార్ల విషయంలోనే కాకుండా బ్యాంకు అకౌంట్, రియల్ ఎస్టేట్, ఇన్స్యూరెన్స్ లాంటి ఎన్నో విషయాలపై ఇలాంటి కాల్స్ వస్తుంటాయి. ఈ కాలంలో ఇలాంటి కాల్స్ రాని మొబైల్ ఉండదేమో అనేది అతిశయోక్తి కాదు.ఆ కాల్స్ చేసేవారికి ఎవరికి ఫోన్ చేస్తున్నారో తెలియదు. తెలిసిందల్లా తమ సంస్థ అందిస్తున్న వ్యాపార సదుపాయాల గురించి చెప్పడమే. తమ ఉత్పత్తుల, సేవల ప్రచారం కోసం వ్యాపార సంస్థలకు చౌకగా దొరుకుతున్న సదుపాయం ఇదే. దీని వల్ల వ్యాపార వృద్ధి జరుగుతోందని అన్ని సంస్థలు ఒప్పుకుంటున్నాయి. ఫోన్ కాల్ వచ్చిన వారిలో 45 % స్పందిస్తున్నారని, 65 % కంపెనీలు ఇలాంటి కాల్స్ ద్వారా ప్రయోజనం ఉందని అంటున్నాయి. చేసిన కాల్స్ కి వచ్చిన జవాబులను బట్టి వాటిని విభజించి, ఎవరెవరికి తిరిగి కాల్ చేయాలి అనేది నిర్ణయించబడుతుంది. ఉదాహరణకు ఇన్సూరెన్స్ గురించి వచ్చిన కాల్ కు ఇన్సూరెన్స్ అవసరం లేదు అని ఖచ్చితమైన బదులు వచ్చిన నంబర్ కు తిరిగి ఆ సంస్థ నుండి కాల్ వెళ్ళదు. చాలా మంది షేర్లలో మరియు మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడుతుంటారు. అయితే అందరికి సరైన గైడెన్స్ లభించదు. అలాంటివారు ఈ కాల్స్ పట్ల ఆసక్తి చూపుతూ వివరాలు తెలుసుకుంటుంటారు. అదే విధంగా రియల్ ఎస్టేట్ రంగంపై ఆసక్తి గలవారు కూడా కాల్స్ కి స్పందిస్తుంటారు. ఇలా అనుకూల స్పందన లభించిన కాల్స్ ని వేరు చేసి తమ వ్యాపారాభివృద్ధికి తోడ్పడేలా సంస్థలు మలుచుకొంటాయి.

అయితే ఈ కాల్స్ అవసరం అనుకొనేవాళ్ల కన్నా వద్దనుకొనేవాళ్లే ఎక్కువ. వ్యక్తిగత అవసరాల, ప్రాముఖ్యత గల సందర్భాల్లో ఇలాంటి కాల్స్ వచ్చి చికాకు కలిగిస్తుంటాయి. మధ్యాహ్నం వేళల్లో అందరు కొంత ప్రశాంతంగా ఉంటారనే దృష్టిలో ఆ సమయాల్లో ఇలాంటి కాల్స్ వస్తుంటాయి. వయసు పైబడినవారు చిన్న నిద్రతో విశ్రాంతి తీసుకునే వేళలో ఈ ఫోన్ మోతలు భంగకరంగా మారుతున్నాయి. ఆ సమయాల్లో రోజుకి ఒకటి లేదా రెండు కాల్స్ వస్తున్నాయని కొందరు అంటున్నారు. అవి కూడా వారికి వర్తించని, ఉపయోగం కాని విషయాలపై రావడం బాధాకరం. అసలు ఇలాంటి అనవసరపు కాల్స్ రాకుండా ఉండేలా మార్గాలేమైనా ఉన్నాయా అనే ఆలోచన చాల మందికి వచ్చి ఉంటుంది. మొబైల్ సెట్టింగ్స్ పై కొంత పరిజ్ఞానం ఉన్నవాళ్లు ఆ నెంబర్లను బ్లాక్ చేస్తుంటారు. అలా ఎన్ని బ్లాక్ చేసినా కొత్త నంబర్లతో కాల్స్ వస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి. నిజానికి ఇలా కాల్స్ చేయడం అంటే ఒక వ్యక్తి స్వేచ్ఛను భంగం కలిగించడమే. తమను ఇబ్బంది పెట్టే ఒక్క కాల్ విషయంలోనూ ఫిర్యాదు చేసే చట్టపర హక్కు వినియోగదారుడికి ఉంది. కాల్స్ ద్వారా ఇతరులను ఇబ్బంది పెట్టినట్లు రుజువైతే ఆ నంబర్లను బ్లాక్ చేసే అధికారం టెలికామ్ కు ఉంది. విదేశాల విషయానికొస్తే చాల దేశాల్లో ఒకరికి వ్యాపార సంబంధిత కాల్స్ చేసేముందు వారి అనుమతి తీసుకుంటారు. ఫలానా విషయంపై మీకు మెసేజిలు, ఫోన్ కాల్స్ కాని చేయాలనుకుంటున్నాం. అవసరమైతే ఒకే చెప్పండి అని నంబరుకి ఓ మెసేజి పంపుతారు. నో చెప్పినా, అసలు జవాబే చెప్పకున్నా ఆ సంస్థ నుండి కాల్స్, మెసేజిలు రావు. మళ్ళీ రెండు లేదా మూడేళ్ళ తరువాత మరోసారి ఆ సంస్థ సంప్రదించే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు మన దేశంలో ఇలాంటి చట్టాలు రాలేదు. వినియోగదారుల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని ట్రాయ్ స్పందించింది. మన దేశంలో టెలికామ్ వ్యవస్థని నియంత్రించే ఈ సంస్థ 'కాల్ లేదా మెసేజి పంపే ముందు మొబైల్ నంబర్ నుండి అనుమతి తీసుకోవాలి' అనే నిబంధనను త్వరలో పెట్టనుందని సమాచారం. దీని ఆవశ్యకత ఎంతో ఉందని, తక్షణ నిర్ణయం అవసరమని పరిస్థితులు తెలియజేస్తున్నాయి. అయితే వినియోగదారుడు స్వయంగా ఈ కాల్స్ ని కట్టడి చేసే మార్గం కూడా ఉంది. 'డు నాట్ కాల్' అనే అప్షన్ ను వాడుకోవచ్చు. ట్రాయ్ నిబంధనల ప్రకారం ప్రతి మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ అంటే బి ఎస్ ఎన్ ఎల్, ఎయిర్ టెల్ , జియో లాంటి సంస్థలు 'డు నాట్ డిస్టర్బ్ రిజిస్ట్రీ' అనే సదుపాయాన్ని తమ వినియోగదారులకు అందించాలి. అన్ని సంస్థలు ఈ నియమాన్ని పాటిస్తున్నాయి. టోల్ ఫ్రీ నంబర్ 1909 కు మెసేజి లేదా ఫోన్ కాల్ ద్వారా అవసరం లేని ఫోన్ నంబర్లను తెలియజేస్తే ఆ సంస్థలు తక్షణమే చర్య తీసుకొని ఆ నంబర్ల నుండి కాల్స్ ని నిర్బంధిస్తాయి. ప్రతి కంపెనీ డి ఎన్ డి నమోదు కోసం ఒక సైట్ ను కూడా నిర్వహిస్తోంది. ఇలా నో అని పేర్కొన్న నంబర్లకు తిరిగి వ్యాపార కాల్స్ వస్తే ట్రాయ్ ఆ నంబర్ కు రూ.పది వేల జరిమానా విధించవచ్చు. అయినా వినకపోతే ఆ నంబరును బ్లాక్ చేసే అధికారం ఆ సంస్థకు ఉంది. అదే విధంగా కొన్ని వ్యాపార సంస్థలు కూడా తమ కాల్స్ అవసరం లేదనుకొనేవారు నంబరును తెలిపేలా డి ఎన్ డి అప్షన్ ను తమ వెబ్ సైట్లో ఉంచుతున్నాయి. బజాజ్ ఫైనాన్స్ సైట్లో దీన్ని చూడొచ్చు. వ్యాపార, సేవల అమ్మకాల కోసం ఇలా కాల్ చేసేందుకు ఇన్ని ఫోన్ నంబర్లు సంస్థలకు ఎలా లభిస్తాయి అనే సందేహం సహజమే. నిజానికి ప్రతి మొబైల్ నంబర్ ఎక్కడో ఓ చోట లేదా ఎన్నో చోట్ల రికార్డు అయి ఉంటుంది. ఆన్ లైన్ షాపింగ్, ఆర్డర్లు అన్ని మొబైల్ నంబర్ ద్వారానే జరుగుతాయి. హాస్పిటల్, మెడికల్ షాప్, క్లినికల్ ల్యాబ్ కు వెళ్లగానే ముందు మొబైల్ నంబర్ అడుగుతారు. ప్రస్తుతం ప్రతి వ్యక్తి తన పేరుతో కాకుండా మొబైల్ నంబర్ తో గుర్తింపబడుతున్నాడు. ఇలా లక్షలాది నంబర్లు ఎన్నో కంపెనీల డేటా బేస్ లో నిక్షిప్తమై ఉన్నాయి. వాట్సాప్ గ్రూపుల్లో ఎన్నో నంబర్లు ఉంటాయి. అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ కమిటీ వద్ద ఫ్లాట్ ఓనర్ల నంబర్లు ఉంటాయి. ఈ నంబర్లను ఆయా సంస్థలు సులువుగా సేకరించవచ్చు. అంతేకాకుండా విదేశాల్లో మైబైల్ నంబర్ల అమ్మకం ఓ వ్యాపారం. ప్రపంచంలోని ఏ దేశంలోని మొబైల్ నంబర్లనైనా అందజేసే వ్యవస్థ గల కంపెనీలున్నాయి. అప్ వర్క్ అనే సంస్థ ఒక్క రోజులో 50 వేల నంబర్లను అందించగలదు. మన దేశంలో ఎల్లో అంబ్రెల్లా లాంటి కంపెనీలు ఫోను నంబర్లను కొనుగోలు చేసి వివిధ సంస్థల వ్యాపార ప్రచారాలను మొబైళ్ల ద్వారా చేసేందుకు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. 14 ఏళ్లుగా ఈ వ్యాపారంలో ఉన్న ఈ కంపెనీ 500 ఉద్యోగులతో వేయి సంస్థలకు సేవలందిస్తోంది. ఫోన్ కాల్స్ ద్వారా జరిగే రెండు నిమిషాల ముచ్చట వెనకాల ఇంత విశేషముంది మరి.





బి.నర్సన్
9440128169



# జాతీయం-అంతర్జాతీయం





# సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదు: మోదీ

**ఉదయం, ఎయంఎస్ :**
బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీ పార్లమెంట్ వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఐరోపా సమాఖ్యతో కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించారు. అది శుభసూచికమన్నారు. రీఫార్మ్ పెర్ఫామ్ ట్రాన్స్‌ఫామ్ అంటూ బడ్జెట్ టోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్ ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని మోదీ అన్నారు. "రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళ్తోంది. వికసిత్ భారత్ కోసం ఎంపీలు కృషి చేయాలి. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిరదేశంగా ప్రపంచం చూస్తోంది. ట్రేడ్‌డీల్‌తో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వాటినుంచి తయారీదారులు లబ్ధి పొందాలని కోరుతున్నాను. ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలి" అని పేర్కొన్నారు. "మనం టెక్నాలజీతో పోటీపడతాం. దానిని అందిపుచ్చుకుంటాం. దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తాం. అయితే అది మనుషులను భర్తీ చేయలేదు" అని అన్నారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayIndia
ద.మ. రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును
PUB/1827/26
**ఇ-టెండరు ప్రకటన నం.02-2026**
**తేది: 27.01.2026**
భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఇంజినీర్/ కో-ఆర్డినేషన్/ గుంతకల్ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.
**ముగింపు తేది & సమయం:**
**23.02.2026న 15:00 గం.**

క్ర.నం: 1, టెండరు నం: Engg-GTL-North-2008, పని వివరణ: గుంతకల్ డివిజన్: DEN/North/GTL అధికార పరిధిలోని SW(I) - హగరి స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారాలు హై లెవల్‌కు ఎత్తుపెంచుట, SW(II) - వీరాపూర్ స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారాలు హై లెవల్‌కు ఎత్తుపెంచుట, SW(III) - బంతనహాల్ స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారాలు హై లెవల్‌కు ఎత్తుపెంచుట. ప్రకటిత విలువ: రూ. 8,65,13,552.19 పై. బయానా: రూ. 5,82,600.00 పై.

క్ర.నం: 2, టెండరు నం: Engg-GTL-North-2009, పని వివరణ: గుంతకల్ డివిజన్: DEN/North/GTL అధికార పరిధిలోని SW(I) - సంపూరహళ్లి హాల్ట్ స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారాలు హై లెవల్‌కు ఎత్తుపెంచుట, SW(II) - తంగుండి స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారాలు హై లెవల్‌కు ఎత్తు పెంచుట. ప్రకటిత విలువ: రూ. 5,49,40,718.74 పై. బయానా: రూ. 4,24,700.00 పై.

క్ర.నం: 3, టెండరు నం: Engg-GTL-North-2010, పని వివరణ: గుంతకల్ డివిజన్: DEN/North/GTL అధికార పరిధిలోని SW(I) - చేగుంట స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారాలు హై లెవల్‌కు ఎత్తుపెంచుట, SW(II) - యడ్లపూర్ స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారాలు హై లెవల్‌కు ఎత్తుపెంచుట, SW(III) - చిక్సుగూర్ స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారాలు హై లెవల్‌కు ఎత్తుపెంచుట. ప్రకటిత విలువ: రూ. 5,23,44,557.02 పై. బయానా: రూ. 4,11,700.00 పై.

క్ర.నం: 4, టెండరు నం: Engg-GTL-Central-2011, పని వివరణ: గుత్తి స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారాలు హై లెవల్‌కు ఎత్తుపెంచుట. ప్రకటిత విలువ: రూ. 6,64,02,270.66 పై. బయానా: రూ. 4,82,000.00 పై.

క్ర.నం: 5, టెండరు నం: Engg-GTL-Central-2012, పనివివరణ: గుంతకల్ డివిజన్: Sr.DEN/Central/GTL అధికార పరిధి లోని SWI - జక్కలచెరువు: జక్కలచెరువు స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారాలు హై లెవల్‌కు ఎత్తు పెంచుట, SWII - జూటూరు: జూటూరు స్టేషన్ వద్ద ప్లాట్ ఫారాలు హై లెవల్‌కు ఎత్తుపెంచుట, SWIII - రాయలచెరువు స్టేషన్ వద్ద ప్లాట్ ఫారాలు హై లెవల్‌కు ఎత్తుపెంచుట. ప్రకటిత విలువ: రూ. 9,05,11,478.92పై. బయానా: రూ. 6,02,600.00 పై.

క్ర.సం.: 6 టెండరు నం.: Engg-GTL-Central-2013, పని వివరణ: గుంతకల్ డివిజన్: జక్కలచెరువు (JKO): గుత్తి (GY) - రేణిగుంట (RU) సెక్షన్‌లో అప్ లూప్‌లైన్‌కు కామన్ లూప్ సౌకర్యాల కొరకు క్రాస్ ఓవర్లు. కొండపురం (KDP): గుత్తి (GY) - రేణిగుంట (RU) సెక్షన్‌లో డౌన్ లూప్‌కు కామన్ లూప్ సౌకర్యాల కొరకు క్రాస్ ఓవర్లు. ప్రకటిత విలువ: రూ. 56,53,637.15పై. బయానా: రూ. 1,13,100.00 పై.

క్ర.సం.: 7 టెండరు నం.: Engg-GTL-Coord-2014, పని వివరణ: గుంతకల్: ఎండిన/చనిపోయిన మొక్కల భర్తీ, ఉన్నతాధికారుల తనిఖీలు, పర్యావరణ దినోత్సవం వంటి వివిధ సందర్భాలలో చెట్లు నాటడం సహా 12 నెలల కాలానికి ADEN/SW/GTL అధికార పరిధి క్రింద ఏర్పాటు చేయబడిన వివిధ ప్రదేశాలలో పచ్చిక బయళ్ళు/ తోటలు, పొదలు, కంచె, నర్సరీ మొక్కలు, చెట్ల నిర్వహణ మొదలగునవి (SSE/W/South మరియు SSE/W/North). ప్రకటిత విలువ: రూ. 1,38,46,520.02 పై. బయానా: రూ. 2,19,200.00 పై.

క్ర.సం.: 8 టెండరు నం.: Engg-GTL-West-2015 పని వివరణ: గుంతకల్ డివిజన్: DEN/West/GTL అధికార పరిధి క్రింద స్టేషన్లలో దివ్యాంగుల సౌకర్యాల కల్పన. ప్రకటిత విలువ: రూ. 5,96,41,083.63 పైసలు బయానా: రూ. 4,48,200.00 పై.

క్ర.సం.: 9 టెండరు నం.: Engg-GTL-West-2016 పని వివరణ: గుంతకల్ డివిజన్- ధర్మవరం స్టేషన్ వద్ద కోచ్ నీటి సరఫరా ఏర్పాట్లు మరియు త్వరిత నీటి సరఫరా సౌకర్యాల స్థాయి పెంపుదల. ప్రకటిత విలువ: రూ. 9,00,95,470.39 పై. బయానా: రూ. 6,00,500.00 పై.

క్ర.సం.: 10 టెండరు నం.: Engg-GTL-South-2017 పని వివరణ: రేణిగుంట: ప్రామాణిక ఎత్తుకు ప్లాట్‌ఫామ్ నం. 2&3 ను పెంచుట ప్రకటిత విలువ: రూ. 4,43,09,803.32 పై. బయానా: రూ. 3,71,600.00 పై.

క్ర.సం.: 11 టెండరు నం.: Engg-GTL-North-2018 పని వివరణ: గుంతకల్ డివిజన్: DEN/North/GTL అధికార ప్రతి క్రింద RDSO ఆమోదించిన ట్రాన్స్ లామాటిక్ రోబోటిక్ టెక్నాలజీ 1 ఇన్ 8.5, 1 ఇన్ 12 మరియు 1 ఇన్ 16 (60Kg/52Kg రైలు సెక్షన్లు) యొక్క అరిగిపోయిన CMS క్రాసింగ్‌ల ఇన్-సీతు రీకండిషనింగ్ ప్రతిపాదన. ప్రకటిత విలువ: రూ. 98,50,745.25 పై. బయానా: రూ. 1,97,000.00 పై.

క్ర.సం.: 12 టెండరు నం.: Engg-GTL-Central-2019 పని వివరణ: గుంతకల్ డివిజన్- కొండాపురం: KDP (రోడ్డు నం.1&4) వద్ద బ్యాలస్ట్ లెస్ ట్రాక్‌ల ప్రతిపాదిత నిర్మాణం. ప్రకటిత విలువ: రూ. 9,38,66,468.04 పై. బయానా: రూ. 6,19,300.00 పై.

క్ర.సం.: 13 టెండరు నం.: Engg-GTL-Central-2020 పని వివరణ: తాడిపత్రి: స్టోర్లతో పాటు SSE/P.Way కార్యాలయ ప్రతిపాదిత నిర్మాణం. ప్రకటిత విలువ: రూ. 1,80,75,068.16 పై. బయానా: రూ. 2,40,400.00 పై.

ఏదైనా సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును
No.G/W.496/TC/E-Notice-02-2026
తేది. 27.01.2026
తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in ను దర్శించండి
డివిజనల్ రైల్వే మేనేజర్/పనులు/గుంతకల్


## ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టుల మృతి

**బీజాపూర్, జనవరి 29 :**
గురువారం నాడు చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా సిబ్బందితో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కనీసం ఇద్దరు నక్సలైట్లు మరణించినట్టు ఒక పోలీసు అధికారి తెలిపారు. జిల్లాలోని దక్షిణ ప్రాంతంలో గల అడవులలోకి నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ నిర్వహించేందుకు జిల్లా రిజర్వ్ గార్డ్ బృందం ఉదయం 7 గంటలకు కాల్పులు, ప్రతికాల్పులు ప్రారంభమయ్యాయని ఆ అధికారి తెలిపారు. ఇప్పటివరకూ, ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను, ఒక ఎకె 47 రైఫిల్‌ను, ఒక 9 ఎంఎం పిస్టల్‌ను, ఆయుధాలను, పేలుడు పదార్థాలను ఎన్ కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని ఆయన అన్నారు. నేటి చర్యతో ఈ ఏడాది రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాలలో జరిగిన ఎన్‌కౌంటర్లలో కనీసం 22మంది మావోయిస్టులు మరణించారు. జనవరి 3వ తేదీన, బస్తర్ ప్రాంతంలో రెండు ఎన్‌కౌంటర్లలో పద్నాలుగుమంది మావోయిస్టులను భద్రతా దళాలు హతం చేశాయి. గత ఏడాది, చత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్లలో మొత్తం మొత్తం 285 మంది మావోయిస్టులు మరణించారు. వామపక్ష తీవ్రవాదాన్ని నిర్మూలించేందుకు కేంద్రం మార్చి 31వ తేదీ గడువుగా నిర్దేశించింది.


PUB/1828/26
**టెండరు నం: GTL-EM-72-2025-26, GTL-EM-73-2025-26, తేది:28.01.2026**
భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ నిర్వహణ/ గుంతకల్ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

టెండరు నం: GTL-EM-72-2025-26, పని పేరు: గుంతకల్ డివిజన్- 1. అనంతపురం: 12m FOB కొరకు 6 నం.ల ఎస్కలేటర్లు (అప్ & డౌన్) ఏర్పాటు. 2. శ్రీకాళహస్తి: 12m FOB కొరకు 4 నం.ల ఎస్కలేటర్లు (అప్ & డౌన్) ఏర్పాటు. 3. కడప: కొత్త 12m FOB కొరకు 3 నం.ల ఎస్కలేటర్లు (అప్ & డౌన్) ఏర్పాటు. (ఎస్కలేటర్ల భాగం) సుమారు విలువ: రూ. 11,92,86,023.87/-

టెండరు నం: GTL-EM-73-2025-26, పని పేరు: గుంతకల్ డివిజన్-1. తాడిపత్రి: కొత్త 12m FOB కొరకు 3 నం.ల ఎస్కలేటర్లు (అప్ & డౌన్) ఏర్పాటు. 2. మంత్రాల యం రోడ్: కొత్త12m FOB కొరకు 3 నం.ల ఎస్కలేటర్లు (అప్ & డౌన్) ఏర్పాటు. 3. డోన్: కొత్త 12m FOB కొరకు 3 నం.ల ఎస్కలేటర్లు (అప్ & డౌన్) ఏర్పాటు. (ఎస్కలేటర్ల భాగం) సుమారు విలువ: రూ.9,17,58, 479.90/-

**ముగింపు తేది మరియు సమయం:**
**16.02.2026న 15:00 గం.కు**
టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in కు లాగిన్ కాగలరు. టెండరుకు ఏదైనా సవరణ ఉంటే, ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది. టెండరుదారులు టెండరు డాక్యుమెంట్‌ను http://www.ireps.gov.in నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, నిర్వహణ, గుంతకల్

PUB/1831/26
**ఇ-టెండరు ప్రకటన నం.**
**GNT/SG/36/363&364, తేది:23.01.2026**
దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు **16.02.2026న 16.00 గం.ల వరకు** ఇ-టెండర్లు కోరుచున్నారు.

ఐడి నం.: 363, పని పేరు: గుంటూరు డివిసన్ పై 6 నం.ల మిడ్ సెక్షన్ LC గేట్ల యొక్క ప్రతిపాదిత ఇంటర్ లాకింగ్ (LC No.20 BDPL-SRPM,63 @ TPPI-KADM, 56 RYGA-TPPI,289 @ STURNRT, 57@BMKD-PGRN & 69@PGRL-TMLU). ప్రకటిత టెండరు విలువ: రూ. 4,76,27,805.52, బయానా / బిడ్ సెక్యూరిటీ: రూ. 3,88,100/-, టెండరు డాక్యుమెంట్ ధర: రూ. లేదు.

ఐడి నం.: 364, పని పేరు: గుంటూరు డివిసన్ పై 6 నం.ల మిడ్ సెక్షన్ ఔట గేట్ల యొక్క ప్రతిపాదిత ఇంటర్ లాకింగ్ (Ph-II). (LC No. 33 & 34 @ PKPU-SAP, 81 KDGL-VNUP, 76 @ MRGA-KDGL, 54 RYGATPPI, 228 TLU-CBM) ప్రకటిత టెండరు విలువ: రూ. 4,74,54,292.52, బయానా / బిడ్ సెక్యూరిటీ: రూ. 3,87,300/- టెండరు డాక్యుమెంట్ ధర: రూ. లేదు.

1. ఒకవేళ టెండర్లు తెరుచు తేది సెలవు రోజుగా ప్రకటించబడితే, మరుసటి పనిరోజున నిర్ణీత సమయంలో టెండర్లు తెరవబడతాయి.
2. ఆన్‌లైన్‌లో ఇ-బిడ్ల దాఖలుకు చివరి తేది **16.02.2026న 16:00 గం. వరకు.** సవివరమైన సమాచారం కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in కు లాగిన్ అవండి.
3. ఏదేని తదుపరి సమాచారం / సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.
సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికం ఇంజినీర్ / గుంటూరు

PUB/1832/26
**ఇ-టెండరు ప్రకటన**
**ఇ-టెండరు ప్రకటన నం.GNT/SG/36/365 & 366, తేది: 27.01.2026**
దిగువ సంతకందారు దిగువ తెలిపిన పనుల కొరకు 19.02.2026న 16:00 గం. వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు

ఐడి నం: 365, పని పేరు: GNT డివిజన్‌లో సమాచార విశ్వసనీయతను మెరుగు పరచడానికి PGRL-TMLU, MRGA-KDGL, VLG-RMNP, NLPI-RPCA, RPCA -SYM సెక్షన్ల మధ్య డిఫెక్టివ్ క్వాడ్ కేబుల్ రీప్లేస్‌మెంట్‌కు సంబంధించి టెలికం ఏర్పాట్లు. ప్రకటిత టెండరు విలువ: రూ. 1,79,39,220.00, బయానా/ బిడ్ సెక్యూరిటీ: రూ. 2,39,700/-, టెండరు డాక్యుమెంట్ ధర: రూ. లేదు

ఐడి నం: 366, పని పేరు: గుంటూరు డివిజన్‌లో సమాచార విశ్వసనీయతను మెరుగు పరచడానికి GNT-NLPD, MAG-KCC & BMMP-PGDP సెక్షన్ల మధ్య డిఫెక్టివ్ క్వాడ్ కేబుల్ రీప్లేస్‌మెంట్‌కు సంబంధించి టెలికం ఏర్పాట్లు. ప్రకటిత టెండరు విలువ: రూ. 1,75,65,042.00, బయానా/ బిడ్ సెక్యూరిటీ: రూ. 2,37,800/-, టెండరు డాక్యుమెంట్ ధర: రూ. లేదు

1. ఒకవేళ టెండర్లు తెరిచు తేది సెలవు రోజుగా ప్రకటించబడితే, మరుసటి పనిరోజున నిర్ణీత సమయంలో టెండర్లు తెరవబడతాయి.
2. ఆన్‌లైన్‌లో ఇ-బిడ్ల దాఖలుకు చివరి తేది **19.02.2026న 16:00 గం. వరకు.** సవివరమైన సమాచారం కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in కు లాగిన్ అవండి.
3. ఏదేని తదుపరి సమాచారం / సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.
సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికం ఇంజినీర్ / గుంటూరు
A2314

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దర్శించండి వెబ్‌సైట్ :https:// www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in


## కాంగ్రెస్ సంతృప్తి

**న్యూఢిల్లీ, జనవరి 29 :**
సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ గురువారంనాడు రెండు గంటల పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ పార్టీతో థరూర్‌కు సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల కోసం వ్యూహాలను ఖరారు చేసేందుకు ఢిల్లీలో ఆలిండియా కాంగ్రెస్ కమిటీ (ఎఐసిసి)తో కేరళ అగ్రనాయకులు గతవారం సమావేశం అయినప్పుడు తిరువనంతపురం ఎంపీ ఆ కీలక సమావేశానికి గైర్హాజరు అవడంతో ఏర్పడిన అసంతృప్తుల అనంతరం ఈ సమావేశం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆయన గైర్హాజరీని తక్కువ చేసి చూపినప్పటికీ, అనేకమంది వ్యాఖ్యలు మాత్రం వెలువడ్డాయి. దీనితో థరూర్ ఆగ్రహించారని, పార్టీలో తాను అవసరం లేదని భావిస్తున్నారనే భావనకు వచ్చినట్టు వార్తలు తెలుస్తోంది.

# ఉచితాలపై అప్రమత్తం చేసిన ఆర్థిక సర్వే

**న్యూఢిల్లీ, జనవరి 29 :**
షరతులు లేని నగదు బదిలీలు (యుసిటిలు) రాష్ట్రాలవ్యాప్తంగా సంక్షేమ విధానాలకు ఒక కీలక స్తంభంగా మారాయి. ఇవి ముఖ్యంగా మహిళలకు తక్షణ ఆదాయ మద్దతును అందిస్తున్నప్పటికీ, ఇవి క్లిష్టమైన ఆర్థిక, ద్రవ్యపరమైన ప్రశ్నలను కూడా లేవనెత్తుతున్నాయి. ఆర్థిక సర్వే 2025-26 ఇటువంటి పథకాల స్వల్పకాలిక ప్రయోజనాలను అంగీకరిస్తూనే, వాటి పరిధి, కొనసాగింపు, రూపకల్పన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలను బలహీనపరచవచ్చని, వృద్ధిని పెంచే ప్రభుత్వ పెట్టుబడులకు ఆటంకం కలిగించవచ్చని హెచ్చరిస్తోంది.
ఆర్థిక సంవత్సరం 2026లో యుసిటి వ్యయం 1.7 లక్షల కోట్లుగా అంచనా వేస్తూ, ఈ చర్చను పరిమిత రాష్ట్ర బడ్జెట్లు, పెరుగుతున్న రుణాల వాస్తవికత పరిధిలోకి ఆర్థిక సర్వే తీసుకువచ్చింది. మధ్యకాలిక వృద్ధికి నష్టం కలిగించకుండా ఉండాలంటే, నగదు బదిలీ పథకాలను జాగ్రత్తగా రూపొందించాలని అది వాదించింది.

**వేగవంతమైన విస్తరణ, పెరుగుతున్న ఆర్థిక వత్తిడి**
షరతులు లేని నగదు బదిలీ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రాల సంఖ్య ఆర్థిక సంవత్సరం 2023 2026 మధ్య ఐదురెట్లు పెరిగిందని పేర్కొంటూ, ఇందులో సగానికి పైగా రాష్ట్రాలు రెవిన్యూ లోటులో ఉన్నాయని పేర్కొంది. ఇటీవలి పరిశోధనలను ప్రస్తావిస్తూ, ఇటువంటి బదిలీలు జిఎస్‌డిపిలో 0.19 నుంచి 1.25 శాతంగా ఉంటూ, మొత్తం రాష్ట్ర బడ్జెట్ వ్యయంలో 8.26 శాతంగా ఉండవచ్చని పేర్కొంది.
లబ్ధిదారులకు ఆదాయ ప్రభావం గణనీయమైంది. నగదు బదిలీలు మహిళా దినసరి కూలీల నెలవారీ ఆదాయంలో 11-24 శాతం వరకు, కొన్ని రాష్ట్రాలలో కొంతమంది స్వయం ఉపాధి మహిళలకు 87 శాతం వరకు ఉంటున్నాయి. అంతేకాక, గ్రామీణ జనాభాలో కనీసం సగం మంది నెలవారీ తలసరి వినియోగ వ్యయంలో ఇవి 40 నుండి 50 శాతం వరకు ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయని పేర్కొంది.
అదే సమయంలో, ఆర్థిక సర్వే కఠినమైన ఆర్థిక పరిస్థితులను పట్టి చూపింది. రాష్ట్రాల మొత్తం స్థూల ద్రవ్య లోటు 2022 ఆర్థిక సంవత్సరంలో జీడీపీలో 2.6 శాతం ఉండగా, 2025 ఆర్థిక సంవత్సరంలో 3.2 శాతానికి పెరిగిందని, అయితే చెల్లించాల్సిన అప్పులు జీడీపీలో సుమారు 28.1 శాతంగా ఉన్నాయని వివరించింది. జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులు, సబ్సిడీలు రాబడిలో దాదాపు 62 శాతాన్ని గ్రహిస్తున్నందున, ఆర్థిక వెసులుబాటు పరిమితంగా ఉందని ఆర్థిక సర్వే పట్టి చూపింది.

**వృద్ధిలో లోటుపాట్లు, నమూనాలో లోపాలు**
ఉచితాలు తక్షణ ఉపశమనాన్ని అందిస్తాయని, మహిళలు తీర్చుకోలేని ఆరోగ్య, వ్యక్తిగత అవసరాలను తీర్చడంలో సహాయపడతాయని గుర్తించినప్పటికీ, వాటి వేగవంతమైన విస్తరణ స్పష్టమైన లోటుపాట్లను కలిగిస్తుందని ఆర్థిక సర్వే హెచ్చరించింది. లోటు మరింత పెరగకపోతే, అదనపు



వ్యయం కీలకమైన సామాజిక, భౌతిక మౌలిక సదుపాయాల కోసం వనరులను తగ్గిస్తుంది అని అది పేర్కొంది, లోటు మరింత పెరగడం రాష్ట్ర మొత్తం ఆర్థిక ఆరోగ్యంలో మరింత క్షీణతకు కారణమవుతుంది అని కూడా పేర్కొంది.
ఆందోళన ఆర్థిక పరమైనదే కాదు, నిర్మాణాత్మకమైనది కూడా. అనేక పథకాలలో నిబంధనలు లేకపోవడం లేదా పీరియాడిక్ సమీక్షలు లేకపోవడం వల్ల రెవిన్యూ వ్యయం మరింత కఠినంగా మారుతుంది. ఫలితంగా, వృద్ధి ప్రభావం బలంగా, మన్నికగా ఉండేందుకు దోహదపడే మూలధన వ్యయం తరచుగా ఆర్థిక ఒత్తిళ్లు తీవ్రతరం అయినప్పుడు ప్రమాదంలో పడుతుంది, ఇది మధ్యస్థ కాలిక వృద్ధికి ప్రతికూల పరిణామాలను కలిగిస్తుంది. ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలతో జత చేయనప్పుడు ఇటువంటి బదిలీలు మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయనే ఆధారాలను కూడా ఆర్థిక సర్వే బహిర్గతం చేసింది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఘటనలు ఈ ఆందోళనలను బలపరుస్తున్నాయి. ఆర్థిక సర్వేలో ఉదహరించినన ఒక పెద్ద ఎన్‌బిఇఆర్ మెటావిశ్లేషణ, యుసిటిలు వినియోగం, స్వల్పకాలిక ఆదాయ స్థిరత్వాన్ని మెరుగుపరుస్తున్నప్పటికీ, అవి పిల్లల పోషకాహారం, విద్య ఫలితాలను స్థిరంగా మెరుగుపరచవు లేదా పేదరికం నుండి స్థిరమైన నిష్క్రమణలను అనుమతించవు. వీటి ఫలితాలు పరిపూరక ప్రజా సేవలు, ఉద్యోగాలపై ఆధారపడి ఉంటాయి.

**ఉచిత పథకాలను ఎలా మెరుగుపరచాలి**
ఆర్థిక సర్వే నగదు సహాయానికి పూర్తిగా వ్యతిరేకంగా వాదించడం లేదు, కానీ వాటిని మరింత తెలివిగా రూపొందించాలని సూచిస్తోంది. మెక్సికోలోని ప్రోగ్రెసా లేదా బ్రెజిల్‌లోని బోల్సా ఫ్యామిలియా వంటి పథకాలలో బదిలీలు పాఠశాల హాజరీ, ఆరోగ్య పరీక్షలు వంటి ధృవీకరించదగిన చర్యలతో ముడిపడి ఉన్న అంతర్జాతీయ ఉదాహరణలను, అలాగే ఫిలిప్పీన్స్ పంటావిడ్ పామిల్యాంగ్ పిలిపినో కార్యక్రమంలాగా అంతర్నిర్మిత నిష్క్రమణ లేదా సమీక్షా యంత్రాంగాలను కలిగి ఉన్న కార్యక్రమాలను ఇది సూచించింది.
ఈ అనుభవాలు నగదు సహాయాన్ని షరతులతో కూడిన, సమీక్ష ఆధారిత, కాలపరిమితితో రూపొందించవచ్చని, దీర్ఘకాలిక ఆర్థిక కఠినతను తగ్గించి, మానవ మూలధన ఫలితాలను బలోపేతం చేయవచ్చని చూపిస్తున్నాయి అని ఆర్థిక సర్వే పేర్కొంది. పూర్తిగా షరతులు లేని పథకాలలో ఈ లక్షణాలు ఎక్కువగా లేవు అని అభిప్రాయపడింది.
విస్తృత సందేశం ఏమిటంటే ప్రాధాన్యతను సవరించడం. మూలధన నిర్మాణం, మానవమూలధన పెట్టుబడి కోసం విత్త క్షేత్రాన్ని పరిరక్షించడం అన్నవి నిరంతరం విస్తరిస్తున్న షరతులు లేని బదిలీల కంటే ఆదాయాలు, ఉత్పాదకతలో ఎక్కువ శాశ్వత లాభాలను అందిస్తుందని ఆర్థిక సర్వే వాదిస్తోంది. ఆ కోణంలో, ఉచితాలపై చర్చ సంక్షేమం వర్సెస్ వృద్ధి గురించి తక్కువగా ఉంటూ, స్వల్పకాలిక ఆదాయ సహాయం నిశ్శబ్దంగా సమ్మిళిత, మధ్యస్థకాలిక శ్రేయస్సు పునాదులను క్షీణింపజేస్తుందా అనే అంశాన్ని గురించి ఎక్కువగా ఉంటుంది.

## అజిత్ పవార్ అంత్యక్రియలు పూర్తి

**ముంబై, జనవరి 29 :**
ఘోర విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు గురువారం ఉదయం ముగిశాయి. ప్రభుత్వ లాంఛనాలతో అజిత్ పవార్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఎపి మంత్రి నారా లోకేశ్ తదితరులో ఇందులో పాల్గొన్నారు. భారీ ఎత్తున వచ్చిన ఎన్సీపీ కార్యకర్తలు అభిమానులు తమ నేతకు కన్నీటి వీడ్కోలు తెలిపారు.



**అజిత్ పవార్ భార్యకు పార్టీ పగ్గాలు?**
ముంబై, జనవరి 29: మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ హఠాన్మరణంతో ఖాళీ అయిన పదవులను ఎవరు స్వీకరిస్తారనే సస్పెన్స్ సాగుతోంది. నిజానికి పవార్ అంత్యక్రియలు పూర్తికాక ముందు నుంచే రాజకీయ వారసులెవరనే చర్చ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్‌ను ఉప ముఖ్యమంత్రిగా ఎంపిక చేసే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు మహాయుతి కూటమి నేతలతో కూడా చర్చలు జరుగుతున్నట్టు కథనాలు వినిపిస్తున్నాయి.
నిజానికి సునేత్రా పవార్ రాజకీయాలకు కొత్త కాదు. ప్రస్తుతం ఆమె రాజ్యసభ ఎంపీగా ఉన్నారు.
ఒకవేళ ఆమెకు ఆ పదవి ఇస్తే, ఆమె ఎంపీ పదవిని వదులుకొని, బారామతి నియోజకవర్గం నుంచి పోటీ చేయవలసి ఉంటుంది. దీనితో పాటుగా ఎన్సీపీ అధ్యక్ష పగ్గాలను కూడా ఆమెకే అప్పగించాలని పార్టీ నాయకులు కోరుతున్నారని తెలుస్తోంది.

## పాత పన్ను విధానానికి ఆర్థిక మంత్రి స్వస్తి చెప్పనున్నారా?

**న్యూఢిల్లీ, జనవరి 29 :**
కేంద్ర బడ్జెట్ 2026 సమీపిస్తున్న నేపథ్యంలో, ఆదాయపు పన్ను చెల్లింపుదారులు సుదీర్ఘ కోరికల జాబితాతో ఎదురుచూస్తున్నారు. వారి అజెండాలో ప్రధానమైంది పన్ను ఊరట. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై అంచనాలు అధికంగా ఉన్నాయి. నూతన పన్ను విధానం కింద సమూల మార్పులు అందించిన గత ఏడాది బిగ్ బ్యాంగ్ బడ్జెట్ తర్వాత ఈ అంచనాలు మరీ అధికమయ్యాయి.
నూతన పన్ను విధానం కింద గత ఏడాది బడ్జెట్‌లో రూ.12 లక్షల వరకూ ఆదాయపు పన్నును మినహాయిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. అంతేకాదు, వేతనం పొందే ఉద్యోగులకు రూ.75వేల తగ్గింపును ప్రకటించింది. అలాగే సెక్షన్ 87ఎ రాయితీని రూ. 25వేల నుంచి రూ.60 వేలకు పెంచి, అనేకమంది మధ్యతరగతి పన్నుచెల్లింపు దారులకు దాదాపుగా సున్నా పన్నుఉండేలా హామీ ఇచ్చింది.






## బొగ్గుల అరుణకుమారికి నివాళులర్పించిన మాజీ ఎంపీ

మధిర జనవరి 29, (వుదయం): మధిర రూరల్ మండలం జాలిమూడి గ్రామం లో గురువారం నాడు జరిగిన బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్య దర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి మాతృమూర్తి అ గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి దశదిన కర్మ కార్యక్రమంలో ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరా వు, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బొగ్గుల భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీని వాసరావు,బిక్కి కృష్ణ ప్రసాద్,చిత్తారు నాగేశ్వరరావు,రంగిశెట్టి కోటేశ్వరరావు ,మోరంపూడి ప్రసాద్,ముత్యాల వెంకట అప్పారావు, చావా వేణు,గ్రామ సర్పంచ్ శీలం కోటేశ్వరి, వంకాయలపాటి నాగే శ్వరరావు, ముత్తవరపు ప్యారీ, కూన నరేందర్‌రెడ్డి, అబ్బూరి రామన్, తాళ్లూరి హరీష్‌బాబు, దిల్ కుమార్, శీలం కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క-సారలమ్మను దర్శించిన ఎమ్మెల్యే నాయిని



మేడారం, జనవరి 29 (వుదయం) : మేడారం సమ్మక్కసారలమ్మ జాతర సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రా జేందర్‌రెడ్డి గురువారం అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని అమ్మవార్లను ప్రార్థించా రు. అనంతరం జాతర నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పటిష్టంగా కొనసాగుతున్నా యని తెలిపారు.

# ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- పకడ్బందీ ఏర్పాట్లతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ
- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నామినేషన్ స్వీకరణ ప్రక్రియ తనిఖీ

ఖమ్మం, జనవరి 29 (వుదయం బ్యూరో):



ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉంటూ విధులు సమర్ధవంతంగా ని ర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మున్సిపల్ ఎన్ని కల నేపథ్యంలో గురువారం ఖమ్మం రూరల్ మండల ఎంపిడీవో కార్యా లయంలో ఏర్పాటు చేసిన ఏదులాపు రం మున్సిపాలిటీ వార్డుల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. నామి నేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, హెల్ప్ డెస్క్‌లో అన్ని ర కాల ఫామ్స్ అందుబాటులో ఉంచు కోవాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నియమ, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధి కారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు కీలక ఘట్ట మని, నామినేషన్ పత్రాలలో ప్రతి అంశాలను సరిగా ఉన్నాయా, లేదో జాగ్ర త్తగా నిబంధనల ప్రకారం చూడాలని తెలిపారు. జిల్లాలోని ఏదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి ఐదు మున్సిపాలిటీ లలో నామినేషన్ల దాఖలు ప్రక్రియ సజావుగా నిర్వహిస్తు న్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్‌గా ఉండాలని అన్నారు. నామినేషన్ల స్వీక రణ, పరిశీలన, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్య ర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, వాల్ పో స్టర్లు, ప్రచార వాహనాల అనుమతుల ను సంబంధిత అధికారులకు సంప్ర దించాలని తెలిపారు. వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా నమోదు చేయాలన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో నమోదు చేసేందుకు అవగాహనకు హెల్ప్‌డెస్క్‌లో నివృత్తి చేసుకోవచ్చని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలు సుకోవాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ము న్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమ న్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహ సీల్దారు రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ముస్తఫా అలీ, ఎంపీడీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికా రులు తదితరులు ఉన్నారు.

### మీడియా కేంద్రం ప్రారంభించిన కలెక్టర్...



కలెక్టరేట్ మొదటి అంతస్తు, ఎస్3లో గల జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా కేంద్రాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి గురువారం ప్రారంభించారు. ప్రవర్త లక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా కేం ద్రాన్ని ఏర్పాటు చేశామని, ఎన్నికల లో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రక టనలు, సోషల్ మీడియా ప్రచారంపై మీడియా కేంద్రం ద్వారా నిఘా పెట్ట నున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంబంధ సమాచారం మీడియాకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులకు సూచించారు. ప్రింట్ మీడియాలో ప్రచార ఖర్చుపై నిఘా, ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రచార అనుమతులకు జిల్లా మీడియా సర్టిఫి కేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌ రసంబంధాల అధికారి ఎం.ఏ.గౌస్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీ సభ్యులు, కార్యా లయ టైపిస్ట్ కె.ప్రవల్లిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కళలకి పుట్టినిల్లు మధిర

### ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పాగి బాలస్వామి



మధిర, జనవరి 29 (వుదయం): కళలకు పుట్టినిల్లు మధిర అని మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్షు డు పాగి బాలస్వామి అన్నారు. మధిర బంజారా కాలనీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో గురువారం మా టూరుపేట సీతారామాంజనేయ కళాపరిషత్ అధ్యక్షుడు గడ్డం సు బ్బారావు ఆధ్వర్యంలో తెలుగు రెండు రాష్ట్రాల స్థాయిలో నిర్వ హిస్తున్న ఏకపాత్రాభినయం, పౌరాణిక నాటికల సన్నివేశ పోటీల్లో పాల్గొన్న కళాకారులకు ఆయన మెమొంటో ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా పాగి బాలస్వామి మా ట్లాడుతూ.. అనేకమంది మధిర ప్రాంత కళాకారులు తన నటన ద్వారా జాతీయస్థాయిలో అనేక అవార్డులను పొంది మధిరకి దేశవ్యాప్తంగా పేరు ప్రతిష్టలు తెచ్చారని ఆయన తెలిపారు. కళామతల్లి ముద్దుబిడ్డలైన మధిర కళాకారులు దేశవ్యాప్తం గా అనేక నాటక ప్రదర్శనలు చేసి బహుమతులు పొందాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కళలను ఆదరించేందు కు మాటూరుపేట సీతారామాం జనేయ కళాపరిషత్ వ్యవస్థాప కులు గడ్డం సుబ్బారావు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అనంతరం తెలుగు రెండు రాష్ట్రా లకు చెందిన అనేకమంది కళాకా రులు ప్రదర్శించిన ఏకపాత్రాభి నయం, నాటక సన్నివేశాలు రక్తి కట్టించాయి. పౌరాణిక నాటక సన్నివేశాలు వచ్చినప్పుడు ప్రే క్షకులు కేరింతలు కొట్టారు. కా ర్యక్రమంలో ఏంటిది రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు పుతుంబాల కృష్ణ ప్రసాద్, గడ్డం రమేశ్, సీనియర్ జర్నలిస్టు పసుపులేటి శ్రీనివాసరావు, సీతా రామాంజనేయ కళాపరిషత్ వ్య వస్థాపక అధ్యక్షుడు గడ్డం సుబ్బా రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలు తప్పకుండా పాటించాలి

- నిబంధనల ప్రకారం నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి
- నామినేషన్ వివరాలను టీ పోల్ యాప్‌లో అప్లోడ్ చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జనవరి 29 (వుదయం) :



ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తప్పకుండా పాటిస్తూ నామినేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల అధికారులను ఆదేశిం చారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరే షన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నా మినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి పరిశీలించారు. కార్యా లయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో సదుపాయాలు పరి శీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణ కు సంబంధించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ వివరాలు ఆరా తీశారు. ఎలాంటి పొరపా ట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా డివిజన్ స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తె లుసుకున్నారు. నామినేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి టీ పోల్ యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ము న్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వ హించేందుకు అధికారులు సమన్వయం తో పనిచేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అనంతరం కరీంనగర్ మున్సిపల్ కార్పొ రేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని జిల్లా కలెక్ట ర్ పరిశీలించారు. నామినేషన్ కేంద్రాలు, హెల్ప్ డెస్క్, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ద్వారా ఎన్నికల సిబ్బంది విధులను పర్య వేక్షించారు. కమాండ్ కంట్రోల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, షిఫ్టుల వారీగా 24 గంటలు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలి యజేయాలన్నారు.

**చొప్పదండి నామినేషన్ కేంద్రాల పరిశీలన...**

చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా చొప్పదండి మున్సిపల్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేం ద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరి శీలించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది అభ్య ర్థుల సందేహాలను నివృత్తి చేయాలని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు స్పష్టంగా వివరించాలని తెలిపారు. చొ ప్పదండి వార్డు స్థానాలకు అప్పటివరకు దాఖలైన నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు నామినేషన్ పత్రా లను పరిశీలించారు. దాఖలైన నామి నేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలన్నా రు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభు త్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ.. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట చొప్పదండి మున్సిపల్ కమిషనర్ మనోహర్ తదితరులు ఉన్నారు.

## విద్యా ప్రమాణాల పెరుగుదలకు సమిష్టి కృషి అవసరం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి, జనవరి 29 (వుదయం) :






పాఠశాలల్లో స్టెమ్ విద్యా ప్రమాణాల పె రుగుదలకు సమిష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో సీమెన్స్, ప్రథం సంస్థ ఆధ్వర్యంలో సైన్స్, ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్స్‌తో పాఠశాల విద్యలో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ నాణ్య మైన విద్య అభివృద్ధి చేయడమే లక్ష్యం గా నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత దేశ జాతీయ విద్యా విధానం, జాతీయ పాఠ్యక్రమ రూపకల్పనకు అనుగుణం గా రూపొందించిన ఆధునిక అభ్యాస వనరులను పాఠశాలల్లో వినియోగిం చడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాల చేంజ్ పెంపొందించొచ్చని అన్నారు. ఈ స్టెమ్ అభ్యాస వనరులను సీమెన్స్ ఇండియా, సీమెన్స్ స్టిఫ్టుంగ్, ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా రూపొందించాయని, ఉపాధ్యాయులు వీటిని తరగతులలో విస్తృతంగా ఉప యోగించి విద్యార్థులకు అందించా లని ఆయన సూచించారు. పాఠశాల స్థాయిలోనే బలమైన విద్యా పునాదులు నిర్మించడమే భవిష్యత్తులో విద్యార్థుల ను సాంకేతిక, పరిశోధనా, ఇంజినీరిం గ్ రంగాలలో రాణించేలా చేస్తుందని పేర్కొన్నారు. ఈ దిశగా ఉపాధ్యాయు లు, విద్యాశాఖ అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమం తెలంగాణ రైజింగ్ విజన్‌కు అనుగుణంగా రాష్ట్రాన్ని జ్ఞాన సమాజంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని, అదే విధంగా వికసిత భారత్ లక్ష్య సాధనకు కూడా ఇది తోడ్పడుతుందని ఆయన స్ప ష్టంచేశారు. విద్యార్థుల అభ్యసనా ప్రమాణాలను పెంపొందించేందుకు అందరూ కలసి ముందుకు సాగాలని కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చా రు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టట్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, సీమెన్స్ ప్రాజెక్టు మేనేజర్ శివ కుమార్, ప్రతం రాష్ట్ర కో ఆర్డినేట ర్ సుధాకర్, ప్రాజెక్టు లీడ్ జగదీప్, సయాలి, చిన్మయి, ప్రోగ్రాం కో ఆర్డినే టర్ సచిన్ తూటే, రుచిక తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల చర్యలపై భక్తులు హర్షం



మేడారం, జనవరి 29 (వుదయం) : గతంలో మేడారం జాతర సమయంలో వాహనాల రద్దీ కారణంగా ఎంతో కొంత సమయం వాహనాలు రోడ్లపై నిలిచి పోయాయి. అయితే ప్రస్తుత మేడారం జాతరలో పోలీసులు తీసు కున్న ముందస్తు చర్యలతో ట్రాఫిక్ జామ్ సమస్యకు చెక్ పెట్టారు. ప్రదానం ట్రాఫిక్ ఇంచార్జ్‌గా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ నిరంతరం మేడారం వెళ్ళే మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణకై నియమించిన పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరుపై క్షేత్ర స్థాయిలో సమీక్షా చేస్తూ నిరంతరం పోలీసును అప్రమత్తం చేస్తున్నామని పోలీసు అధికారులు తెలిపారు. పోలీసులు తీసుకుంటున్న చర్యలపై భక్తులు, సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 31న గద్దర్ జయంతి ఉత్సవాలు

- సిద్దిపేటలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

సిద్దిపేట, జనవరి 29 (వుదయం):



31న గద్దర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని, తెలంగాణ సమాజం పెద్ద ఎత్తున పాల్గొని ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు కోరారు. ప్రజాయుద్ధ నౌక, ప్రజా సాంస్కృతిక సారధి గద్దర్ 78వ జయంతి వాల్ పోస్టర్‌ను గురువారం సిద్దిపేటలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో వివిధ ఉద్యోగ, ఉపా ధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణ కమిటీ చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ.. కోట్లాది శ్రామిక, ఉత్ప త్తి, సేవా కులాల గొంతుకగా నిలిచిన గద్దర్ జయంతి కార్యక్రమానికి అభి మానులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంఘాల జేఏసీ చైర్మన్ బత్తుల చంద్రం మాట్లాడుతూ.. ప్రజలే గద్దరన్నకు నిజమైన వారసులని, ఆయన ఆశయ సాధన కోసం అందరూ కలిసి నడవాలని కోరారు. డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల శంకర్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల విముక్తి కోసం గద్దరన్న తన జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్ర మంలో పలువురు ప్రముఖులు మరియు ప్రజా సంఘాల నాయకులు గొట్టిపర్తి పాపయ్య (తెలంగాణ జేఏసీ సిద్దిపేట జిల్లా చైర్మన్) అస లక్ష్మణ్, గద్దరన్న విగ్రహ నిర్మాణ కమిటీ కోచైర్మన్) గాడి పల్లి తిరుపతిరెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర అసో సియేట్ ప్రెసిడెంట్) కే.రంగాచారి (జర్న లిస్ట్, మరసం నాయకులు), కోమాండ్ల విక్రమ్ రెడ్డి (టీఎస్జీఓ జిల్లా ప్రధాన కార్యదర్శి),కంకటి నవీన్‌గౌడ్ (బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు), ఆకుల ప్రశాంత్ (వీరశైవలింగబలిజ సమాజం అధ్యక్షుడు), బెల్లె రాములు, నరేందర్ కొత్వాల్, బోయ రాములు, మాజీ సర్పంచ్ బాబు, మురళి కృష్ణ తదితరులున్నారు.

## ఎన్నికల నిర్వహణపై అభ్యంతరాలు



జయశంకర్ భూపాలపల్లి జనవరి 29(వుదయం ప్రతినిధి): నేటి నుండి మున్సిపల్ ఎన్నికల నిర్వ హణపై అభ్యంతరాలు ఉన్నట్లయితే ఫి ర్యాదులు స్వీకరిస్తున్నట్లు జిల్లా ఎన్నికల కార్యాలయం నుండి గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు మున్సిపల్ ఎన్నికలకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన ఫణీంద్ర రెడ్డి శుక్రవారం నుండి జెన్కో లోని గోదావరి విశ్రాంతి భవనంలో ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎవరికైనా ఫిర్యాదులు లేదా అభ్యంతరా లు ఉన్నట్లయితే, సంబంధిత వ్యక్తులు నేరుగా కానీ లేదా 9949992992 ఫోన్ ద్వారా కాని ఫిర్యాదులను తెలియ చేయాలని ఆయన సూచించారు.ము న్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## మంథని మున్సిపల్ ఎన్నికలు: రెండో రోజు 56 నామినేషన్లు దాఖలు

- కాంగ్రెస్ నుంచి అత్యధికంగా 28 మంది బరిలోకి..
- నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు పద్మజ రాణి
- నేటితో ముగియనున్న నామినేషన్ల గడువు

మంథని, జనవరి 29 వుదయం ప్రతినిధి



మంథని మున్సిపాలిటీకి జరగను న్న సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండో రోజు నామినేషన్లు భారీగా దాఖలయ్యాయి. 13 వార్డుల కు గాను గురువారం ఒక్కరోజే వివిధ పార్టీల నుండి మొత్తం 56 నామినేష న్లు అందినట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి తెలిపారు.పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు: రెండో రోజు దాఖలైన నామినేషన్లలో రాజకీయ పార్టీల జోరు స్పష్టంగా కని పించింది:

* కాంగ్రెస్ పార్టీ: 28 నామినేషన్లు
* బీఆర్ఎస్ పార్టీ: 18 నామినేషన్లు
* బీజేపీ: 06 నామినేషన్లు
* స్వతంత్ర అభ్యర్థులు: 04 నామి నేషన్లు

ఏర్పాట్ల పరిశీలన మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నా మినేషన్ కేంద్రాలను, ఎన్నికల ఏర్పా ట్లను జాయింట్ డైరెక్టర్ మరియు ఎన్నికల పరిశీలన అధికారి పద్మజ రాణి స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె రిటర్నింగ్ అధికా రులకు, కమిషనర్‌కు పలు సూచనలు చేశారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణం గా పరిశీలించాలని, అభ్యర్థులు అన్ని నిబంధనలు పాటించేలా చూడాలని ఆదేశించారు.అభ్యర్థులకు కమిషన ర్ సూచనలుమున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. శుక్రవా రం మధ్యాహ్నం వరకు మాత్రమే నామి నేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాల్లో ని ప్రతి కాలమ్‌ను పూర్తి చేయాలని, అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రా లను జత చేయాలని సూచించారు. ముఖ్యంగా అభ్యర్థులు, వారిని ప్రతి పాదించేవారు, బలపరిచేవారు తమ పేరిట ఉన్న మున్సిపల్ పన్నులు, నల్లా బిల్లులు పెండింగ్‌లో లేకుండా చెల్లించి ఉండాలని స్పష్టం చేశారు.తొలిరోజు తో పోలిస్తే రెండో రోజు నామినేషన్ల సంఖ్య భారీగా పెరగడంతో మంథని పట్టణంలో ఎన్నికల వాతావరణం ము మ్మరమైంది. చివరి రోజైన శుక్రవారం మరిన్ని నామినేషన్లు వచ్చే అవకాశం కనిపిస్తోంది.

## మత సామరస్యాన్ని చాటిన వార్డు సభ్యుడు ఇమ్రాన్





- భక్తులకు అల్పాహారం, పండ్లు పంపిణీ

జయశంకర్ భూపాలపల్లి, జనవరి 29(వుదయం): కాళేశ్వరం జాతీయ రహదారి పక్కన ఉన్న సమ్మక్క సారక్క గద్దెల వద్ద గురువారం పండుగ వాతావరణంతో భక్తితో మాత్రమే కాదు భావోద్వేగాల తో నిండిపోయింది. ఆదివాసీ ప్రజల ఆత్మగౌరవానికి, ఆరాధనకు ప్రతీకలైన సమ్మక్క సారక్క దేవతల వద్ద పూజలు నిర్వహిస్తున్న సమయంలో అక్కడికి దర్శనానికి వచ్చిన భక్తులకు కాళేశ్వరం 9వ. వార్డు సభ్యుడు సయ్యద్ ఇమ్రాన్ కా ళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవెళ్లి మమత నాగరాజు, బ్రాహ్మణ సంఘం అధ్యక్షు డు రామగుండం రాజేందర్ ప్రసాద్ తో కలిసి అల్పాహారం, స్వీట్స్, అరటి పండ్లు అందజేశారు.ఈ సందర్భంగా సమ్మక్క సారక్క తల్లుల ఆశీస్సులతో కాళేశ్వరం ప్రజల జీవనంలో వెలుగులు నిండాలని, దర్శనానికి వచ్చిన ఆకాంక్షించారు. కార్యక్రమంలో, నాయకపోడ్ సంఘం సభ్యులు పెద్ది అజయ్, పొలం రాజశేఖ ర్, మాజీ వార్డు సభ్యురాలు మంగ లక్ష్మి మేఘన పాల్గొన్నారు

# ధర్మపురిలో నామినేషన్ల వెల్లువ

- ఒక్కరోజే 50 దాఖలు...
- 47 మంది బరిలో....

ధర్మపురి జనవరి 29 (వుదయం ప్రతినిధి):

ధర్మపురి మున్సిపల్ ఎన్నికల వేడి పె రుగుతోంది.గురువారం నామినే షన్ల దాఖలుకు రెండవ రోజు కావడం తో అభ్యర్థులు భారీగా తరలి వచ్చారు. ఒక్కరోజే మొత్తం 50 నామినేషన్లు దాఖ లుకాగా, 47 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు.బీజేపీ నుంచి 28న 10, 29న 8 నామినేషన్లు దాఖలయ్యా యి.బీఆర్ఎ స్ నుంచి 28న 4, 29న 11 నామినేష న్లు సమర్పిం చారు.ఐఎన్‌సీ నుంచి 28న 2, 29న 17 నామినేషన్లు దాఖల య్యాయి.స్వతంత్ర అభ్యర్థులు 28న 2, 29న 4 నామినే షన్లు సమర్పించారు.వార్డు 1 నుంచి అయ్యోరి వేణుగోపాల్,నారవేని మూర్తి, పెరుమాండ్ల ఎల్లాగౌడ్.వార్డు 2 నుంచి గాజు లక్ష్మీ సుజాత,పురాణపు. కిరణ్మ యి.వార్డు 3 నుంచి పురాణపు కిరణ్మ యి , ఇం దా ర పు రా మ య్య , వొ జ్జా ల నరేందర్.వార్డు 4 నుంచి కొత్తకొండ రాజు,బాకీ చంద్రశేఖర్, కొమురెల్లి పవన్ కుమార్.వార్డు 5 నుంచి వేముల నాగలక్ష్మి.వార్డు 6 నుంచి సామ శివాని, మడుసుల ప్రశాంత్, మామిడి శివసాయి, బత్తిని నరేష్ (ఐఎన్‌సీ).వార్డు 7 నుంచి వంకుడోతు విజయ్ బాబు, గుర్రాల సుధాకర్.వార్డు 8 నుంచి దొనకొండ లత, అనంతుల విజయల క్ష్మి, బత్తిని వీణ, బొల్లారపు భూలక్ష్మి. వార్డు 9 నుంచి వీరవేని నాగలక్ష్మి, జెట్టి వినయ లక్ష్మి.వార్డు 10 నుంచి సంగి ఆనంద్, మామిడి వినోద్ కుమార్.వార్డు 11 నుంచి ఎల్లాల వెన్నెల శ్రీకాంత్ రెడ్డి. వార్డు 12 నుంచి అనూష.తిరుమం దాస్, చుక్క సంధ్య.వార్డు 13 నుంచి సోంశెట్టి శివసాయి,చిపిరిశెట్టి రాజేష్. వార్డు 14 నుంచి పిల్లి జ్యోతి,సంగి రేఖ,వేముల రజిత, దూరిశెట్టి హారిక. వార్డు 15 నుంచి వొజ్జాల లక్ష్మణ్, ముత్తినేని లక్ష్మణ్, సునీల్ కుమార్ వడ్లూరి.నామినేష న్ల ప్రక్రియతో ధర్మపురి లో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. అభ్యర్థుల బలాబలాలు,ప్రచార వ్యూహా లపై ఉత్కంఠ నెలకొంది.



# ఆర్టీసీ కార్మికులకు అండగా 'పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్'

- మేడారం విధులకు వచ్చిన ఉద్యోగులకు 'ముక్తి ఆశ్రమం'లో ఉచిత బస
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రత్యేక చొరవ
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ సిబ్బంది




**మంథని, జనవరి 29 (వుదయం):** మేడారం మహాజాతర సందర్భంగా లక్షలాది మంది భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు రాత్రింబవళ్లు సేవలందిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు మంథనిలోని పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రత్యేక చొరవతో, ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన 'ముక్తి ఆశ్రమం' (విశ్రాంతి భవనం) ప్రస్తుతం వివిధ జిల్లాల నుంచి వచ్చిన వందలాది మంది ఆర్టీసీ సిబ్బందికి సౌకర్యవంతమైన ఆశ్రయంగా మారింది.

**విశ్రాంతి భవనంలో సకల వసతులు...**

గత సోమవారం నుంచి మంథని బస్టాండ్ మీదుగా మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు నడుస్తున్న నేపథ్యంలో, వివిధ డిపోలకు చెందిన డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, సూపర్‌వైజర్లు విధుల మధ్య విరామ సమయంలో సేద తీరేందుకు ఈ విశ్రాంతి భవనాన్ని వినియోగించుకుంటున్నారు. మంథని డిపో సమీపంలోనే ఉన్న ముక్తి ఆశ్రమంలో తాగునీరు, విశ్రాంతి గదులు, నిద్రకు తగిన వసతులు అందుబాటులో ఉండటంతో సిబ్బందికి ఎంతో ఉపశమనం కలిగిస్తోంది. గత జాతరల సమయంలోనూ కార్మికులకు అండగా నిలిచిన పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్, ఈసారి కూడా అదే సేవా భావాన్ని కొనసాగించడం విశేషం.

**సేవా దృక్పథానికి నిలువెత్తు ఉదాహరణ...**

ప్రజల రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషించే ఆర్టీసీ కార్మికుల కష్టాలను గుర్తించి వారికి అండగా నిలవడం పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవా దృక్పథానికి నిలువెత్తు నిదర్శనమని స్థానికులు కొనియాడారు. మేడారం వంటి భారీ జాతర సమయంలో ఈ విశ్రాంతి భవనం వందలాది మంది సిబ్బందికి వసతి సమస్యలను తీర్చుతూ, సేవా భావానికి ప్రతీకగా నిలుస్తోందని వారు అభిప్రాయపడ్డారు.



**ఆందోళన వీడి.. హాయిగా సేదతీరుతూ..**

"మంథని వంటి చిన్న పట్టణంలో వారం రోజుల పాటు విధులకు వచ్చినప్పుడు బస దొరుకుతుందో లేదోనని ఆందోళన మొదట్లో ఉండేది. కానీ పుట్ట మధూకర్ చొరవతో ముక్తి ఆశ్రమంలో అన్ని సౌకర్యాలు లభించాయి. ఇక్కడ విశ్రాంతి తీసుకుంటుంటే మా సొంత ఇంట్లో ఉన్నట్టే అనిపిస్తోంది. అలసట లేకుండా ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఇది మాకు ఎంతో దోహదపడుతోంది," అని పలువురు ఆర్టీసీ ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేశారు.



# చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలి

- కలెక్టర్ పమేలా సత్పతి
- బాలసదనం నుంచి బాలికను దత్తత తీసుకున్న దంపతులు

**కరీంనగర్, జనవరి 29 (వుదయం):** కరీంనగర్ బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న ఏడు సంవత్సరాల బాలికను హైదరాబాద్‌కు చెందిన దంపతులు దత్తత తీసుకున్నారు. అలాగే కరీంనగర్ అర్బన్ పరిధిలోని గోపాల్ పూర్‌కు చెందిన పిల్లలు లేని దంపతులు వారి సమీప బంధువుల నుంచి 13 సంవత్సరాల బాబును దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా ఈ దత్తత కార్యక్రమం కలెక్టరేట్‌లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలన్నారు. రక్త సంబంధీకుల నుంచి దత్తత తీసుకోవాలనుకునే వారు, బాల సదనాల నుంచి దత్తత కోరుకునేవారు జిల్లా పరిషత్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దుర్ధాన పర్వీన్, సిడబ్ల్యూసి మెంబర్లు కళింగ శేఖర్, విజయ్ కుమార్, ఎల్.పి.ఓ రాజు, మిషన్ వాత్సల్య సిబ్బంది తిరుపతి, సాధినేని రమేష్, కవిత, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి, జనవరి 29 (వుదయం):** భూపాలపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న రెండో రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేసిన తీరు, భద్రతా చర్యలు, నామినేషన్ల స్వీకరణ విధానాన్ని ఆయన నేరుగా పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. నామినేషన్లు దాఖలు చేయుటలో సలహాలు, సూచనలు కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు జనవరి 30వ తేదీ చివరి రోజు కావడంతో నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి ఎన్నికల సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో అదనపు సిబ్బందిని నియమించి, క్యూలైన్లు సక్రమంగా నిర్వహించాలని, చట్టబద్ధమైన విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. నామినేషన్లు వివరాలు రిజిష్టర్‌లో నమోదు చేయాలని, సమయం నమోదు చేయాలని ఆదేశించారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని, పోలీస్ శాఖతో సమన్వయం పెంచి శాంతి భద్రతలు పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కన్నుల పండువగా మత్స్యగిరీంద్రస్వామి కల్యాణం

**పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే**
**కల్యాణ మహోత్సవానికి తరలివచ్చిన వేలాది మంది భక్తులు**

**కరీంనగర్, జనవరి 29 (వుదయం):** శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో మత్స్యగిరీంద్ర స్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి కల్యాణ మహోత్సవానికి గురువారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి మంగళ శాసనాలు, ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో ఆరోగ్యకరమైన జీవనం గడపాలని, సంపదలతో, ప్రజలే కాకుండా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆ స్వామి వారిని వేసుకున్నట్టు తెలిపారు. ఈ మహోత్సవానికి ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దడమే కాకుండా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించిన పాలకవర్గాన్ని ఆయన అభినందించారు. మహోత్సవంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కోరం రాజిరెడ్డి, పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాసగౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్యగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, టెంపుల్ మాజీ చైర్మన్ ఉప్పు గళ్ల మల్లారెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువ ఓటర్ల చేతిలోనే దేశ భవిష్యత్తు

- కాజీపేట ట్రాఫిక్ సీఐ పిట్టల వెంకన్న
- ఘనంగా యువ ఓటర్ల అవగాహన సదస్సు, ర్యాలీ






**కాజీపేట, జనవరి 29 (వుదయం):** ఓటు ద్వారా మంచి పాలకులను ఎన్నుకోని, దేశ భవిష్యత్తు నిర్ణయించేది యువ ఓటర్లేనని కాజీపేట ట్రాఫిక్ సీఐ పిట్టల వెంకన్న అన్నారు. ఫాతిమా నగర్‌లోని సెయింట్ ఆన్స్ నర్సింగ్ కళాశాలలో గురువారం మేరా యువభారత్ డిపార్ట్‌మెంట్, యువజన వ్యవహారాల శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో యువ ఓటర్లకు ఓటు వినియోగం పై అవగాహన, ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సింగ్ కాలేజ్ సుపిరియర్ ఆఫీసర్ జ్యోతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన వెంకన్న మాట్లాడుతూయువ ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అదేవిధంగా హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, సరైన అర్హత పత్రాలు లేకుండా, మద్యపానం సేవించి వాహనాన్ని నడపడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడటం నేరమని, తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కొత్త ఓటరుగా నమోదు చేసుకున్న ఐదుగురు యువ ఓటర్లను సన్మానించి, అభినందించారు. కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రామ్ కుమార్‌రెడ్డి, మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, దేశ భవితవ్యం యువత చేతిలోనే ఉందని, యువకులు ఈ దేశ పురోగతిలో భాగస్వాములు కావాలని సూచించారు. కాళోజి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రామ్ కుమార్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ పిట్టల వెంకన్న, మీరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఫాతిమా నగర్ కూడలి వద్దకు చేరుకొని ఓటర్లకు ఓటు ప్రాధాన్యంపై అవగాహన కల్పిస్తూ అంతా కలిసి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కళ్యాణి, లా గ్రాడ్యుయేట్ రణధీర్, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎన్నికల ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నంబర్లు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

**రంగారెడ్డి, జనవరి 29 (వుదయం):** ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. జిల్లా ప్రజలు మున్సిపల్ ఎన్నికలు 2026కు సంబంధించి ఫిర్యాదులకై ఈ టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేశామని, ఎన్నికలకు సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, ఈ కంట్రోల్ రూమ్ లో (24) గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఫిర్యాదులను రికార్డ్ చేస్తూ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఆమన్ గల్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9032305567, చేవెళ్ళ కంట్రోల్ రూమ్ నెంబర్ 9493321468, ఇబ్రహీంపట్నం కంట్రోల్ రూమ్ నెంబర్ 9032123653, మొయినాబాద్ కంట్రోల్ రూమ్ నెంబర్ 7661097839, షాద్ నగర్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9182403236, శంకర్ పల్లి కంట్రోల్ రూమ్ నెంబర్ 7386755646లలో సంప్రదించాలని సూచించారు.

# నామినేషన్ల కేంద్రాలను పరిశీలించిన అబ్జర్వర్



**వర్ధన్నపేట, జనవరి 29 (వుదయం):** మున్సిపల్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి కిల్లు శివకుమార్ నాయుడు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గురువారం పరిశీలించారు. జిల్లాలోని వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల కేంద్రాలను సందర్శించి, నామినేషన్ల స్వీకరణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియను నిశిత పరిశీలన చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు. టీ పోల్ యాప్‌లో ఎన్నికల రిపోర్టులు అప్లోడ్ చేస్తున్న వైనాన్ని పరిశీలించారు. అబ్జర్వర్ వెంట మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, తహశీల్దార్ విజయ్, నోడల్ ఆఫీసర్ నరసింహమూర్తి, స్థానిక అధికారులు తదితరులు ఉన్నారు.

# కేసీఆర్‌ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండమే



- బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరిక

**కోదాడ, జనవరి 29 (వుదయం):** సిట్ నోటీసుల పేరుతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేస్తే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరించారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులను ఖండిస్తూ గురువారం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, అధికార దుర్వినియోగానికి దారి తీస్తోందని విమర్శించారు.

# 9381082501లో సంప్రదించండి



- మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదులకు ప్రత్యేక నెంబర్
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 29 (వుదయం):** మున్సిపల్ ఎన్నికలు 2026ను పారదర్శకంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన మీడియా సెల్ సమాచారం ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు ఎంసిఎంసి అంశాలు ఇతర ఎన్నికల ఫిర్యాదులపై ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9381082501ను సంప్రదించవచ్చని ఆయన సూచించారు. ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉండి అందిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేసి సంబంధిత అధికారుల ద్వారా తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిబంధనల మేరకు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ వెల్లడించారు.

# ఎన్నికల పరిశీలకుడిగా శివ కుమార్

**హనుమకొండ, జనవరి 29 (వుదయం):** హనుమకొండ జిల్లాలోని పరకాల పుర పాలక ఎన్నికల సాధారణ పరిశీలకులుగా సీనియర్ ఐఏఎస్ అధికారి శివకుమార్ నాయుడును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌కు వచ్చిన ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడుకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందించి ఆహ్వానించారు. కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా



కలెక్టర్ స్నేహ శబరీష్‌తో జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు సమావేశమయ్యారు. పరకాల పురపాలక సంస్థకు సంబంధించిన అంశాలను గురించి ఈ సందర్భంగా చర్చించారు.

# ఫ్లయింగ్ స్క్వాడ్‌లు అప్రమత్తంగా ఉండాలి




- అధికారులు విధులు సక్రమంగా నిర్వర్తించాలి
- 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి సత్యప్రసాద్

**జగిత్యాల, జనవరి 29 (వుదయం):** జిల్లా స్థాయి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్ర స్థాయిలో మద్యం లావాదేవీలు, ఇతర ఉచిత పంపిణీల తీరుపై సూక్ష్మ స్థాయిలో నిఘా పెట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. ఎన్నికల విధులకు సంబంధించి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం ఫ్లయింగ్ స్కాడ్ ఎస్ఎస్టీఎఫ్ ఎస్టీ జోనల్ అధికారులు, అసిస్టెంట్ ఎక్స్‌పెండేచర్ అబ్సర్వర్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నికల నియమావళి ప్రకారం గ్రామ ప్రజలు 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉన్నదని 50 వేలకు పైబడి ఉన్న నగదుకు సంబంధిత పత్రాలు చూపించాల్సి ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్‌లో 24/7 పని చేసే కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉందని అలాగే ఎలాంటి సమస్యలు ఎదురైనా కంట్రోల్ రూమ్ నెంబర్ 9666234383 ను సంప్రదించాలని సూచించారు. అధికారులు సమన్వయంతో తమకు అప్పగించిన ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో తమకు అప్పగించిన ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. అనంతరం లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి రాజాగౌడ్ ఎక్స్‌పెండేచర్ అబ్జర్వర్ డి.శ్రీనివాస్ లు మాట్లాడుతూ జోనల్ అధికారులకు ఎఫ్ ఎస్ టి ఎస్ ఎస్ ఎస్ టి అసిస్టెంట్ ఎక్స్‌పెండేచర్ అబ్జర్వర్స్‌లకు క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే అంశాల పైన పలు సూచనలు చేశారు. అవగాహన కార్యక్రమంలో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ డి శ్రీనివాస్ జిల్లా నోడల్ అధికారులు మనోజ్ కుమార్ వి భాస్కర్ పి నరేష్ రవి కుమార్ శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# నిబంధనల మేరకే ఎన్నికల నిర్వహణ

- నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన వ్యయ పరిశీలకులు
- అభ్యర్థులు వ్యయ పరిమితి మించకూడదు
- ఎన్నికల వ్యయ పరిశీలకుడు డి.శ్రీనివాస్



**ధర్మపురి, జనవరి 29 (వుదయం):** రాష్ట్రంలో జరుగుతున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు డి.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ధర్మపురి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. అక్కడ జరుగు తున్న నామినేషన్ల స్వీకరణ తీరును, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. రిటర్నింగ్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలతో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను నిశితంగా తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి అధికారి నిష్పక్షపాతంగా, పారదర్శకతతో పని చేయాలని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నిర్దేశించిన వ్యయ పరిమితికి లోబడే ఖర్చు చేయాలని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎన్నికల ఖర్చుల కోసం అభ్యర్థులు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాను ప్రారంభించాలి. ప్రతి పైసా ఖర్చుకు సంబంధించి సరైన బిల్లులను సమర్పించాలి. పార్టీ పరంగా జరిగే వ్యయం, అభ్యర్థి వ్యక్తిగత వ్యయాలను వేర్వేరుగా నమోదు చేయాలని సహాయ వ్యయ పరిశీలకులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే 'ఎర్రజెండా'ను గెలిపించండి

- కాముని గోపాలస్వామి



**గజ్వేల్, జనవరి 29 (వుదయం ప్రతినిధి):** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల బరిలో 12వ వార్డు సిపిఎం పార్టీ అభ్యర్థిగా బండ్ల స్వామి గురువారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించే బండ్ల స్వామిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నామినేషన్ వేయడానికి ముందు బండ్ల స్వామి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలోని పెద్దలను కలిసి మద్దతు కోరారు. ముంపు బాధితుల పక్షాన పోరాటం: ముంపు గ్రామాల సమస్యలపై పోరాడిన చరిత్ర ఒక్క ఎర్రజెండాకే ఉందని గోపాలస్వామి గుర్తుచేశారు. తమ్మినేని వీరభద్రం నాయకత్వంలో అనేక పోరాటాలు సాగాయని పేర్కొన్నారు. ముంపు బాధితులకు నేటికీ పూర్తిస్థాయి ప్యాకేజీలు అందలేదు. ఇళ్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఒంటరి వృద్ధులు, యువకులకు రావలసిన ప్యాకేజీలు అందలేదు. గజ్వేల్‌కు వచ్చి ఏళ్లు గడుస్తున్నా, కనీసం స్మశాన వాటిక సౌకర్యం కూడా లేకపోవడం శోచనీయం. ముంపు బాధితుల కష్టాల్లో తోడుండేది సిపిఎం పార్టీ మాత్రమే. కావున 12వ వార్డు ప్రజలు సుత్తి కొడవలి చుక్క గుర్తుపై ఓటు వేసి బండ్ల స్వామిని గెలిపించాలి. అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య, మండల కార్యదర్శి రంగారెడ్డి, నాయకులు స్వామి, నాగరాజు, మల్లేష్, క్రాంతి, రవి, రాజులు, శ్రీనివాస్, ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ నిజమైన బలం ఉద్యోగులే




**నైపుణ్య వృద్ధి రైల్వే అభివృద్ధి కీలకం**
**దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ**
**ఘనంగా 70వ రైల్వే వారోత్సవాలు**

**హైదరాబాద్, జనవరి 29 (వుదయం బ్యూరో):** భారత రైల్వేలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిరంతరం అభివృద్ధి వైపు కృషి చేస్తోందని భద్రతపై ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నాయని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పునరుద్ఘాటించారు. దక్షిణ మధ్య రైల్వే గురువారం సికింద్రాబాద్‌లోని న్యూ బోయిగూడలో ఉన్న రైల్ కళారంగ్‌లో 70వ రైల్వే వారోత్సవాలను ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమానికి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా హాజరై, డివిజన్లు విభాగాలకు జోనల్ సామర్థ్య షీల్డ్‌లను, అలాగే అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత విశిష్ట రైల్ సేవా పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అవార్డు గ్రహీతలను అభినందించి, 2024 సంవత్సరంలో వారు అందించిన అత్యుత్తమ సేవలను ప్రశంసించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంస్థ నిజమైన బలం ఉద్యోగులే అని పేర్కొంటూ, జోన్ తన సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఆశిష్ మెహ్రోత్రా, డిప్యూటీ జనరల్ మేనేజర్(జి) ఉదయనాథ్ కోట్లా, డివిజనల్ రైల్వేమేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేసే వారిపై కఠిన చర్యలు అవసరం: జగ్గారెడ్డి

**సంగారెడ్డి, వుదయం**




అమ్మాయిలను, మహిళలను లక్ష్యంగా చేసుకుని బ్లాక్ మెయిల్ చేసే నేరగాళ్లకు పోలీసులంటే భయం కలిగేలా చర్యలు ఉండాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. మహిళల భయాలను ఆసరాగా చేసుకుని కొందరు ఆకతాయిలు ట్రాప్ చేసి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరహా నేరాలపై మహిళలకు పోలీసులు అండగా నిలవాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు అభినందనీయమని తెలిపారు.ఇంటిదగ్గరే ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధానంపై సీఐడీ అధికారి చారు సిన్హా చేసిన ప్రకటన మహిళలకు, ఆడపిల్లల తల్లిదండ్రులకు ఒక రక్షణ ఆయుధంగా మారుతుందని పేర్కొన్నారు. డీజీపీ శివధర్ రెడ్డి, సీపీ సజ్జనర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు.ఆడపిల్లలతో ఫోటోలు తీసుకుని, వాటిని ఆధారంగా చేసుకుని బ్లాక్ మెయిల్ చేసే ఘటనలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా కేసుల్లో బాధితుల వివరాలను గోప్యంగా ఉంచాల్సిన బాధ్యత పూర్తిగా పోలీసులదేనని స్పష్టం చేశారు.బాధితుల సమాచారం బహిర్గతం చేస్తే వారి ప్రైవసీకి తీవ్ర భంగం కలుగుతుందని, అది జీవితాలను బలి తీసుకునే పరిస్థితులకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు. అందుకే సెక్స్ సంబంధిత, వ్యక్తిగత వ్యవహారాలపై ప్రింట్, ఎలక్ట్రానిక్, యూట్యూబ్, సోషల్ మీడియా సంస్థలు కథనాలు ప్రచురించవద్దని విజ్ఞప్తి చేశారు.క్రైమ్ రిపోర్టర్లకు సమాచారం లభిస్తే దానిని పోలీసులకు మాత్రమే తెలియజేయాలని, మీడియా ట్రయల్ చేయకూడదని సూచించారు. నాయకులు, అధికారులు వ్యక్తిగత సంబంధాలపై వార్తలు వేయడం మంచి పద్ధతి కాదని వ్యాఖ్యానించారు.సైకో స్వభావం కలిగి బ్లాక్ మెయిల్ చేసే వ్యక్తులపై చట్టాలు ఉన్నాయని, న్యాయస్థానాలు ఉన్నాయని తెలిపారు. రాజ్యాంగ పరంగా ఎన్‌కౌంటర్లను సమర్థించలేమని, అయితే వ్యక్తిగతంగా కొన్నిసార్లు అలాంటి భయం నేరగాళ్లలో ఉండాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఫోన్లు కమ్యూనికేషన్ కోసం వచ్చినప్పటికీ, కొందరు వాటిని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. మోసపోయిన అమ్మాయికి సమస్య కాకుండా భరోసా కలిగించేలా పోలీసు చర్యలు ఉండాలని, రహస్య ఆపరేషన్లు చేయొచ్చుగానీ అవి బయటకు రావద్దని సూచించారు. క్రిమినల్ ట్రాప్ చేసి అమ్మాయి కుటుంబాన్ని బ్లాక్ మెయిల్ చేస్తే, అటువంటి వారిపై సీపీ సజ్జనర్ తీసుకునే చర్యలే సరైనవని ఇది తన వ్యక్తిగతఅభిప్రాయమని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. నేరం చేయాలన్న ఆలోచన వచ్చినప్పుడే భయం కలిగే విధంగా పోలీసు వ్యవస్థ పనిచేయాలని కోరారు.

# మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ప్రక్రియ పూర్తి..జిల్లా కలెక్టర్

**గద్వాల, వుదయం**




మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సిబ్బందిని మొదటి ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. గురువారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ లో మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి మొదటి ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలోని గద్వాల, అలంపూర్, అయిజ, వడ్డేపల్లి మునిసిపాలిటీల్లో మొత్తం 77 వార్డులకు నిర్వహించనున్న ఎన్నికల కోసం 189 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వీటిలో విధులు నిర్వర్తించడానికి పీఓలు 189, ఏపీఓలు 189, ఓపీఓలు 567 మొత్తం 945 సిబ్బందిని మొదటి ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కో మున్సిపాలిటీకి ఎన్నికల కోసం అవసరమైన పోలింగ్ అధికారులను ర్యాండమైజేషన్ విధానంలో కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ఐసి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎన్నికలను పరదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎన్నికల సిబ్బంది రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్లపల్లి గ్రామంలో పారిశుద్ధ్యం పనులు, త్రాగునీరు సరఫరా పరిశీలించిన ఎంపీడీవో

**ఊర్కొండ న్యూస్, వుదయం**



ఈరోజు ముచ్చర్లపల్లి గ్రామాన్ని సందర్శించడం జరిగింది. గ్రామంలో పారిశుద్ధ్యం పనులు, త్రాగునీరు సరఫరా విషయంలో ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా వివరాలు సేకరించి, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకొనుటకు వినీత, సర్పంచ్ తెలియజేయడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని కూడా పర్యవేక్షించాలని, పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి సంబంధిత ఉపాధ్యాయులకు తగు సూచనలు చేయుటకు తెలియజేయడం జరిగింది. అనంతరం గ్రామ నర్సరీని సందర్శించి లక్ష్యానికి అనుగుణంగా బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి అయినందున ప్రజోపయోగకరమైన నర్సరీలో పెంచుటకు నాణ్యమైన విత్తనాలు తెప్పించి నాటుటకు కూడా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ లకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్శనలో గ్రామ సర్పంచ్ వినీత , శ్రీ మాదు సాయికిరణ్ రెడ్డి, ఉప సర్పంచ్, బాలస్వామీ, పంచాయతీ కార్యదర్శి, శ్రీ మల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పాల్గొనడం జరిగింది.

# వైన్ షాప్ ను తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు

**మక్తల్, వుదయం**



మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండలంలోని గురురాఘవేంద్ర వైన్ షాప్ నెంబర్ 73 ను ఎక్సైజ్ అధికారులు గురువారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా షాప్‌లో నిల్వ ఉన్న మొత్తం మద్యం స్టాక్‌ను సవివరంగా పరిశీలించగా ఎటువంటి కల్తీ మద్యం లేదని నిర్ధారించారు. కొంత మంది వ్యక్తులు ఒక కార్టన్ బీరు కొనుగోలు చేసి తీసుకెళ్లిన అనంతరం అందులోని రెండు బీర్ బాటిళ్లలో కల్తీ జరిగిందని ఆరోపిస్తూ సాయంత్రం సమయంలో వైన్షాప్ వద్దకు వచ్చారు. ఈ విషయాన్ని గమనించి ఎస్ఐ శిరీషా ఆధ్వర్యంలో సంబంధిత వైన్ షాప్‌లో ఉన్న మొత్తం స్టాక్‌పై పూర్తిస్థాయి తనిఖీ చేశారు. తనిఖీలలో ఎక్కడా కల్తీ జరిగినట్లు ఎలాంటి ఆధారాలు లేదా ఆనవాళ్లు లభించలేదు అని వారు తెలిపారు. వైన్ షాప్‌లలో కల్తీ మద్యం విక్రయానికి అనుమతి లేదు అని ఒకవేళ కల్తీ మద్యం విక్రయించినట్లు నిర్ధారణ అయినట్లయితే సంబంధిత వైన్ షాప్ లైసెన్స్‌ను రద్దు చేసి నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని వారు ఈ సందర్భంగా వైన్ షాప్ యజమానులకు హెచ్చరించారు.

# బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల మొదటి జాబితాను ప్రకటించిన మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డా.ఆంజనేయులు గౌడ్

**గద్వాల, వుదయం**




జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గద్వాల టౌన్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల మొదటి జాబితాను బి అర్ ఎస్ పార్టి నాయకులు డాక్టర్. ఆంజనేయులు గౌడ్, గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు, మాజి మున్సిపల్ చైర్మెన్ బిఎస్ కేశవ్ అధికారకంగా ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నడుస్తున్న రాజకీయం ఒకటైతే గద్వాలలో నడుస్తున్న రాజకీయం ఒకటి. గద్వాలలో కాంగ్రెస్,బిజెపి ఒకటే. పార్టీ గుర్తులు వేరు అయినప్పటికీ గద్వాల మున్సిపాలిటీలో పోటీచేసే అభ్యర్థుల గూడు కూడ ఒకటే. మూడు, నాలుగు సర్వే రిపోర్ట్ లలో 37 వార్డులు బిఅర్ ఎస్. పార్టీ కైవసం చేసుకుంటున్నామని క్రిష్ణమోహన్ రెడ్డి, భరత సింహా రెడ్డి నిలబెడుతున్న అభ్యర్థుల ఆశలు గల్లంతు అవబోతున్నాయని అన్నారు. వాళ్ళ దగ్గర మూటలుండొచ్చు, ముఠాలు ఉండొచ్చు, మా దగ్గర అలాంటి వాళ్ళు లేరు అని అన్నారు. అందరం ఐక్యంగా ఉండి ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి, కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పుతామని వారు పిలుపునిచ్చారు. గద్వాల మున్సిపాలిటీలోని వార్డ్ ల బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపుకు ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కష్టపడాలని సూచించారు. గద్వాల మున్సిపల్ గద్దపై గులాబీ జెండా ఎగరవేసి, కేసీఆర్ కి, కేటీఆర్ కి బహుమతి ఇవ్వాలని అని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్‌ను ఇంటికి సాగనంపి, కేసీఆర్ ను మళ్లీ సీఎంను చేయడానికి తెలంగాణ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

మొదటి విడత అభ్యర్థుల జాబితా (17వార్డులు) 2వ వార్డు (జనరల్ మహిళ)-కర్నూల్ దివ్య, 5వ వార్డు(జనరల్)-చిన్న సంటెన్న, 8(బీసీ మహిళ)-జయమ్మ, 10(జనరల్ మహిళ) -చాంద్ బీ, 12(జనరల్ మహిళ)-లత, 14(జనరల్)-రాజ్ కుమార్,16(జనరల్ మహిళ)-జీ. శశిరేఖ, 24 (జనరల్)-రియాజ్,27(ఎస్టీ)- విజయలక్ష్మి, 28(జనరల్)-కళావతి, 29(బీసీ జనరల్)-శ్రీనివాస్ రెడ్డి, 30(బీసీ జనరల్)- విజయకుమార్, 31(ఎస్సీ-మహిళ)- ప్రభావతి, 32(జనరల్ మహిళ) రేణుక, 33 (బీసీ మహిళ)-స్వేత, 36 (జనరల్ మహిళ)-సునీత, 37వ వార్డు (బీసీ మహిళ)- మంజులా రాణి కి కేటాయించారు. ఈ కార్యక్రమంలో పటేల్ జనార్ధన్ రెడ్డి, కోటేష్, బీచుపల్లి, యూసఫ్, శ్రీరాములు, ఎండి మాజీజ్, నరసింహులు, రవి, టౌన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సి ఎమ్ ఆర్ ధాన్యాన్ని వెంటనే డెలివరీ చేయాలి..జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల,వుదయం**



సి ఎమ్ ఆర్ ధాన్యాన్ని వెంటనే డెలివరీ అయ్యేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ మిల్లర్లకు ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలో తమ చాంబర్ నందు ఖరీఫ్ 2024-25 మరియు రబీ 2024-25 ధాన్యం డెలివరీ పై పాల్గొన్న 49 రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లింగ్ చేసి సరఫరా చేయాలని మిల్లర్లకు ఆదేశించారు. ఖరీఫ్ 2024-25 ధాన్యం గడువు 16.02.2026 మరియు రబీ 2024-25 ధాన్యం గడువు 28.02.2026 తో ముగియనుంది అని తెలిపారు. మిగతా సన్న బియ్యాన్ని నిర్దేశిత గడువులోపు డెలివరీ చేయాలని సూచించారు. సిఎంఆర్ రైస్ సమయానికి సరఫరా చేయడం ద్వారా పేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందించే ఆహార భద్రతలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉంటుందని ఆయన అన్నారు. సన్న బియ్యాన్ని సమర్థవంతంగా డెలివరీ చేయాలని సూచించారు. ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ స్వామి కుమార్, జిల్లా మేనేజర్ విమల, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తో కలిసి చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల నామినేషన్ దాఖలు

**కల్వకుర్తి, వుదయం**



కల్వకుర్తి మున్సిపాలిటీ 7వ వార్డు చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , రాష్ట్ర పొల్యూషన్ కమిటీ మెంబర్ బాలాజీ సింగ్ తో కలిసి నామినేషన్ దాఖలు చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూపతి రెడ్డి,, రాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

**మహబూబ్ నగర్, వుదయం**




దేవరకద్ర మున్సిపాలిటీలో జరుగుతున్న రెండో రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సాధారణ పరిశీలకులు కాత్యాయని దేవి,ఐ. ఏ.ఎస్. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా చర్యలు, నామినేషన్ల స్వీకరణ విధానాన్ని వారు నేరుగా పరిశీలించారు.నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. నామినేషన్లు దాఖలు చేయుట లో అభ్యర్థులకు హెల్ప్ డెస్క్ ద్వారా సలహాలు, సూచనలు అంద చేయాలని సూచించారు.నామినేషన్ దాఖలుకు కావలసిన డాక్యుమెంట్ లు చెక్ లిస్ట్ ను ప్రదర్శించాలని,అభ్యర్థులకు చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించి నామినేషన్లు దాఖలు చేయాలని అన్నారు.నామినేషన్ల స్వీకరణకు జనవరి 30వ తేది చివరి రోజు కావడంతో నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి ఎన్నికల సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో అదనపు సిబ్బందిని నియమించి, క్యూలైన్లు సక్రమంగా నిర్వహించాలని, అన్నారు. కచ్చితంగా అ నామినేషన్లు వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని, సమయం నమోదు చేయాలని ఆదేశించారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని, పోలీస్ శాఖతో సమన్వయం పెంచి శాంతి భద్రతలు పటిష్ఠంగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భాజపా అభ్యర్థిగా .. నామినేషన్ దాఖలు



**వుదయం, మెదక్:**

మెదక్ మున్సిపల్ 24 వ వార్డు నుండి భాజపా కౌన్సిలర్ అభ్యర్థిగా బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షుడు మందాపురం సతీష్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు.అధికారులకు సంబంధిత ధ్రువపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ..ప్రజలకు అందుబాటులో ఉంటూ,వార్డు అభివృద్ధి కీ కృషి చేస్తానన్నారు.

# మీడియా సెంటర్ ను ప్రారంభించిన అదనపు కలెక్టర్



**మహబూబ్ నగర్, వుదయం**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లోని రూమ్ నెం.120 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ గురువారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు.

# గురుకుల పాఠశాల కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్, వుదయం**



దేవరకద్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలుర) ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎస్ ఎస్ సి విద్యార్థులు ఆత్మవిశ్వాసం తో కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. దేవరకద్ర మండల కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలుర) ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ఎస్ ఎస్ సి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఆందోళన చెందకుండా ఆత్మవిశ్వాసం కష్టపడి చదవాలని, చదువును నిర్లక్ష్యం చేయ వద్దని సూచించారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, బోధన విధానం తదితర అంశాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థుల ఎ , బి సెక్షన్ తరగతి గదులను సందర్శించి బోధన ప్రక్రియను గమనించారు. అనంతరం ఇంటర్మీడియట్ ఎం.పి.సి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారు ప్రస్తుతం ఏ అంశాలు చదువుతున్నారు, ప్రాక్టికల్ ల్యాబ్ తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా, ఇంటర్మీడియట్ పూర్తయ్యాక భవిష్యత్తులో ఏమి చేయాలనుకుంటున్నారు అనే విషయాలపై పలు ప్రశ్నలు అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.విద్యార్థులకు నిరంతరం కెరీర్ కౌన్సిలింగ్ అందిస్తున్నారా అనే అంశంపై ఉపాధ్యాయులను ప్రశ్నించిన కలెక్టర్, విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాల సాధనలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జీవితంలో ఎన్నికష్టాలు ఎదురైనా చదువును మాత్రం ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని, విద్యేవారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని సూచించారు. పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే అంశంపై కూడా విద్యార్థులను ప్రశ్నించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఎలాంటి భయం లేదా ఆందోళనకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో చదవాలని కలెక్టర్ సూచించారు. ప్రతివిద్యార్థి ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగాకృషి చేయాలని, ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పిల్లలకు పరిశుభ్రమైన, పోషకవిలువలు గల, రుచికరమైన ఆహారం అందేలా వంట సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.

# కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**రంగారెడ్డి, వుదయం**



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్ల పాటు అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో నోటీసులు ఇవ్వడాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి చేసిన భారీ బొగ్గు కుంభకోణాన్ని ప్రజల ముందు బయటపెట్టినందుకే మాజీ మంత్రి హరీష్ రావు గారికి నోటీసులు జారీ చేశారని, అదే స్కామ్‌పై ప్రశ్నించినందుకే కేటీఆర్ గారికీ నోటీసులు పంపారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు ఆ స్కామ్‌ల నుంచి, ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్ గారికి నోటీసుల డ్రామాకు తెరలేపారని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ప్రతిసారి కేసులు, నోటీసుల పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని చింతా ప్రభాకర్ విమర్శించారు. ప్రజా సమస్యలను పూర్తిగా పక్కన పెట్టి, ప్రతిపక్షాన్ని వేధించడమే లక్ష్యంగా పాలన సాగుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్లు, అవినీతికి అడ్డాగా మారిందని పేర్కొన్నారు. కమీషన్ల కోసమే ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అంతర్గత కుమ్ములాటలకు దిగుతున్నారని, రోజుకొక స్కామ్‌తో కాంగ్రెస్ మార్క్ పాలనను కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు.గతంలో ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన రేవంత్ రెడ్డి, కేసీఆర్ గారికి నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదమని అన్నారు. కేసీఆర్ గారు కేసులకు భయపడే నాయకుడు కాదని, తెలంగాణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని ఉద్యమకారుడని గుర్తు చేశారు.కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదని, ఒక శక్తి అని స్పష్టం చేస్తూ ఎన్ని కుట్రలు చేసినా ఆ శక్తిని ఎవరూ అణచలేరని చింతా ప్రభాకర్ అన్నారు.కేసీఆర్ గారికి నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఈ విషయంలో సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ శ్రేణులు, తెలంగాణ ప్రజలు కేసీఆర్ గారికి అండగా నిలుస్తారని తెలిపారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను వెంటనే మానుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమని హెచ్చరించారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

## 36 వార్డులకు పేర్లు వెల్లడించిన టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి, వుదయం**



సంగారెడ్డి మున్సిపాలిటీలో జరిగే ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు, టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఈ జాబితాను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆంజనేయులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, సీనియర్ నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.సంగారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 38 వార్డులు ఉండగా, 4, 22, 33 వార్డులను మినహాయించి మిగిలిన 36 వార్డులకు అభ్యర్థుల పేర్లను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.ప్రకటించిన కాంగ్రెస్ అభ్యర్థులు:1వ వార్డు – కుమ్మరి కృష్ణ2వ వార్డు – ఆవుల సునీత3వ వార్డు – నందనాయకుల కుమార్4వ వార్డు – పెండింగ్5వ వార్డు – బీబీ పూర్నూర్ జహాన్6వ వార్డు – ఎండీ ఖాజా నవాజుద్దీన్7వ వార్డు – వంశీ కృష్ణ8వ వార్డు – భూమేష్9వ వార్డు – శ్రీలత శ్రీశైలం10వ వార్డు – శైలేందర్ రెడ్డి11వ వార్డు – గడ్డం తులసి రామ్12వ వార్డు – ప్రవీణ్ (సీఎస్ఐ)13వ వార్డు – బేగరి వీణా కుమారి14వ వార్డు – భవాని శంకర్ (భువి)15వ వార్డు – దన్నారం సుష్మిత16వ వార్డు – శాంతి17వ వార్డు – జ్యోతి18వ వార్డు – యశస్విని19వ వార్డు – గుర్రం ఝాన్సీ20వ వార్డు – మోతే శ్యామ్21వ వార్డు – తోపాజీ వీణా హరీష్22వ వార్డు – పెండింగ్23వ వార్డు – కూన వనిత24వ వార్డు – ఉల్ఫత్ సుల్తానా25వ వార్డు – అయేషా సుల్తానా26వ వార్డు – షేక్ షఫీ హఫీజ్27వ వార్డు – ఎం. శిరీష శశికాంత్28వ వార్డు – జీ. సంగీత మహేష్29వ వార్డు – నీరుడి మీన30వ వార్డు – జి. మనీష31వ వార్డు – జగ్గరి సతీష్ రెడ్డి32వ వార్డు – జగ్గరి రమ్యశ్రీ33వ వార్డు – పెండింగ్34వ వార్డు – రిజ్వానా బేగం (అడ్డు)35వ వార్డు – కడమంచి నర్సమ్మ36వ వార్డు – సాతెల్లి మాధురి37వ వార్డు – జార్జ్ మాథ్యూ38వ వార్డు – నదీమ్కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనతో సంగారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల రాజకీయ వాతావరణం మరింత వేడెక్కినట్లు కనిపిస్తోంది. మిగిలిన పెండింగ్ వార్డుల అభ్యర్థులను త్వరలోనే ప్రకటించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

# సకాలంలో చికిత్సలు అవసరం

**వుదయం, పాపన్నపేట**

పోడ్చన్ పల్లి గ్రామంలో గురువారం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ సహకారంతో ఉచిత పశువైద్య శిభిరాన్ని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య,గ్రామ సర్పంచ్ ఎర్ర వెంకయ్య తో కలిసి ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ .. పాడి పశువులలో గర్భకోశ నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడికట్టేలా చూసుకోవాలన్నారు. పాడి పశువు ఈనిన తర్వాత 90 రోజుల ఎద లక్షణాలను గుర్తించి గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సెక్స్ సాటర్డ్ సెమెన్ ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవడంతో 90 శాతం ఆడ దూడలు జన్మిస్తాయన్నారు. మేలు జాతి లేగ దూడలు జన్మించడం వలన పాడి రైతులకు లాభం వస్తుందని,పుట్టిన లేగ దూడలకు 15 రోజుల తర్వాత నుండి 6 నెలల వరకు నట్టల నివారణ మందులు తాగించలన్నారు. ఈ సందర్భంగా పాపన్నపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ స్వామ్యరెడ్డి, కొడుపాక పశువైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్,జే.వి.ఓ సతీష్ కుమార్, శివాజీ, పులి సురేష్, సమీర్, మెదక్ జిల్లా గోపాల మిత్ర సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి,గోపాల మిత్ర సిబ్బంది షరిపోద్దిన్,సాయిలు, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

# గులాబీ గూటికి చేరిన చైర్మన్ అభ్యర్థి పాపిశెట్టి రాము



**కల్వకుర్తి, వుదయం**

ఆమనగల్లు మున్సిపాలిటీ కి చెందిన ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము గురువారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ గంప వెంకటేష్ ల సమక్షంలో బారాస పార్టీలో చేరారు ఈ మేరకు పాపిశెట్టి రాము కు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ మేరకు ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి పాపిశెట్టి రాము గెలుపుకు పార్టీ శ్రేణు లు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## బి. ఆర్. ఎస్ 11వ వార్డు అభ్యర్థిగా తరనుం నామినేషన్

**నారాయణపేట, వుదయం**



జిల్లా కేంద్రంలోని వార్డ్ నంబర్ 11 నుండి వహీదా తరన్నుమ్ (జాకీర్ హజారీ) గురువారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో తాజుద్దీన్ తింగిడి సహాయంతో కలిసి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్ తింగిడి,జాకీర్ హుస్సేన్, హజారీ గులాం,దస్తగిరి చాంద్, రియాజుద్దీన్, రంగరేష్ ,మొహమ్మద్ ఇలియాస్ లతోపాటు తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు అవగాహన

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం :**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని వెంచరామి దగ్గరలోని పురేళ్ల గట్టు జాతర లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి సూచనలతో బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా జిల్లా మహిళ సాధికారత కేంద్రం ఆద్వర్యం లో అవగాహన కార్యక్రమం స్టాల్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిట్యాల తాసిల్దార్ ఇమామ్, ఎస్సై శ్రావణ్ కుమార్ అతిధులుగా పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ చేశారు, మహిళ సాధికారత కేంద్రం ఇన్ ఛార్జ్ మిషన్ కో ఆర్డినేటర్ క్రిష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి అవరోధం అని తెలిపారు, బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. జెండర్ స్పెషలిస్ట్ అనూష మాట్లాడుతూ బాలికల రక్షణ, విద్యా ప్రాముఖ్యత, మహిళా సాధికారత అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రజల చేత బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు.జాతరలో దాదాపు 5 వేల మందికి పైగా అవగాహన కల్పించడం జరిగింది.కార్యక్రమంలో మహిళ సాధికారత సిబ్బంది మమత, సురేష్, పోలీస్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వనం నుండి జనంలోకి వన దేవతలు...

### గద్దెలపై కొలువు తీరిన సమ్మక్క సారలమ్మ తల్లులు..

### మొక్కులు చెల్లించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తుల రాక..

### భారీ బందోబస్తు నిర్వహించిన పోలీస్ శాఖ

### వన దేవతలను దర్శించుకున్న జిఎం రాధాకృష్ణ దంపతులు



**రామకృష్ణాపూర్, వుదయం**

వనం నుండి జనంలోకి వచ్చిన వన దేవతలైన సమ్మక్క సారలమ్మ తల్లులు గద్దెలపై కొలువదీరారు.మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఆర్కే వన్ ఎ గని సమీపంలో గల పాలవాగు వద్ద సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరను ఘనంగా జరుపుతున్నారు. మొదటిరోజు సారలమ్మ తల్లి గద్దెకు రావడంతో ప్రారంభమైన జాతర రెండో రోజు సమ్మక్క తల్లి డప్పు చప్పుల్ల మధ్య కోయ పూజారుల సమక్షంలో ఆర్కే వన్ ఏ పోచమ్మ తల్లి గుడికి చేర్చారు. అనంతరం అక్కడ పూజలు నిర్వహించి అక్కడి నుండి మేళతాళాల మధ్య గుస్సాడి నృత్యాలతో పోతురాజుల విన్యాసాలతో టపాసులు పేలుస్తూ భారీ బందోబస్తు మధ్య సమ్మక్క ను గద్దెకు తీసుకువెళ్లి ప్రతిష్ఠించారు. సమ్మక్క గద్దె పైకి రావడంతో ఇద్దరు వనదేవతలు గద్దెలపై కొలువదీరారు. భక్తులు పెద్ద ఎత్తున వనదేవతలను దర్శించుకునేందుకు తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ నేతృత్వంలో మందమర్రి సిఐ పి రమేష్ పర్యవేక్షణలో ఆర్కేపీ ఎస్సై జె శ్రీధర్, మందమర్రి ఎస్సై గోపతి నరేష్ లు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, రెస్క్యూ సభ్యులు, ఎన్ఎస్ఎస్ సభ్యులు సైతం బందోబస్తులో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సింగరేణి యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో మందమర్రి జిఎం రాధకృష్ణ,దంపతులు సింగరేణి అధికారులు ఏఐటీయూసి నాయకులు, అక్బర్ అలీ, సలేంద్ర సత్య నారాయణ,యూనియన్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 29వ వార్డు నుండి నామినేషన్ వేసిన టిఆర్పి అభ్యర్థి మామిడి శ్రీకాంత్

**భూపాలపల్లి, వుదయం**



భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో ఈరోజు 29వ వార్డు నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థిగా మామిడి శ్రీకాంత్ నామినేషన్ దాఖలు చేయించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ముఖ్యంగా హాజరై నామినేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రవి పటేల్ మాట్లాడుతూ, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున రేపు నామినేషన్లు దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఇంకా పార్టీ తరపున పోటీ చేయాలనుకునే ఆశావాహులు ఎవరైనా ఉంటే వెంటనే తమను సంప్రదించాలని కోరారు.భూపాలపల్లి పట్టణ అభివృద్ధి సాధించాలంటే, అవినీతి నిర్మూలన జరగాలంటే అది కేవలం టీఆర్పీ పార్టీతోనే సాధ్యం అని స్పష్టం చేశారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అవినీతి లేని మున్సిపాలిటీలు, ప్రజలకు నిజాయితీగా సేవ చేసే పాలన అందించడమే లక్ష్యంగా ఉందన్నారు.గత పాలకులు చేసిన అవినీతిని ఇకపై జరగనివ్వకుండా నిలువరించాలంటే, టీఆర్పీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అనేక సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్లవేళలా ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు.రేపటితో నామినేషన్ల గడువు ముగియనున్న నేపథ్యంలో, పోటీ చేయదలచిన అభ్యర్థులు త్వరితగతిన పార్టీ నాయకత్వాన్ని సంప్రదించాలని రవి పటేల్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎస్.పీ.కే సాగర్, భూపాలపల్లి మహిళా అధ్యక్షురాలు సామల శ్రీలత, సాయికుమార్, శ్రావణ్ కుమార్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాల కొరకు షెడ్యూల్డ్ కులముల విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి:జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య

**వుదయం, మంచిర్యాల**

జిల్లాలో 5వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న షెడ్యూల్డ్ కులముల విద్యార్థులకు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు వివరాలు నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, జిల్లా తపాలా శాఖ అధికారితో కలిసి మండల విద్యాధికారులు, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా 100 శాతం ఉపకార వేతనాల వివరాలు ఆన్ లైన్ లో లో నమోదు చేయాలని తెలిపారు. రాజీవ్ విద్యా దీవెన పథకం ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో అర్హులైన 9, 10 తరగతులు చదువుచున్న షెడ్యూల్డ్ కులముల విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి ఒక్కరికి 3 వేల 500 రూపాయల చొప్పున విద్యార్థి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న అర్హులైన షెడ్యూల్డ్ కులముల విద్యార్థులైన ప్రతి బాలికకు 1 వేయి 500 రూపాయలు, ప్రతి బాలునికి 1 వేయి రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. వివరాల నమోదు కొరకు అర్హులైన ప్రతి విద్యార్థి మీ-సేవా ద్వారా తీసుకున్న కుల ధ్రువీకారణ, నూతన ఆదాయ ధ్రువీకారణ పత్రాలు, విద్యార్థి పేరు మీద తీసుకున్న బ్యాంకు ఖాతా / పోస్టల్ బ్యాంకు ఖాతాను ను కలిగి ఉండి, విద్యార్థి ఆధార్ కార్డు నవీకరణ చేసుకొని, బ్యాంకు ఖాతాను ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ తో అనుసంధానం చేసుకొని https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాలలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేని షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు వాటి నమోదు, మంజూరు బాధ్యతలు వసతి గృహ సంక్షేమ అధికారులు, మీ-సేవా నిర్వాహకులు తీసుకోవాలని, మీ-సేవ లో నమోదు అయిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి వెంటనే జారీ చేసే విధంగా ఆయా మండలాల తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల పేరు మీద బ్యాంకు ఖాతా తెరిచే బాధ్యత లను జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్, జిల్లా పోస్టల్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలలలో చదువుతున్న షెడ్యూల్డ్ కులముల విద్యార్థులను తరగతి వారిగా నివేదిక తయారు చేసుకొని, అర్హత కలిగిన విద్యార్థుల జాబితాను మండల విద్యాధికారులకు అందించాలని తెలిపారు.

ఈ ప్రక్రియ అంతా 5 రోజులలో పూర్తి చేసి 100% శాతం ఉపకార వేతనాల నమోదు పని చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కొడకంచి ఆదినారాయణ స్వామి రథోత్సవం భారీగా తరలివచ్చిన భక్తులు

**జిన్నారం, వుదయం**



జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని దక్షిణ కాంచిగా పేరు పొందిన కొడకంచి శ్రీ ఆది నారాయణ స్వామి రథోత్సవం గురువారం మధ్యాహ్నం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ ఆదినారాయణ స్వామికి ఆలయ ట్రస్ట్ అల్లాని రామోజీ రావు ప్రత్యేక పూజలు అనంతరం కొడకంచి గ్రామ వీధుల్లో ఊరేగారు. గోవింద నామస్మరణతో రథోత్సవం కన్నుల పండుగ సాగింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి, తెలుగు రాష్ట్రాల భక్తులే కాకుండా కర్ణాటక మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆదినారాయణ స్వామిని దర్శించుకున్నారు. జాతర ఉత్సవాలతో కొడకంచి గ్రామంలో ఆధ్యాత్మిక వైభవం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ రామాజీరావు తెలిపారు. ఉత్సవాల నేపథ్యంలో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## అంగన్వాడి సమస్యలపై పూనెం కృష్ణ సమీక్ష సమావేశం..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, వుదయం**

భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పూనెం కృష్ణ అధ్యక్షతన భద్రాచలం అంగన్వాడీలలో ఉన్న సమస్యలపై అంగన్వాడీ టీచర్స్ తో సమ్మక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలు కాలనీలలోని అంగన్వాడీ టీచర్స్ వివిధ సమస్యలను సర్పంచ్ కృష్ణ దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రతి సమస్యపై కృషిచేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానని, ప్రతి అంగన్వాడి కేంద్రానికి సొంత భవనాలు నిర్మించేందుకు ప్రయత్నం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. సర్పంచ్ పూనెం కృష్ణ కు వార్డు మెంబర్లకు అంగన్వాడీ టీచర్లు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిడిపిఓ జ్యోతి 3వ వార్డు మెంబర్ బొంత రమణ, 10వ వార్డ్ మెంబర్ నిట్టా రాజు, 13వ వార్డు మెంబర్ తాటి ఉదయ్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జీఎం కు ఘన సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం, వుదయం**



కొత్తగూడెం ఏరియాలో జనరల్ మేనేజర్గా విధులు నిర్వహిస్తున్న ఎం.షాలేం రాజుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపికై సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి. కృష్ణ భాస్కర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నందుకు గాను రామవరం లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ సభ్యులు గురువారం శాలువాతో సన్మానించారు. రామవరం అభివృద్ధిలో భాగంగా గణేష్ టెంపుల్ చమన్ పార్క్లో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన వాకింగ్ ట్రాక్ సెంట్రల్ లైటింగ్ ఏర్పా టు చేయడం రామవరం కమిటీ హాల్ను మరింత సౌకర్యవంతంగా అభివృద్ధి చేయడంలో ఎం.షాలేం రాజు కృషి అభినందనీయమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రామవరం సింగరేణి కార్మికులు పట్టణ ప్రజల తరపున జిఎం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు ఫణి కుమార్,ఉపాధ్యక్షులు పితాని సత్యనారాయణ,జనరల్ సెక్రెటరీ వంగా వెంకట్,ఆర్గనైజర్ సెక్రెటరీ జూపాక రమేష్,ట్రెజరర్లు వల్లాల రాజేశం, బచ్చలకూరి రఘు, సభ్యులు కల్పన తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి 10వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా మట్ట దేవజ్యోతి



**సత్తుపల్లి, వుదయం**

సత్తుపల్లి మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ తరపున మట్ట దేవజ్యోతి (ఎంఎస్సీ బీఈడీ ) తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. కార్యక్రమంలో సత్యనారాయణ దొడ్డకుల గోపాలరావు సుఖభోగి రాము శ్రీకాంత్ తదితరులు.

## బిజెపి కౌన్సిలర్ అభ్యర్థుల మొదటి జాబితా విడుదల చేసిన ఇంచార్జి బాబురెడ్డి



**గద్వాల, వుదయం**

గద్వాల పట్టణంలోని 24వార్డులకు సంబంధించి బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల మొదటి జాబితాను బిజెపి జిల్లా ఇంచార్జి బాబురెడ్డి విడుదల చేశారు. 3వ వార్డు కు బీసీ జనరల్ - జి. పాండు,4వ వార్డు ఎస్ సి మహిళ -ఎస్.రూబేక, 5 జనరల్ - జి.నరసింహులు, 6 ఎస్ సి జనరల్ -శాలన్న, 7 జనరల్ -కే.హరిశంకర్, 8 బీసీ మహిళ-జయలక్ష్మి, 9జనరల్ ఎస్. శ్రీమన్నారాయణ, 10 జనరల్ మహిల -ఏ. శిల్ప, 14 జనరల్ -తిమ్మన్న, 15బీసీ మహిళ -లక్ష్మీ, 16 జనరల్ మహిళ- సమత, 17 జనరల్ -కే. మానస, 18 బిసి మహిళ -కే.అనురాధ, 19 బీసీ జనరల్ -టి. రామాంజనేయులు, 20 బీసీ మహిళ -కే. మాధవి, 26జనరల్ మహిళ -టి. క్రిష్ణవేణి, 28జనరల్ -అమర్నాథ్ ,31ఎస్సి మహిళ -జె. రుతమ్మ,32జనరల్ మహిళ-సద్దల జ్యోతి, 33బిసి. మహిళ- బండల పద్మావతి, 34 బిసి. మహిళ- బండల రామలక్ష్మి,35 జనరల్- వీర ప్రకాష్,36.జనరల్ మహిళ-జయశ్రీ రజక, 37బీసీ మహిళ -ఎస్. మందులను ప్రకటించారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిగా గోవర్ధన్ నాయక్ నామినేషన్ దాఖలు

**సంగారెడ్డి, వుదయం**




సంగారెడ్డి పట్టణంలోని 33వ వార్డుకు బీఆర్ఎస్ అభ్యర్థిగా గోవర్ధన్ నాయక్ గురువారం మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తిగా ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. 33వ వార్డు సమగ్ర అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వార్డులోని కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, ఉద్యోగులు సహా వార్డు ప్రజలందరూ తనను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మోహన్, తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో రెండో రోజు 58 నామినేషన్లు దాఖలు

**జిన్నారం, వుదయం**



గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం రెండో రోజు నామినేషన్ల పర్వం కొనసాగింది. రెండో రోజు దాఖలైన నామినేషన్ల వివరాలను కమిషనర్ వెంకట రామయ్య ప్రకటించారు. కాంగ్రెస్ 11, టిఆర్ఎస్ 23, బిజెపి 16 అభ్యర్థులు వార్డులకు సంబంధించి మొత్తం 58 నామినేషన్లు దాఖలైనట్లు వివరించారు. నామినేషన్ల సందర్భంగా పోలీసులు పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపట్టారు.

## బీఆర్ఎస్ 11వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా మీర్జా జాన్ మొహమ్మద్



**సత్తుపల్లి, వుదయం**

సత్తుపల్లి మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బీఆర్ఎస్ తరపున మీర్జా జాన్ మొహమ్మద్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలి.. జిల్లా కలెక్టర్

**గద్వాల, వుదయం**



మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ ఎన్నికలపై గుర్తింపు పొందిన పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని ముందుస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేయడంతో పాటు నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్లను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు సంబంధించి, ఫారం-ఏ ను రేపు సాయంత్రం 5.00 గంటలలోపు సమర్పించా లన్నారు. ఫారం-బి (నామినేషన్ ఉపసంహరణ) ఫారమ్ ను ఫిబ్రవరి 3వ తేదీన మధ్యాహ్నం 3.00 గంటల లోపు సమర్పించవచ్చని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే పబ్లిక్ మీటింగ్స్, ర్యాలీలు, లౌడ్ స్పీకర్ల వినియోగానికి పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రచార వాహనాలు వినియోగించాలంటే సంబంధిత మున్సిపల్ కమిషనర్ అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి సందేహాలున్న సంబంధిత అధికారులను అడిగితే తెలియజేస్తారన్నారు. ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు అభ్యర్థులు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పరకాల మున్సిపల్ ఎన్నికల ఫామ్-బీ కలెక్టర్కు అందజేత

**హనుమకొండ టౌన్, వుదయం:**



పరకాల మున్సిపాలిటీ వార్డు సభ్యుల ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఫామ్-బీ నోటీసులు జారీ చేసే అధికార ప్రతినిధిగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని నియమించినట్లు జిల్లా కలెక్టర్ కు అధికారికంగా సమాచారం అందజేశారు.ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గారిని కలసి సంబంధిత నియామక వివరాలను సమర్పించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

## బీఆర్ఎస్ 8వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా చాంద్ పాషా



**సత్తుపల్లి, వుదయం**

సత్తుపల్లి మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బీఆర్ఎస్ తరపున చాంద్ పాషా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

## పేట డి పి ఆర్ ఓ రషీద్ జన్మదిన వేడుకలు

**నారాయణపేట టౌన్, వుదయం**

నారాయణపేట జిల్లా డిపిఆర్ఓ ఎంఏ రషీద్ జన్మదిన వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది శివ శంకర్,అనిల్ తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.

# బిఆర్ఎస్ పాలనలోనే మధిర అభివృద్ధి

**మధిర, వుదయం**



మధిర మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మధిర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ , మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వర రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలోనే మధిర అభివృద్ధి చెందిందని మధిర పట్టణంకు భట్టి విక్రమార్క చేసింది శూన్యం అన్నారు. కాంగ్రెస్ పాలన అంతా మోసం రైతుబంధు లేదు, రుణమాఫీ లేదు, కళ్యాణ లక్ష్మి లేదు, పెన్షన్ పెంపు లేదన్నారు. మధిర నియోజకవర్గంలో ఏ గ్రామంలోనైనా పూర్తిస్థాయిలో రుణమాఫీ అయిందా చెప్పాలి అని సవాల్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్,సీపీఎం అభ్యర్థులను గెలిపించాలనారు.ఈ కార్యక్రమంలోపల్లపోతు వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాస రావు, యన్నంశెట్టి వెంకటఅప్పారావు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తికి నిదర్శనం శివదీక్ష

**మక్తల్, వుదయం**

భక్తికి నిదర్శనం శివ దీక్ష అని శివనామస్మరణతోనే మానవ జన్మకు సార్థకత అని 41రోజుల మాలదారణదీక్షకాలం పూర్తి చేసుకొని భువి కైలాస మైన శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని సీనియర్ మాల దారణ ఉట్కూర్ గురుస్వాములు అన్నారు. గురుస్వాముల ఆధ్వర్యంలో 3 గంటలపాటు గణపతి అమ్మవారి తోపాటు స్వామి వారి మూల విరాట్ శివ లింగానికి మహా అభిషేకం విశేష అలంకరణ బిల్వార్చన అష్టోత్తరపూజలు నైవేద్యం మహా మంగళహారతి 250మంది శివ స్వాములకు అన్నప్రాసద వితరణ నిర్వహించారు.

## చిలకలగుట్ట నుంచి సమ్మక్క రాక

**మేడారం, వుదయం:**



మేడారంలో చిలకలగుట్టపై పూజల అనంతరం సమ్మక్క అమ్మవారు కుంకుమ భరిణె రూపంలో గద్దెకు బయలుదేరారు. భక్తుల జయజయధ్వానాలు, శివసత్తుల పూనకాలతో మేడారం అడవి మారుమోగుతోంది. లక్షలాది మంది భక్తులు అమ్మవారికి బంగారాన్ని (బెల్లం) సమర్పించుకునేందుకు సిద్ధమయ్యారు. ఆ దృశ్యాలు మేడారంలో గూస్బమ్స్ తెప్పిస్తున్నాయి.

# చక్కని ఆరోగ్యం

## నిమ్మకాయ నీటిలో ఈ ఒక్క పదార్థం కలిపి తాగండి చాలు!



మలబద్ధకం ఈ రోజుల్లో చాలామందిని ఇబ్బంది పెడుతున్న సాధారణ సమస్య. అనియమిత ఆహారపు అలవాట్లు, తక్కువ ఫైబర్ తీసుకోవడం, నీరు సరిపడా తాగకపోవడం, ఒత్తిడి వంటి కారణాల వల్ల ఈ సమస్య వస్తోంది. అయితే సహజంగా, ఇంట్లోనే సులభంగా మలబద్ధకాన్ని తగ్గించుకునే ఒక మార్గం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే మనం తిన్న ఆహారం సంపూర్ణంగా జీర్ణమై విసర్జించబడాలి. లేదంటే అనేక వ్యాధుల బారినపడాల్సి వస్తుంది. మారుతున్న జీవనశైలిలో భాగంగా ఎవరూ కూడా సమయానికి భోజనం చేయడం లేదు. దీంతో తిన్నది జీర్ణం కావడం లేదు. ఈ క్రమంలో చాలా మంది మలబద్ధకం సమస్యను ఎదుర్కొంటున్నారు. మలబద్ధకం అనేది మన దైనందన జీవితాన్ని చాలా ఇబ్బంది పెట్టడమే గాక.. అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతుంది. అయితే, ఈ విషయాన్ని చాలా మంది బయటకు చెప్పుకోలేక బాధపడే వాళ్లూ ఉన్నారు. అయితే సహజంగా, ఇంట్లోనే సులభంగా మలబద్ధకాన్ని తగ్గించుకునే ఒక మార్గం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నిమ్మకాయ నీటికి ఇదొక్కటి కలపండి.. మలబద్ధకాన్ని నివారించేందుకు చాలా మంది నిమ్మకాయ నీరు తాగుతుంటారు. అయితే, ఇందులో ఒక పదార్థం చేర్చడం వల్ల మలబద్ధకం సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నిమ్మకాయ నీరు పేగులను హైడ్రేట్ చేయడంతోపాటు సిట్రిక్ యాసిడ్‌ను విడుదల చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అయితే, రు తాగే నిమ్మకాయ నీటిలో కేవలం ఒక స్పూన్ చియా గింజలను కలిపి 10 నిమిషాలు నానబెట్టి తీసుకోవడం వల్ల అదనపు ప్రయోజనాలు కలుగుతాయి. చియా గింజలను నిమ్మకాయ నీటికి జోడించడం వల్ల పేగులకు, ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలున్నాయి. చియా గింజలతో నిమ్మకాయ నీరు కలిపి తాగితే.. చియా గింజల్లో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అందుకే నానబెట్టినప్పుడు అవి గుజ్జు లాంటి పదార్థంగా మారుతాయి. ఫుడ్ సైన్ అండ్ న్యూట్రిషన్ అధ్యయనం ప్రకారం.. ఆ గుజ్జు జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. ఉదయం మలబద్ధకం నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. జీర్ణవ్యవస్థ శుభ్రపర్చడం ద్వారా మలబద్ధకాన్ని నివారిస్తుంది. చియా గింజలలో ఒమేగా3 (ఆల్ఫా-లినోలెనిక్ ఆమ్లం), నిమ్మకాయ నీటితో కలిపితేర గ్లిజరైడ్స్, ఎల్డీఎల్ కొలెస్ట్రాల్, వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. మంచి కొలెస్ట్రాల్ ఊఆఒ స్థాయిలను పెంచుతుంది. రెండు కలిపి తీసుకోవడం వల్ల లిపిడ్ స్థాయిలను మెరుగుపర్చి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీంతో గుండె జబ్బులు ప్రమాదాన్ని తగ్గిస్తాయి. చియా గింజల్లో లభించే ఫైబర్, నిమ్మకాయ నీటితో కలిపితే కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను నియంత్రిస్తుంది. ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతుంది.

## వీరు జామపండు అస్సలు తినకూడదు..!

జామపండు విటమిన్ సి, ఫైబర్, పొటాషియం కలిగి రోగనిరోధక శక్తిని, జీర్ణశక్తిని పెంచుతుంది. అయితే కడుపు ఉబ్బరం, డయాబెటిస్, మూత్రపిండాల సమస్యలు, దంత సమస్యలు, అలర్జీలు, జలుబు ఉన్నవారు దీనిని తినే విషయంలో జాగ్రత్త వహించాలి లేదా నివారించాలి. అధిక మోతాదులో తీసుకోవడం కొన్ని ఆరోగ్య సమస్యలను తీవ్రతరం చేయవచ్చు. జామపండులో విటమిన్ సి, డైటరీ ఫైబర్, పొటాషియంతో పాటు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. దీనివలన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. జామపండులో నారింజ పండు కంటే అధికంగా విటమిన్ సి ఉంటుంది. దీనివలన ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గుతుంది మరియు రోగనిరోధక శక్తి మరింత పెరుగుతుంది. జామపండులో కరిగే ఫైబర్ సమృద్ధిగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి మలబద్ధకం తగ్గుతుంది. జామపండులో అనేక పోషకాలు ఉన్నప్పటికీ, కొందరు దీనిని తినకపోవడం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. దీనివల్ల వారిలో పలు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కడుపు ఉబ్బరంతో బాధపడేవారు జామకాయలు తినకపోవడం శ్రేయస్కరం. ఇందులో ఫ్రక్టోస్, విటమిన్ సి సమృద్ధిగా ఉండటం వల్ల కడుపు ఉబ్బరం పెరిగే అవకాశం ఉంది. అలాగే, ఇరిటేటబుల్ బౌల్ సిండ్రోమ్ (ఎః*) సమస్యతో బాధపడేవారు జామకాయలు తినకపోవడం మంచిది. గ్లైసెమిక్ ఇండెక్స్ గ్లూకోజ్ స్థాయిలో తక్కువగా ఉండడం వల్ల డయాబెటిస్ రోగులు జామపండును తినవచ్చని చెబుతుంటారు. అయితే, డయాబెటిస్‌తో బాధపడేవారు ఎక్కువ మోతాదులో జామకాయలు తినకపోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అతిగా తీసుకోవడం వల్ల సమస్యలు తలెత్తవచ్చు. జామ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండాలు శరీరం నుండి అదనపు పొటాషియంను సులభంగా తొలగిస్తాయి. కానీ మూత్రపిండాల పనితీరు బలహీనంగా ఉన్నవారికి లేదా మూత్రపిండాల డయాలసిస్ లో ఉన్న వారికి అదనపు పొటాషియం హానికరం కావచ్చు. అలాంటి సందర్భాల్లో జామ పండ్లను పరిమిత పరిమాణంలో తినడం లేదా వాటిని పూర్తిగా నివారించడం మంచిది. అలాగే, జామకాయ గట్టిగా ఉంటుంది కాబట్టి పచ్చి జామకాయను నమలడం వల్ల దంతాలపై ఒత్తిడి పెరుగుతుంది. బలహీనమైన దంతాలు, దంత సమస్యలు లేదా చిగుళ్ళ సమస్యలు ఉన్నవారు జామకాయను నమిలేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. జామకాయ గింజలు దంతాల్లో కూడా పేరుకుపోయి అసౌకర్యాన్ని కలిగిస్తాయి.



## వయసు మీరుతున్నా.. ఆరోగ్యంగా..!

వయసు పెరిగే కొద్దీ వివిధ రకాల అనారోగ్యాలు చుట్టుముడుతుంటాయి. మధుమేహం, అధిక బరువు, హార్మోన్లలో మార్పులు, యాంగ్జైటీ, డిప్రెషన్.. వంటివి వాటిలో కొన్ని. అయితే ఇవి దరిచేరకుండా ఆరోగ్యంగా ఉండాలంటే.. కొన్ని పదార్థాల్ని రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు. నియాసిన్, రైబోఫ్లేవిన్, విటమిన్-ఇ.. వంటి పోషకాలు అధికంగా ఉండే చిరుధాన్యాలతో మానసిక ఒత్తిళ్లు, ఆందోళనలు దూరమయ్యే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. శరీర బరువును అదుపులో ఉంచే ఫైబర్‌తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు కూడా ఇందులో సమృద్ధిగా లభిస్తాయి. విటమిన్-ఎ పుష్కలంగా దొరికే క్యారట్లు చర్మాన్ని మృదువుగా మారుస్తాయట. నల్ల మచ్చలు, ముడతలు, మొటిమలు.. లాంటి సమస్యలకు చెక్ పెడతాయంటున్నారు నిపుణులు. అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉండే యాపిల్‌ను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు. ఇందులో సి, బి, కె విటమిన్లు; ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయట. యాపిల్‌లోని పీచు పదార్థం కారణంగా అజీర్తి సమస్యలు దూరమయ్యే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. పెరుగులో ప్రో-బయోటిక్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి దోహదం చేస్తాయని చెబుతున్నారు నిపుణులు. సాధారణంగా మెనోపాజ్ దశలోకి ప్రవేశించిన మహిళల్లో వేడి ఆవిర్లతో పాటు రాత్రి సమయాల్లో చెమట పట్టడంతో అసౌకర్యంగా ఫీలవుతుంటారు. ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే చేపలను ఆహారంలో భాగం చేసుకుంటే ఇలాంటి సమస్యల నుంచి ఉపశమనం పొందచ్చంటున్నారు నిపుణులు.



## ఉల్లిని పచ్చిపచ్చిగా తినేస్తున్నారా?

ప్రతి ఇంటి వంటగదిలో ఉల్లిపాయలు లేకుండా ఏ వంటకం పూర్తి కాదు. రుచికరమైన బిర్యానీ అయినా లేదా సలాడ్ ప్లేట్ అయినా అందులో ఖచ్చితంగా ఉల్లిపాయలు ఉండాల్సిందే. కానీ పచ్చి ఉల్లిపాయలు తినడం ఆరోగ్యకరమైనదా లేదా ఉడికించిన ఉల్లిపాయలు తినడం ఆరోగ్యకరమైనదా? అనే సందేహం చాలా మందికి ఉంటుంది.. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఉల్లిపాయల ప్రయోజనాలు,హాని మనం వాటిని తినే విధానంపై ఆధారపడి ఉంటాయి. పచ్చి ఉల్లిపాయలు రుచిగా ఉన్నప్పటికీ వి అందరికీ సురక్షితం కాకపోవచ్చు. కొన్ని సందర్భాల్లో వ్యాధులను వ్యాప్తి చేస్తాయి. ఉల్లిపాయల్లో ఫ్లేవనాయిడ్లు, టానిన్లు, ఆల్కలాయిడ్స్ వంటి భాగాలు ఉంటాయి. ఈ భాగాలు యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తున్నప్పటికీ వాటి అధిక వినియోగం శరీరానికి హానికరం. పచ్చి ఉల్లిపాయలను ఎక్కువగా తినడం వల్ల శరీరం ఇనుము, కాల్షియంను గ్రహించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. ఉల్లిపాయల్లో ఈఆఓంఖలు ఎక్కువగా ఉంటాయి. ఇవి అందరికీ సులభంగా జీర్ణం కావు. దీనివల్ల గ్యాస్, ఉబ్బరం, కడుపు నొప్పి వంటి సమస్యలు వస్తాయి. ఉల్లిపాయలు భూమి లోపల పెరుగుతాయి. కాబట్టి అవి నేల సూక్ష్మజీవులతో కలుషితం కావచ్చు. పచ్చి ఉల్లిపాయలను సరిగ్గా కడగకుండా తింటే ఈ క్రిములు శరీరంలోకి ప్రవేశించి మెదడును ప్రభావితం చేసే సిస్టిక్ సిర్రోసిస్ వంటి తీవ్రమైన వ్యాధులను ఆహ్వానిస్తాయి. పరిశోధన ప్రకారం పచ్చి ఉల్లిపాయలు ఆరోగ్యకరమైన వ్యక్తులలో కూడా గుండెల్లో మంటను కలిగిస్తాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఉడికించిన ఉల్లిపాయలు తినడం సురక్షితం, ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరం కూడా. ఉల్లిపాయలను ఉడికించడం వల్ల వాటిలోని హానికరమైన సూక్ష్మజీవులు పూర్తిగా నాశనమవుతాయి. ఉడికించిన ఉల్లిపాయలు జీర్ణం కావడానికి చాలా సులభం. ఇది కడుపు, ఛాతీ సమస్యలను నివారిస్తుంది. వంట చేయడం వల్ల ఉల్లిపాయలలోని 'యాంటీ-న్యూట్రియెంట్స్' ప్రభావం తగ్గుతుంది. శరీరం ఇతర పోషకాలు, ఖనిజాలను బాగా గ్రహించడానికి వీలు కల్పిస్తుంది. ఉల్లిపాయలు ఆరోగ్యానికి మంచివే. కానీ రు వీటిని తినే విధానం ముఖ్యం. రు పచ్చి ఉల్లిపాయలు తినవలసి వస్తే, వాటిని బాగా కడిగి, పరిమిత పరిమాణంలో తినడం మంచిది. అయితే, కడుపు నొప్పిని నివారించడానికి మెరుగైన ఆరోగ్యం కోసం నిపుణులు ఎల్లప్పుడూ వాటిని ఉడికించమనే సిఫార్సు చేస్తారు.



## ఇడ్లీ అతిగా తింటే డేంజరేనట..!

ఇడ్లీ సౌత్ ఇండియాలో ప్రాచుర్యం పొందిన అల్పాహారం. కానీ, వాటిని అతిగా తినడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇడ్లీలలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రమాదకరం. అతిగా తీసుకోవడం వల్ల బరువు పెరగడం, పులియబెట్టిన పిండి వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు కూడా తలెత్తవచ్చు. అందుకే మితంగా తినడం శ్రేయస్కరం. ఇడ్లీ అనేది మనలో చాలా మంది అల్పాహారంగా తినడానికి ఇష్టపడే ఆహారం. ఇది దక్షిణ భారత వంటకం. కానీ, ఇప్పుడు దేశవ్యాప్తంగా చాలా మంది ఎంతో ఇష్టంగా ఇడ్లీలు తింటూ ఉంటారు. ప్రతి ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చాలా మంది ఇడ్లీనే తింటారు. కొంతమంది భారతీయులైతే ప్రతి రోజు ఆహారంగా కూడా వీటిని తీసుకుంటారు.. నిజానికి వీటిని అతిగా తినడం మంచిదేనా? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారు. అతిగా ఇడ్లీలు తినడం వల్ల అనేక రకాల దుష్ప్రభావాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. ఇడ్లీలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి అతిగా తినడం మంచిది కాదని అంటున్నారు. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని నిపుణులు చెబుతున్నారు.



అతిగా తినడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ ఊహించని స్థాయిలో పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇడ్లీలలో కేలరీలు తక్కువగా ఉన్నప్పటికీ, అధిక మొత్తంలో కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. కాబట్టి అతిగా తింటే బరువు పెరుగుతారు. ఇడ్లీ పిండిని పులియబెట్టి తయారు చేస్తారు. కాబట్టి ఇలా తయారు చేసిన ఇడ్లీని అతిగా తింటే గ్యాస్ట్రిక్ వంటి సమస్యలు వస్తాయి.

## అందుకే చద్దన్నం తినమనేది..

చద్దన్నం.. రాత్రి మిగిలిన అన్నంతో తయారుచేసే సాంప్రదాయ ఆహారం, ఆధునిక పోకడలతో మరుగున పడింది. అమెరికన్ డైటెటిక్ అసోసియేషన్ సైతం దీని అద్భుత ఆరోగ్య ప్రయోజనాలను గుర్తించింది. జీర్ణక్రియను మెరుగుపరచడం, ఎముకలను బలోపేతం చేయడం, రక్తపోటును నియంత్రించడం, శరీర ఉష్ణోగ్రతను తగ్గించడం వంటి అనేక లాభాలు దీనిలో ఉన్నాయి. ఆధునిక ప్రపంచం.. ఉరుకులు పరుగుల జీవితంలో చాలా మంది అనారోగ్యకరమైన ఆహారం తీసుకుంటున్నారు.. ఆరోగ్యానికి హాని చేసే వాటిని తినడంతో పాటు.. పేలవమైన జీవనశైలిని అవలంభిస్తున్నారు.. దీంతో తరతరాలుగా పాటిస్తున్న అనేక ఆరోగ్యకరమైన అలవాట్లు ఆధునిక జీవనశైలిలో మరుగున పడుతున్నాయి. అలాంటి వాటిలో ఒకటి రాత్రి మిగిలిపోయిన అన్నంతో తయారుచేసే చద్దన్నం. ఒకప్పుడు సాధారణమైన ఈ ఆహారం పాశ్చాత్య పోకడల కారణంగా ప్రాధాన్యతను కోల్పోయింది. అయితే, దీని విలువను అమెరికన్ డైటెటిక్ అసోసియేషన్ వంటి సంస్థలు సైతం గుర్తించడం విశేషం. రాత్రికి తినడానికి వండుకున్న అన్నం తినగా మిగిలిన దానిలో మజ్జిగ లేదా పెరుగు కలిపి నానబెడతారు. కొన్ని సార్లు పాలు పోసి డైరెక్టుగా తోడు వేస్తారు.. దీనిని ఉదయాన్నే తినేందుకు ఉపయోగిస్తారు. ఈ విధంగా రాత్రంతా నానబెట్టిన అన్నంను చద్దన్నం అంటారు. వండుకున్న అన్నం తినగా మిగిలిపోయిన అన్నం అయిదారు గంటల్లో చల్లబడి బ్యాక్టీరియా చేరి చద్ది అన్నం అవుతుందని.. దీనిలో ఎన్నో పోషకాలు దాగున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చద్దన్నం కేవలం ఒక సాధారణ ఆహారం కాదు.. పోషకాల గని. రాత్రి వండిన అన్నాన్ని నీటిలో నానబెట్టి ఉదయం మజ్జిగ లేదా పెరుగుతో కలిపి తినే ఈ పద్ధతి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఉదయం అల్పాహారానికి బదులుగా చద్దన్నం తీసుకోవడం వల్ల పొట్ట తేలికగా ఉండడమే కాదు.. రోజంతా శక్తివంతంగా పనిచేయగలుగుతారు. దీనికి కారణం చద్దన్నంలో ఉండే లాక్టిక్ యాసిడ్, ఐరన్, పొటాషియం వంటి విలువైన పోషకాలు. సాధారణంగా వేడి అన్నంలో కన్నా చద్దన్నంలో 60% క్యాలరీలు తక్కువగా ఉంటాయని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. అందువల్ల, బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక గొప్ప ఎంపిక. అంతేకాకుండా, ఈ ఫర్మెంటెడ్ రైస్‌లో బి6, బి12 విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి శరీరానికి అత్యవసరం. చద్దన్నంలో వృద్ధి చెందే ప్రయోజనకరమైన బ్యాక్టీరియా జీర్ణక్రియను మెరుగుపరచి, పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలను నివారించడంలో ఇది సహాయపడుతుంది. చద్దన్నం తినడం వల్ల ఎముకలకు సంబంధించిన అనారోగ్య సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి. ఇది శరీరంలో వేడిని తగ్గించే గుణాన్ని కలిగి ఉంటుంది. ముఖ్యంగా వేసవి కాలంలో ఇది ఎంతగానో ఉపకరిస్తుంది. ప్రతిరోజు చద్దన్నం తినేవారిలో రక్తపోటు అదుపులో ఉంటుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.



## బరువు తగ్గాలనుకుంటే ఆ పని మాత్రం అస్సలు చేయద్దు!

బరువు తగ్గడం అనేది ఒక తపస్సు లాంటిది. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ తమకు తోచిన చిట్కాలు పాటిస్తుంటారు. అందులో అత్యంత ప్రజాదరణ పొందిన పద్ధతి 'బ్రేక్‌ఫాస్ట్ స్కిప్పింగ్'. ఉదయం పూట కడుపు ఖాళీగా ఉంచితే ఒంట్లో ఉన్న కొవ్వు కరిగిపోతుందని చాలా మంది గట్టిగా నమ్ముతారు. కానీ ఇది ఎంతవరకు నిజం? అసలు ఉదయం పూట శరీరానికి అందాల్సిన ఇంధనం అందకపోతే మన అవయవాలు ఎలా స్పందిస్తాయి? పొద్దున్నే టిఫిన్ మానేయడం వల్ల రు నిజంగా సన్నబడతారా లేక లేనిపోని రోగాలను కొని తెచ్చుకుంటున్నారా? జపాన్ నుంచి అమెరికా వరకు జరిగిన అనేక పరిశోధనలు ఈ విషయంలో సంచలన విషయాలను వెల్లడించాయి. బరువు తగ్గడం పక్కన పెడితే.. ఈ అలవాటు వల్ల మెదడు పనితీరు కూడా మందగించే ప్రమాదం ఉంది. అవును.. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. చాలా సందర్భాల్లో బ్రేక్‌ఫాస్ట్ మానేయడం వల్ల బరువు తగ్గకపోగా.. మరింత పెరిగే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. పొద్దున్నే ఏ తినకపోవడం వల్ల మధ్యాహ్నం సమయానికి కడుపులో ఆకలి సెగలు పుడుతుంటాయి. ఈ తీవ్రమైన ఆకలి వల్ల మధ్యాహ్నం భోజనంలో మనకు తెలియకుండానే ఎక్కువ క్యాలరీలు ఉన్న ఆహారాన్ని, జంక్ ఫుడ్‌ను ఆరగిస్తాం. ఉదయం ఆహారం తీసుకోకపోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పడిపోతాయి. ఆ తర్వాత మధ్యాహ్నం భారీ భోజనం చేయడం వల్ల ఇన్సులిన్ అకస్మాత్తుగా పెరుగుతుంది. ఈ హెచ్చుతగ్గులు శరీరంలో కొవ్వు నిల్వలు పెరగడానికి ప్రధాన కారణమవుతాయి. రాత్రంతా నిద్రపోయిన తర్వాత మన శరీరానికి శక్తి అవసరం. అది అందకపోతే శరీరం 'సర్వైవల్ మోడ్'లోకి వెళ్తుంది. అంటే శక్తిని ఆదా చేయడం కోసం మెటబాలిజం రేటును తగ్గించేస్తుంది. ఫలితంగా రు ఎంత తక్కువ తిన్నా సరే క్యాలరీలు త్వరగా ఖర్చు అవ్వవు. కేవలం 'ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్' (16/8 పద్ధతి) పాటించే వారు మాత్రమే బ్రేక్‌ఫాస్ట్ మానేసి బరువు తగ్గే అవకాశం ఉంది. అంటే ఉదయం టిఫిన్ మానేసి, కేవలం మధ్యాహ్నం నుంచి రాత్రి ఎనిమిది గంటల లోపు మాత్రమే భోజనం చేస్తూ, రోజంతా తీసుకునే మొత్తం క్యాలరీలను కచ్చితంగా లెక్కిస్తే ఫలితం ఉంటుంది. అయితే ఇది అందరికీ సరిపడదు. ముఖ్యంగా గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు, షుగర్ వ్యాధిగ్రస్తులు ఇలా చేయడం వల్ల తీవ్ర అనారోగ్య పాలయ్యే ప్రమాదం ఉంది. బ్రేక్‌ఫాస్ట్ అంటేనే రాత్రంతా మనం ఉన్న ఉపవాసాన్ని విరమించడం అని అర్థం. ఉదయం పూట పోషక విలువలూ ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలు చాలా ఉన్నాయి. ఉదయం గ్లూకోజ్ అందడం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. ఆఫీసులో లేదా చదువులో చురుగ్గా ఉండవచ్చు. సరైన ప్రోటీన్ ఉండే టిఫిన్ తీసుకుంటే రోజంతా నీరసం రాకుండా ఉంటుంది. క్రమం తప్పకుండా బ్రేక్‌ఫాస్ట్ చేసే వారిలో కొలెస్ట్రాల్, రక్తపోటు అదుపులో ఉంటాయని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.



# బిజినెస్

# బంగారం ధర ఆల్‌మ్ రికార్డ్.. 10 గ్రాములు రూ.1,78,850



గోల్డ్ లవర్స్‌కు ఊహించని షాక్ తగులుతోంది. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో దేశీయంగా బంగారం ధరలు మునుపెన్నడూ లేని విధంగా భారీగా పెరిగి ఆల్ మ్ రికార్డుకు చేరాయి. తాజాగా హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ఇవాళ బంగారం ధర భారీగా పెరిగి ఆల్ మ్ రికార్డుకు చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.11,770 పెరిగి రూ.1,78,850కు చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.10,800 ఎగబాకి రూ.1,63,950 పలుకుతోంది. మరోవైపు కేజీ వెండి ధర రూ.4,25,000 వద్ద కొనసాగుతోంది. అదేవిధంగా4 గ్లోబల్ మార్కెట్‌లో స్పాట్‌గోల్డ్ ధర ఔన్సుకు 5,500 డాలర్ల మార్కును దాటింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పడిపోవడం, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ అనిశ్చితి వల్ల ఇన్వెస్టర్లు సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు మొగ్గు చూపడంతో బంగారం ధరలు విపరీతంగా పెరిగాయి. ఇక భారత్‌లో పెళ్లిళ్ల సీజన్ సమీపిస్తున్న తరుణంలో ఈస్థాయిలో ధరలు పెరగడం సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది. కేవలం బంగారం ధర మాత్రమే కాకుండా, అందుకు తోడు 3 శాతం జీఎస్టీ, షాపుల వారీగా తయారీ కూలి అదనం వినియోగదారులపై భారం పడతోంది.

# ఆల్‌మ్ కనిష్ఠానికి రూపాయి విలువ



అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ ప్రభావంతో భారత కరెన్సీ రూపాయి విలువ ఆల్‌మ్ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఇవాళ ఇంట్రాడే ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 92 స్థాయిని తాకి చరిత్రలోనే సరికొత్త రికార్డు పతనాన్ని నమోదు చేసింది. భారత స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ నిధులను భారీగా వెనక్కి తీసుకుంటున్నారు. కేవలం ఈ నెలలోనే రూ.వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించడంతో రూపాయిపై ఒత్తిడి పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ ధరలు బ్యారెల్‌కు 65-67 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. చమురు దిగుమతుల కోసం భారత్ ఎక్కువ డాలర్లను ఖర్చు చేయాల్సి రావడంతో రూపాయి విలువ పడిపోతోంది. దిగుమతిదారులు, బ్యాంకుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడం, అంతర్జాతీయంగా డాలర్ ఇండెక్స్ బలోపేతం కావడం రూపాయి పతనానికి కారణం అయ్యాయి. రూపాయి పతనం కేవలం సామాన్యులపై కూడా ప్రభావం చూపనుంది. మొబైల్ ఫోన్లు, లాప్‌టాప్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, విదేశీ యంత్రాల ధరలు పెరిగే అవకాశం ఉంది. ఇంధన ధరలపై ప్రభావంతో రవాణా ఖర్చులు పెరిగి ద్రవ్యోల్బణానికి దారితీసే అవకాశం ఉంది. అదేవిధంగా విదేశాల్లో చదువుకునే విద్యార్థులు చెల్లించే ఫీజులు భారం కానున్నాయి. అలాగే విదేశీ పర్యటనలు ప్లాన్ చేసే వారికి ఖర్చులు పెరగనున్నాయి.

# మరోసారి రిలయన్స్ గ్రూప్ ఆస్తులను జప్తు చేసిన ఈడీ



ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ అంబానికి చెందిన రిలయన్స్ గ్రూప్, దాని కంపెనీలపై జరుగుతున్న మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా తాజాగా ఈడీ 1,885 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్టు బుధవారం ప్రకటాలో వెల్లడించింది. తాజా చర్యలతో, ఈ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ జప్తు చేసిన మొత్తం ఆస్తుల విలువ ఇప్పుడు సుమారు రూ. 12,000 కోట్లకు చేరింది. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ నివారణ చట్టం (పీఎంఎల్ఏ) కింద నాలుగు వేర్వేరు తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసినట్లు ఈడీ ఓ ప్రకటనలో తెలిపింది. జప్తు చేసిన ఆస్తులలో బ్యాంక్ బ్యాలెన్స్, రిసీవబుల్స్, అన్‌క్యూటెడ్ ఇన్వెస్ట్‌మెంట్స్ వాటా, ఇతర స్థిరాస్తులు ఉన్నాయి. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్, యెస్ బ్యాంక్ మోసంతో పాటు రిలయన్స్ కమ్యూనికేషన్ లిమిటెడ్‌కు సంబంధించిన ఆరోపణల కేసులలో ఈ జప్తులు జరిగాయి. తాజా జప్తులో బీఎస్ఈఎస్ యమునా పవర్, బీఎస్ఈఎస్ రాజధాని పవర్, ముంబై మెట్రో వన్ ప్రైవేట్‌లో రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరకు ఉన్న వాటాలు కూడా ఉన్నాయని ఈడీ తెలిపింది. అలాగే, వాల్యూ కార్ప్ ఫైనాన్స్ అండ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ వద్ద ఉన్న రూ. 148 కోట్ల బ్యాంకు డిపాజిట్లు, రూ. 143 కోట్ల వసూలు చేయాల్సిన మొత్తం, కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అంగరై సేతురామన్ పేరుద ఉన్న ఒక నివాస గృహం, మరో సీనియర్ ఉద్యోగి పునీత్ గార్గ్ భార్యకు చెందిన షేర్లు, మ్యూచువల్ ఫండ్‌లను కూడా జప్తు చేసినట్లు ఈడీ పేర్కొంది.

### భారతీయ వాహనాలపై 50 శాతం సుంకం

# విధించే యోచనలో దక్షిణాఫ్రికా



భారత్, చైనా నుంచి దిగుమతి చేసుకునే వాహనాలపై 50 శాతం వరకు సుంకాలను విధించే అంశాన్ని దక్షిణాఫ్రికా పరిశీలిస్తున్నట్లు సమాచారం. పెరుగుతున్న వాహనాల దిగుమతుల వల్ల స్థానిక ఆటో తయారీ పరిశ్రమపై పడుతున్న ప్రభావాన్ని నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ నిర్ణయం ఆ దేశ ట్రేడ్, ఇండస్ట్రీ, కాంపిటీషన్ డిపార్ట్‌మెంట్ సక్ష పరిధిలో ఉంది. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం, కీలక ఎగుమతి మార్కెట్లుగా ఉన్న భారత్, చైనా నుంచి వాహనాలను నిలువరించేలా మార్గాలను గుర్తించేందుకు ఒక అంతర్గత సక్ష జరిగింది. ఈ రెండు దేశాల నుంచి జరిగే దిగుమతులు దక్షిణాఫ్రికా వాహన పరిశ్రమ పోటీతత్వాన్ని దెబ్బతీస్తున్నాయని అక్కడి అధికారులు భావిస్తున్నారు. డిపార్ట్‌మెంట్ అధికారులు అత్యంత ప్రాధాన్యత కలిగిన దేశాలైన భారత్, చైనాకు సంబంధించి ప్రపంచ వాణిజ్య సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా దిగుమతి సుంకాలను పరిశీలిస్తోంది. ఇటీవలి డేటా ప్రకారం, భారత్, చైనా దక్షిణాఫ్రికాకు రెండు అతిపెద్ద వాహన ఎగుమతి దారులుగా అవతరించాయి. 2024లో మొత్తం వాహన దిగుమతులలో భారత్ 53 శాతం, చైనా 22 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఈ స్థాయి దిగుమతుల వల్ల స్థానిక వాహన పరిశ్రమకు నష్టాలు ఎదురవుతాయని దక్షిణాఫ్రిక అభిప్రాయపడింది. అంతేకాకుండా, గత నాలుగేళ్ల కాలంలో చైనా నుండి ఆ దేశానికి ఎగుమతులు 368 శాతం, భారత్ నుంచి 135 శాతం పెరిగాయి. ఇది ఆ దేశ వాహన పరిశ్రమలో ఎంట్రీ-లెవెల్ విభాగంలో అత్యధిక పోటీ ఏర్పడింది. అందుకే పన్నుల ద్వారా భారత్, చైనా వాహనాల దిగుమతులని నియంత్రించి, స్థానిక పరిశ్రమను కాపాడుకోవాలని దక్షిణాఫ్రికా వెల్లడించింది.

# యూఎస్ ఫెడ్ కీలక నిర్ణయం..



ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ సమావేశం ముగిసింది. 2026 సంవత్సరానికి సంబంధించి కీలక వడ్డీ రేట్లను మార్చకుండా యథాతథంగా కొనసాగించాలని ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ నిర్ణయించింది. గతేడాది చివరలో వరుసగా మూడు సార్లు రేట్లను తగ్గించిన ఫెడ్, ప్రస్తుతం బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 3.50 శాతం నుంచి నుండి 3.75 శాతంతో స్థిరంగా కొనసాగించింది. మెజారిటీ సభ్యులు ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వడ్డీ రేట్లలో మార్పులు చేయకూడదని ఓటు వేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ మాట్లాడుతూ.. ఫెడ్ నిర్దేశించుకున్న 2 శాతం ద్రవ్యోల్బణ లక్ష్యం కంటే ప్రస్తుత గణాంకాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఇది పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు వేచి చూడాలని ఫెడ్ నిర్ణయించిందని అన్నారు. అమెరికా ఫెడ్ నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపనుంది. రేట్ల తగ్గింపు లేకపోవడంతో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లులు భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి నిధులను విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీలపై ఒత్తడి పడనుంది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించకపోవడంతో అమెరికా కంపెనీలు తమ టెక్నాలజీ ఖర్చులను నియంత్రిండంతో మన ఐటీ కంపెనీల ఆదాయంపై ప్రభావం చూపనుంది. ఇక బంగారం ధరలు స్థిరంగా కొనసాగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

# అమెజాన్‌లో 16,000 ఉద్యోగాల కోత

అమెరికా ఇకామర్స్ దిగ్గజ సంస్థ అమెజాన్, ప్రపంచవ్యాప్తంగా 16,000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. గత అక్టోబరులో 14,000 మందిని తొలగించిన ఈ సంస్థ, రాబోయే మూడు నెలల్లో 16,000 మందిని తొలగించేందుకు సిద్ధమవుతోంది. కార్పొరేట్ ఉద్యోగులకు బదులు జెనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను వినియోగించాలని నిర్ణయించడం వల్లే, ఈ తొలగింపులు చేపడుతున్నట్లు అమెజాన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బెత్ గాలెట్టీ తెలిపారు. కొవిడ్-19 పరిణామాల్లో నియమించుకున్న ఉద్యోగులనూ తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. వెబ్ సర్వీసెస్, రిటెయిల్, ప్రైమ్ వీడియో, మానవ వనరుల వంటి వివిధ కార్పొరేట్ రోల్స్‌ల్లో ఉన్న 30,000 మంది ఉద్యోగులను తీసివేయాలన్నది సంస్థ లక్ష్యం. 2023లో సంస్థ 27,000 మంది ఉద్యోగులను తొలిగించాక, మళ్లీ అధికంగా కోత విధిస్తోంది ఇప్పుడే. సంస్థలోనే 90 రోజుల్లోపు కొత్త రోల్ కనుగొనడానికి అమెరికాలోని ఉద్యోగులకు అవకాశం ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# బడ్జెట్‌లో దీర్ఘకాలిక ప్రణాళికపై దృష్టి పెట్టాలి



ప్రపంచం 'అత్యంత ప్రమాదకరమైన సందర్భం'లో ఉన్నందున, రాబోయే బడ్జెట్ భారత ఆర్థికవ్యవస్థను మరింత పటిష్టంగా, స్వయం సమృద్ధిగా మార్చేలా ఉండాలని ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు.ఇదే సమయంలో వృద్ధిని వేగవంతం చేయడానికి దీర్ఘకాలిక ప్రణాళికతో అనుసంధానం చేయాలని రాజన్ సూచించారు. బుధవారం పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. గతంలో దేశానికి పంచవర్ష ప్రణాళికలు ఉండేవి, అయినప్పటికీ దేశ బడ్జెట్ వాటితో సరిగ్గా అనుసంధానం కాలేదు. కాబట్టి ఈసారి 2026-27 కేంద్ర బడ్జెట్‌ను దీర్ఘకాలిక దార్శనికత, ప్రణాళికతో అనుసంధానం చేయాలని నేను భావిస్తున్నాను. ఒక ఆర్థికవ్యవస్థగా మరింత పటిష్టంగా, స్వయం సమృద్ధిగా మారాలి, అదే సమయంలో వేగంగా వృద్ధి చెందాలి, దానివల్ల ఇతర దేశాలన్నీ భారత్‌తో స్నేహం చేయాలనుకుంటాయి. దీనికి చాలా కృషి చేయాల్సి ఉంది, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే తదుపరి బడ్జెట్ మనల్ని ఆ దిశగా తీసుకువెళ్తుందని నేను ఆశిస్తున్నానని ఆయన వివరించారు. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈసారి అస్థిరంగా మారిన భౌగోళిక రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆర్థిక వృద్ధిని బలోపేతం చేయడానికి సంస్కరణ చర్యలు ఉంటాయని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రఘురామ్ రాజన్ పైవ్యాఖ్యలు చేశారు. ప్రపంచంతో పాటు భారత ఆర్థిక వ్యవస్థ రెండింటికీ ఇది 'అత్యంత ప్రమాదకరమైన సమయం' అని రాజన్ అన్నారు.

# క్రీడలు

## అతడి పాదాల్లో కదలికే లేదు!



సంజుశాంసన్‌కు ఏమైందో ఏమో కానీ.. న్యూజిలాండ్ టీ20 సిరీస్‌లో అతడు వరుసగా నాలుగు మ్యాచుల్లోనూ విఫలమయ్యాడు. బుధవారం విశాఖపట్నం వేదికగా జరిగిన నాలుగో టీ20లోనూ అతడు బ్యాట్‌తో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. కేవలం 24 పరుగులు మాత్రమే చేసి శాంట్నర్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అయితే అతడు ఔన తీరు విమర్శలకు దారితీస్తోంది. ఆ సమయంలో అతడి పాదాల్లో ఏ మాత్రం కదలిక లేదు. బ్యాక్‌ఫుట్‌లో.. జీరో ఫుట్‌వర్క్‌తో ఆ షాట్‌ను పేలవంగా ఆడాడు. సూటిగా వచ్చిన బంతి.. వికెట్లను నేరుగా తాకింది. దీంతో సంజుశాంసన్ పెవిలియన్ బాట పట్టాల్సి వచ్చింది. సంజూ ఔన విధానంపై టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ స్పందించాడు. 'నేను మొదట గమనించింది ఏంటంటే.. సంజుశాంసన్ ఆడిన షాట్‌లో అసలు ఫుట్‌వర్కే లేదు.

# కీలక పోరులో టీమిండియాకు షాక్..




విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఇవాళ జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు భారత్‌పై 50 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ ఇప్పటికే 3-1 ఆధిక్యంలో ఉన్నప్పటికీ, ఈ ఓటమితో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసే అవకాశం కోల్పోయింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగుల భారీ స్కోరు సాధించింది. టిమ్ సీఫెర్ట్ (62) మరియు డెవాన్ కాన్వే (44) మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు కేవలం 8.2 ఓవర్లలోనే 100 పరుగులు జోడించారు. ఆఖర్లో డారిల్ మిచెల్ (39 నాటౌట్) వేగంగా ఆడటంతో స్కోరు 200 దాటింది. ఇక భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 2, అర్ష్‌దీప్ సింగ్ 2 వికెట్లు తీసుకుని పరవాలేదనిపించారు. 216 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 18.4 ఓవర్లలో 165 పరుగులకే ఆలౌట్ అయింది. భారత్ ఆరంభంలోనే అభిషేక్ శర్మ (0), సూర్యకుమార్ యాదవ్ (8) వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో శివమ్ దూబే ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 15 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేసిన దూబే, మొత్తం 23 బంతుల్లో 65 పరుగులు చేసి రనౌట్ అయ్యాడు. రింకూ సింగ్ (39) పోరాడినప్పటికీ అవతలి వైపు వికెట్లు పడుతుండటంతో భారత ఓటమి ఖాయమైంది. కివీస్ బౌలర్లలో కెప్టెన్ మిచెల్ సాంట్నర్ 3 వికెట్లతో అదరగొట్టాడు.

# పాకిస్థాన్ తప్పుకుంటే ఆడటానికి మేము సిద్ధమంటున్న ఐస్‌లాండ్ క్రికెట్ జట్టు




ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ పాల్గొనడంపై నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో ఐస్‌లాండ్ క్రికెట్ ఆ జట్టుపై వ్యంగ్యాస్త్రాలు సంధించింది. ఒకవేళ పాకిస్థాన్ టోర్నీ నుంచి తప్పుకుంటే, వారి స్థానాన్ని భర్తీ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామంటూ సోషల్ మీడియా వేదికగా ఓ ఫన్నీ పోస్ట్ చేసింది.టీ20 ప్రపంచకప్‌ను బహిష్కరించే అవకాశం ఉందన్న ఊహాగానాల మధ్య, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తన వైఖరిని శుక్రవారం లేదా సోమవారం ప్రకటించనుంది. పీసీబీ చీఫ్ మోహసిన్ నఖ్వీ, ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో సమావేశమైన తర్వాత తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఐస్‌లాండ్ క్రికెట్ తాజాగా స్పందించింది. "టీ20 ప్రపంచకప్‌లో పాల్గొనడంపై పాకిస్థాన్ త్వరగా నిర్ణయం తీసుకోవాలి. ఫిబ్రవరి 2న వాళ్లు తప్పుకుంటే మేము బయల్దేరడానికి సిద్ధంగా ఉన్నాం. కానీ, ఫిబ్రవరి 7 కల్లా కొలంబో చేరుకోవడం ప్రయాణపరంగా పెద్ద తలనొప్పి. పైగా మా ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌కు అస్సలు నిద్ర పట్టడం లేదు" అని ఐస్‌లాండ్ క్రికెట్ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో సరదాగా పేర్కొంది.

# యూపీ వారియర్స్‌కు గట్టి షాక్.. టోర్నీకి లిచ్‌ఫీల్డ్ దూరం




డబ్ల్యూపీఎల్ 2026 ప్లేఆఫ్స్‌కు ముందు యూపీ వారియర్స్ జట్టుకు గట్టి షాక్ తగిలింది. ఆ టీం స్టార్ బ్యాటర్ ఫోబె లిచ్‌ఫీల్డ్ గాయం కారణంగా టోర్నీకి దూరమైంది. ఆ ఆసీస్ లెఫ్ట్ హ్యాండర్.. ఈ సీజన్‌లో అద్భుతంగా ఆడుతోంది. ఆరు మ్యాచుల్లో 243 పరుగులతో యూపీ టీంలో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఆరెంజ్ క్యాప్ లీడర్‌బోర్డులో మూడో స్థానంలో ఉన్న ఆమె.. యూపీ టీం బ్యాటింగ్ లైనప్‌లో కీలకంగా ఉంది. ఈ సీజన్‌లో 150పైగా స్ట్రైక్ రేటుతో ఆడుతున్న ఆమె.. రెండు హాఫ్ సెంచరీలతో మెరిసింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న యూపీ.. ప్లేఆఫ్స్ చేరడం దాదాపు అసాధ్యమే. అయితే మిగతా జట్ల ఫలితాలు అనుకూలంగా వచ్చి, మిగతా రెండు మ్యాచుల్లో గెలిస్తే యూపీకి అవకాశం ఉంటుంది. ఇలా చివరి రెండు మ్యాచుల్లో యూపీ తప్పక గెలవాల్సిన సమయంలో లిచ్‌ఫీల్డ్ వంటి ప్లేయర్ ఈ జట్టుకు చాలా అవసరం. ఈ కీలక ంలో క్వాడ్ గాయం కారణంగా ఆమె టోర్నీ నుంచి తప్పుకోవడం కచ్చితంగా యూపీ వారియర్స్‌కు గట్టి దెబ్బే. ఆమె స్థానంలో ఇంగ్లండ్ వికెట్ కీపర్ బ్యాటర్ అ జోన్స్‌ను రిప్లేస్‌మెంట్‌గా తీసుకున్నట్లు యూపీ ఫ్రాంచైజీ ప్రకటించింది. ఆమె బేస్ ధర రూ.50 లక్షలకే అని తీసుకున్నట్లు తెలిపింది. 125 పైగా టీ20లు ఆడిన అ అనుభవం.. జట్టుకు ఉపయోగపడుతుందని ఆ టీం భావిస్తోంది.

# టీమ్ఇండియాకు అదే పెద్ద సవాలు



భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7 నుంచి టీ20 వరల్డ్ కప్ 2026 ప్రారంభం కానుంది. ప్రస్తుతం టీ20 ఫార్మాట్లో నం.1గా ఉన్న భారత జట్టు చాలా తేలికగా సెమీఫైనల్‌కు దూసుకెళుతుందని పలువురు క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే భారత్‌కు కొన్ని సవాళ్లు ఎదురుకానున్నాయని టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ అభిప్రాయపడుతున్నాడు. ముఖ్యంగా కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి వీరిద్దరినీ తుదిజట్టులోకి తీసుకునే విషయంలో ఇబ్బంది ఉంటుందని అతడన్నాడు. 'కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ గౌతమ్ గంభీర్‌కు కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి రూపంలో సవాలు ఎదురుకానుంది. వీరిద్దరినీ జట్టులో ఆడించాలంటే.. టీమ్ఇండియా ఇద్దరు సీమర్లతోనే ముందుకెళ్లాల్సి ఉంటుంది. అది పెద్ద సవాలు' అని రోహిత్ శర్మ పేర్కొన్నాడు. 'అయితే ఈ విషయంలో ఫిక్స్‌డ్ రూల్స్ అంటూ ఏ ఉండవు. కోచ్, కెప్టెన్ ఆలోచనలను బట్టి జట్టు కూర్పు ఉంటుంది. ముగ్గురు స్పిన్నర్లతో ఆడాలా? ఒక సీమర్‌ను డ్రాప్ చేయాలా అనేది కోచ్, కెప్టెన్ తీసుకోబోయే నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది' అని హిట్‌మ్యాన్ అభిప్రాయం వ్యక్తంచేశాడు. అలాగే మంచు కూడా టీ20 వరల్డ్‌కప్ మ్యాచ్‌లను తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశముందని రోహిత్ అన్నాడు. 'ప్రస్తుత న్యూజిలాండ్ సిరీస్‌ను తీసుకుంటే.. భారత్ మైదానాల్లో చాలా డ్యూ కనిపిస్తోంది. ఫిబ్రవరి, మార్చిల్లోనూ తీవ్రమైన మంచు ప్రభావం ఉంటోంది. ముంబయిలో పెద్దగా చలి లేకున్నా.. డ్యూ మాత్రం ఎక్కువగా కనిపిస్తోంది. భారత్‌లోని 90 నుంచి 95 శాతం మైదానాల్లో డ్యూ ప్రభావం ఉంటోంది. ఇది ఒక ఛాలెంజ్' అని రోహిత్ విశ్లేషించాడు.

# టీమిండియాకు రాహుల్ ద్రవిడ్ వార్నింగ్ బెల్

భారత టెస్ట్ క్రికెట్ గత కొన్నేళ్లుగా డౌన్ ఫాల్ చూస్తోంది. వరుసగా రెండు హోం వైట్‌వాష్‌లు, ఆపై విదేశాల్లో ఎదురైన పరాజయాలు ఈ పతనానికి నిదర్శనంగా నిలిచాయి. మరోవైపు వన్డే, టీ20 ఫార్మాట్‌లలో మాత్రం టీమిండియా ఆధిపత్యం కొనసాగుతూనే ఉంది. ఈ స్పష్టమైన వ్యత్యాసంపై టీమిండియా మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత న్యూజిలాండ్‌తో స్వదేశంలో ఎదురైన ఓటములు, ఆస్ట్రేలియాలో వచ్చిన ఎదురుదెబ్బలు టెస్ట్ జట్టులోని బలహీనతలను బయటపెట్టాయి. గతేడాది దక్షిణాఫ్రికాతో హోం సిరీస్‌లోనూ భారత ఓటమిపాలయింది. స్పిన్‌కు అనుకూలమైన పిచ్‌లపై ఆడేటప్పుడు




చాలామంది బ్యాటర్లు స్పష్టత లేకుండా కనిపించారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ లాంటి సీనియర్ ఆటగాళ్ల రిర్మెంట్‌తో జట్టు మార్పు దశలోకి వెళ్లింది. ఈ సమయంలో మిడిలార్డర్ బ్యాటింగ్ ఇంకా స్థిరపడకపోవడం టీమిండియాకు పెద్ద సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ టెస్ట్ క్రికెట్‌లో ఆటగాళ్లు ఎదుర్కొంటున్న అసలు సమస్యను బయటపెట్టాడు. మూడు ఫార్మాట్‌లు ఆడే ఆటగాళ్లకు టెస్ట్ మైండ్‌సెట్‌లోకి వెళ్లడానికి సరైన సమయం దొరకడం లేదని ఆయన చెప్పుకొచ్చాడు. బెంగళూరులో ది రైజ్ ఆఫ్ ది హిట్‌మ్యాన్: ది రోహిత్ శర్మ స్టోరీ పుస్తకావిష్కరణ సందర్భంగా మాట్లాడుతూ ద్రవిడ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'కొన్నిసార్లు టెస్ట్ మ్యాచ్‌కు మూడు, నాలుగు రోజుల ముందు మాత్రమే జట్టు అక్కడికి చేరుతుంది. అప్పుడు ప్రాక్టీస్ మొదలుపెట్టినప్పుడు, చివరిసారి కొంతమంది బ్యాటర్లు రెడ్ బాల్ ఆడింది నాలుగు లేదా ఐదు నెలల కిందటే అని తెలుస్తుంది' అని ద్రవిడ్ అన్నాడు. టర్నింగ్ ట్రాక్‌లు, సీమింగ్ పిచ్‌లపై గంటల కొద్దీ ఓపికతో ఆడే నైపుణ్యం టెస్ట్ క్రికెట్‌లో కీలకమని ద్రవిడ్ గుర్తుచేశాడు. 'మా తరం రోజుల్లో రెండు ఫార్మాట్‌లే ఉండేవి. ఫ్రాంచైజీ క్రికెట్ కూడా లేదు. ఒక టెస్ట్ సిరీస్ కోసం నెల రోజుల పాటు రెడ్ బాల్‌తో ప్రాక్టీస్ చేసే అవకాశం ఉండేది. అదే మా బలం' అని ద్రవిడ్ వివరించాడు.

# వుదయం సినిమా

# తారల అసలు పేర్లు



## కాంచన



కాంచన అసలుపేరు పురాణం వసుంధరా దేవి.ధనికుల ఇంట 16-8-1939 న మద్రాసులో పుట్టి బాల్యంలో నాట్యంలో శిక్షణ పొందింది. బాల నటిగా అంజలి టైటిల్ రోల్ పోషించిన 'సువర్ణ సుందరి'లోనటించింది. కాలేజీలో చదువుతుండగా ఆస్తులు కరిగి కుటుంబ పోషణకై ఎయిర్ హోస్టెస్ అయింది. దర్శకుడు సి.వి. శ్రీధర్ ఎయిర్ పోర్టులో చూసి వైజయంతి మాల తల్లి వసుంధర అనే ఆర్టిస్టు వుందని కాంచన పేరు పెట్టి 1963లో 'కాదలిక్క నేరమిల్లయ్' లో హీరోయిన్ చేస్తే విజయవంతమై ఆమె అందానికి నటనకు పేరొచ్చి బిజీ అయింది. ఈ సినిమా తెలుగులో ఆమె నటించిన' ప్రేమించి చూడు 'గా కూడా హిట్టయింది. వీరాభిమన్యు, ఆత్మ గౌరవం, డా.ఆనంద్ , అవే కళ్ళు, నేనంటే నేను, మంచి కుటుంబం,కళ్యాణ మండపం ఇలా పలు చిత్రాల్లో చక్కని నటన అందంతో అలరించింది.మనసే అందాల బృందావనం.. నీల మోహనా రా రా... అందెను నేడే అందని జాబిల్లి.. చిన్నారి బుల్లెమ్మా సిగ్గెందుకు లేవమ్మా.. రంభా ఊర్వశి తలదన్నే రమణీలలామ ఎవరీమె... అదిగో నవలోకం వెలిసే మనకోసం.. సన్నాజాజీ పువ్వులు చందమామ కాంతులు..వంటి పాటల్లో చక్కని అభినయం చేసింది. తెలుగు తమిళ కన్నడ మలయాళ హిందీ భాషల్లో 150కి పైగా సినిమాల్లో చేసి 1980లో రిటైరైంది. కన్నవారి మోసంతో మొత్తం ఆస్తులు పోతే కోర్టు ద్వారా తిరిగి తెచ్చుకుని తిరుమల తిరుపతి దేవస్థానంకి 100కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులు దానమిచ్చింది. కేరక్టర్ ఆర్టిస్టుగా రీ ఎంట్రీతో నా దేశం, ఆనంద భైరవి, శ్రీ దత్త దర్శనం, ఇటీవల అర్జున్ రెడ్డి సినిమాల్లో చేసింది. బెంగలూరులో ఉంటూ ఇటీవల చెన్నైలో పర్యటించి గత స్మృతులు గుర్తు చేసుకుంది.

## దిలీప్ కుమార్



దిలీప్ కుమార్ అసలు పేరు మహమ్మద్ యూసఫ్ ఖాన్. 11-12-1922న పెషావర్ పక్కన గలఖ్విసా ఖవాని బజార్ గ్రామంలో పండ్లు అమ్ముకునే వారి ఇంట 12వ సంతానం గా పుట్టాడు. పెషావర్ లో ఉండే రాజ్ కపూర్ (తరువాత నటుడు నిర్మాతయిన) తో కలిసి చదువుకుని ఆ తరువాత మహారాష్ట్రకు తండ్రితో చేరాడు. 1940లో పూనా చేరి డ్రై ఫ్రూట్ షాప్, కేంటిన్ నిర్వహించారు 1944లో బొంబాయి చేరితే నటి నిర్మాత దేవికా రాణి చూసి దిలీప్ కుమార్ పేరు పెట్టారు. తండ్రి సినిమా నటన ఒప్పడనే భయంతో దిలీప్ కుమార్ అనే పేరుతో బాంబే టాకీస్ పతాకాన దేవికా రాణి నిర్మించే 'జ్వార్ భాటా' లో నటించారు. కొన్ని సినిమాలు దెబ్బతిన్నాయి. అందాల తార సైరా భాను ఈయన భార్య.1947లో 'జుగ్ను 'నుంచి షహిద్, అందాజ్, దీదార్, పైగామ్, మొఘల్ ఎ అజాం, గంగా జమున, దేవదాస్, రామ్ ఔర్ శ్యామ్, ఆద్మీ, ముసాఫిర్, సంఘర్ష్ వంటి చిత్రాల విజయాలతో 1960 వరకు ముందంజలో వున్నారు. గోపి, క్రాంతి, విధాత, కర్మ, సౌధాఘర్ చిత్రాలు ఘన విజయం సాధించాయి. ద్విపాత్రాభినయం చేసిన క్విలా 1998లో అపజయం పాలైంది ఇదే దిలీప్ చివరి చిత్రం. రాజ్యసభ సభ్యుడుగా 2000సంవత్సరం నుంచి 2006 వరకు వున్నారు. భారత చిత్ర పరిశ్రమ లోని గొప్ప నటుడు అనే పేరు తెచ్చుకున్నారు. 1991లో పద్మ భూషణ్, 1994లో దాదా సాహెబ్ ఫాల్కె అవార్డు 2015 లో పద్మ విభూషణ్ స్వీకరించారు. 7-7-2021న దిలీప్ కుమార్ మృతి చెందారు.

## కమల్ హాసన్

కమల్ హాసన్ అసలు పేరు పార్థ సారధి. పరమాకుడిలో 7-11-1954న పుట్టిన తరువాత పెట్టిన పేరు పార్థ సారధి. క్రిమినల్ లాయర్ అయిన తండ్రి శ్రీనివాసన్ అయ్యంగార్ తొలుత స్వాతంత్ర సమర యోధుడుగా జైలు శిక్ష అనుభవించేటపుడు హసన్ అనే జైలు మిత్రుడు మరణంతో అతనికి గుర్తుగా తన అందరి కొడుకులకు హసన్ అని జేరుస్తూ చిన్న కొడుకుకి కమల్ హసన్ అని తరువాత మార్చాడు. తండ్రి మీద గౌరవాభిమానాలతో తమ సంతానం పేర్లకి హసన్ కలిసేలా పెట్టడం విశేషమే! బాల నటుడుగా 1960లో 'కలత్తూరు కన్నమ్మ' తమిళ సినిమాలో (కన్నమ్మ {సావిత్రి]కొడుకు సెల్వంగా) నటిస్తే బాల నటుడుగా జాతీయ స్థాయి అవార్డు వచ్చింది. కొన్ని సినిమాల్లో నటించాక 1974లో మలయాళంలో 'కన్యాకుమారి' లో నటిస్తే ఉత్తమ నటుడుగా ఫిలిమ్ ఫేర్ అవార్డు దక్కింది.అంతే కాదు ఉత్తమ నటుడుగా మొత్తం 18 ఫిలిం అవార్డులు తీసుకున్న ఏకైక నటుడు. తమిళనాడు రాష్ట్ర ఫిలిం అవార్డులు 11, నంది అవార్డులు 4, జాతీయ స్థాయిలో మూన్రాం పిరయ్, నాయగన్, ఇండియన్ సినిమాలకు ఉత్తమ నటుడు అవార్డులు వచ్చాయి .1990లో పద్మశ్రీ,2014లో పద్మ భూషణ్ అందుకున్నారు. శ్రీ శ్రీ కవితలంటే ఇష్టపడే ఆయన తడుముకోకుండా వాటిని చెబుతారు. తమిళ తెలుగు కన్నడ మలయాళ బెంగాలీ హిందీ భాషల్లో ఇప్పటికి 250 సినిమాల్లో నటించి ఇంకా నటిస్తూ వున్నారు. అంతులేని కథ,మరో చరిత్ర, అంధుడుగా అమావాస్య చంద్రుడు,ఎర్ర గులాబీలు, ఇది కథ కాదు, విభిన్నమైన మైఖేల్ మదన కామరాజు, మూకీ చిత్రం పుష్పక విమానం, నాయకన్, పొట్టి వాడుగా అపూర్వ సహోదరులు,ఇంద్రుడు చంద్రుడు, ఆకలి రాజ్యం, విభిన్నమైన మహానది ,నృత్య కౌశలం చూపే సాగర సంగమం,అంతర్ముఖుడుగా స్వాతి ముత్యం, విశిష్టమైన భారతీయుడు, స్త్రీ పాత్రలో భామనే సత్య భామనే,10 విభిన్న పాత్రల దశావతారం ఇలా దేనికవే ఈయన చేసిన అద్భుత పాత్రల చిత్రాలు. నిర్మాత, దర్శకుడు, మాటల పాటల స్క్రీన్ ప్లే రచయిత,గాయకుడు కొరియో గ్రాఫర్, నాట్య కారుడు, టీవీ హోస్ట్, పత్రిక ఎడిటర్, పార్లమెంట్ సభ్యుడు, రాజకీయ పార్టీ అధినేత ఇలా బహు ముఖ ప్రజ్ఞావంతుడు కనుకనే ఉలగ నాయగన్ (విశ్వ నాయకుడు) అని కూడా కమల్ హసన్ ని పిలుస్తారు.

## నందా



హిందీ నటి నందా అసలు పేరు నందిని కర్ణాటక. మరాఠి నటుడు సినీ నిర్మాత దర్శకుడుగా మాస్టర్ వినాయక్ గా పేరొందిన వినాయక్ దామోదర్ కర్ణాటకి దంపతుల కు 8-1-1939న జన్మించింది. ఈమె తండ్రి ప్రముఖ దర్శక నిర్మాత వి. శాంతారామ్ కి కజిన్.నందిని తండ్రి ఆమె ఏడవ ఏట పోవడంతో ఆర్థిక బాధలు చుట్టు ముట్టి బాల నటిగా సినిమాల్లో ప్రవేశించ వలసి వచ్చింది. బేబీ నందాగానే 1948లో మరాఠి చిత్రం ' మందిర్' లో నటన ప్రారంభం చేసి 1956 వరకు పలు చిత్రాల్లో చేసింది. బాబాయి శాంతారామ్ 1956లో అనాథ తర్వాత ఒక బాధతో అంధురాలైన యువతి పాత్రతో 'తుఫాన్ ఔర్ దియా' సినిమాలో చేయిస్తే చక్కని నటిగా గుర్తింపు వచ్చింది. తరువాత సంవత్సరం భాభీ లోను మంచి పేరు తెచ్చుకుంది. ఇంకా కొన్ని మరాఠి చిత్రాలు చేసింది.మరాఠి సినిమా షెవగ్యా ఛాయా షెంగా సినిమాలో చేసిన చెల్లెలు పాత్రకు మెచ్చిన జవహర్ లాల్ నెహ్రూ స్వయంగా నందాను సత్కరించారు. 'ధూల్ కా ఫూల్ ' లో 1959లో ముఖ్యమైన సహాయపాత్ర దేవానంద్ తో, కాలా బజార్ హిందీ సినిమాలో సహాయ పాత్ర చేసిహిందీ సీమలోగుర్తింపు పొందింది. ఎల్.వి.ప్రసాద్ దర్శకత్వంలో అంధురాలైన 'ఛోటి బెహన్ ' కి1959లో చాలా మంచి పేరొచ్చింది. హీరోయిన్ గా హమ్ దోనో, తీన్ దేవియాన్, కానూన్, ఆషిక్, జబ్ జబ్ ఫూల్ ఖిలే, రాజా సాబ్, ఇత్తేఫాక్, ది ట్రైన్ ఇలా పలు సినిమాలు హిట్ అయ్యాయి. షోర్, అహిస్తా, ప్రేమ్ రాగ్, మజ్దూర్ సినిమాల్లో కేరక్టర్ పాత్రలు చేసి 1983లో రిటైరయింది. 25-3-2014న గుండె పోటుతో ముంబై లో మృతి చెందింది.



- వి.ఎస్.ఆర్. కేశవరావు
9989235320

(ఇంకా వున్నారు)

## లేచిపోదాం అనుకున్నాం

చిరకాల ప్రేమికుడు ఆంటోనీ తటిల్‌తో కీర్తి సురేశ్ 2024లో ఏడడుగులు వేసిన విషయం తెలిసిందే. ఘనంగా జరిగిన వారి వివాహ వేడుక గురించి తాజాగా ఆమె ఒక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఆ మధుర క్షణాలను గుర్తుచేసుకున్నారు. పెళ్లి అంత గ్రాండ్‌గా అవుతుందని అనుకోలేదని తెలిపారు. “15 ఏళ్లు ప్రేమలో ఉన్నాం. పెళ్లి అలా వైభవంగా జరుగుతుందని కలలో కూడా అనుకోలేదు. మేం కచ్చితంగా పారిపోయి పెళ్లి చేసుకుంటామనే అనుకున్నాను. కాని, ఇంట్లో అంగీకరించడంతో ఘనంగా జరిగింది. దీంతో కల నిజమైనట్లు అనిపించింది. అందుకే మా వివాహ వేడుకలో నేను భావోద్వేగానికి గురయ్యాను. ఒక్క క్షణం నోట మాట రాలేదు. 15 ఏళ్ల ప్రేమ 30 సెకన్లలో తాళి కట్టే సమయంలో కళ్ల ముందు కదలాడింది. దీంతో ఆనందబాష్పాలు ఆగలేదు. ఆంటోనీ కూడా నమ్మలేకపోయాడు. అందుకే అతడు కూడా ఎమోషనల్ అయ్యాడు. మొదటిసారి ఆంటోనీ కళ్లల్లో నీళ్లు చూశాను. ఇది ఓ అందమైన ప్రయాణం” అని కీర్తి గుర్తుచేసుకున్నారు



## ఓటీటీలోకి ధురంధర్



బాక్సాఫీసు వద్ద ఘన విజయం సాధించిన ‘ధురంధర్’ ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యేందుకు సిద్ధమైంది. శుక్రవారం (జనవరి 30) నుంచి ‘నెట్‌ఫ్లిక్స్’లో అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ పోస్టర్‌ను పంచుకుంది. థియేట్రికల్ వెర్షన్ రన్‌టైమ్ 3 గంటలా 34 నిమిషాలు కాగా, ఓటీటీలో దాన్ని 3.25 గంటలకు కుదిరించారు. ఓటీటీలో అన్‌కట్ వెర్షన్ రిలీజ్ చేస్తారని సామాజిక మాధ్యమాల వేదికగా ప్రచారం జరిగినా రన్‌టైమ్ తగ్గడం గమనార్హం.

**రికార్డులే రికార్డులు..**

ఎలాంటి అంచనా లేకుండా 2025 డిసెంబరు 5న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా.. తొలి షో నుంచే మౌత్ టాక్‌తో దూసుకెళ్లింది. సీక్రెట్ ఏజెంట్‌గా హీరో రణ్‌వీర్ సింగ్ లుక్స్, యాక్టింగ్, విలన్‌గా అక్షయ్ ఖన్నా పెర్ఫామెన్స్, పోరాటాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అందుకు తగ్గట్టే ఈ చిత్రం వసూళ్ల రికార్డులు సృష్టించింది. దాదాపు రూ.1400 కోట్లతో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా ‘ధురంధర్’ రికార్డు నెలకొల్పింది. ఎక్కువ కలెక్షన్లు రాబట్టిన భారతీయ చిత్రాల జాబితాలో నాలుగో స్థానంలో ఉండగా, కేవలం ఒక్క భాషలోనే (హిందీ) విడుదలై, అత్యధిక వసూళ్లు సాధించిన రెండో మూవీగా రికార్డు సాధించింది. హిందీలో విడుదలైన కొన్ని రోజులకే తెలుగులోనూ రిలీజ్ చేసేందుకు ప్రయత్నాలు జరిగినా.. సాధ్యం కాలేదు. మరి ఓటీటీలో తెలుగు ఆడియో అందుబాటులో ఉంటుందో లేదో తెలియాలంటే మరికొన్ని గంటలు ఆగాల్సిందే.

**కథేంటంటే..**

1999లో జరిగిన ఐసీ 814 విమాన హైజాక్, 2001 భారత పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రదాడి ఘటనల తర్వాత భారత ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ అజయ్ సన్యాల్ (మాధవన్) ఓ కీలక నిర్ణయం తీసుకుంటాడు. పాకిస్థాన్‌ను చావు దెబ్బ కొట్టేందుకు ఆ దేశంలోని ఉగ్రవాద సంస్థల్ని సమూలంగా అంతం చేసేందుకు ఆపరేషన్ ధురంధర్ పేరుతో ఓ రహస్య మిషన్‌కు శ్రీకారం చుడతాడు. ఈ మిషన్‌లో భాగంగా పంజాబ్‌లో జైలు జీవితం గడుపుతున్న ఓ కుర్రాడిని భారత ఏజెంట్‌గా హమ్జా (రణ్‌వీర్ సింగ్) అనే మారుపేరుతో పాక్‌లోకి పంపుతాడు. మరి ఆ తర్వాత ఏమైంది? రహస్య ఏజెంట్‌గా శత్రు దేశంలో అతడి ప్రయాణం ఎలా సాగింది? ఈ కథలో సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ పాత్రలకున్న ప్రాధాన్యత ఏంటి?అన్నది చిత్ర కథ.

## మళ్లీ మూడు చిత్రాలతో



ఒక సినిమా పూర్తయ్యాక మరొక సినిమా అనే పద్ధతికి ఎప్పుడో ఫుల్‌స్టాప్ పెట్టేశారు ప్రభాస్. ఆయన కొంతకాలంగా ఒకేసారి రెండు, మూడు చొప్పున సినిమాల్ని ముందుకు నడిపిస్తున్నారు. ‘ది రాజాసాబ్’ సినిమాతో బిజీగా ఉన్న సమయంలోనే, ‘కల్కి 2898 ఎ.డి’, ‘ఫౌజీ’ సినిమాల్నీ చేశారు. దేశవ్యాప్తంగా బలమైన మార్కెట్ ఉన్న ఆయన కోసం పలు కథలు సిద్ధం అవుతున్నాయి. అన్నీ కూడా పాన్ ఇండియా స్థాయిలో, భారీ హంగులతో రూపొందుతున్న కథలే. ఏడాదికి రెండు సినిమాలైనా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో ఆయన ఆయా ప్రాజెక్టుల్ని వెంట వెంటనే పట్టాలెక్కిస్తూ వాటి కోసం డేట్లు కేటాయిస్తున్నారు. ప్రస్తుతం ‘ఫౌజీ’, ‘స్పిరిట్’ సినిమాల చిత్రీకరణ సాగుతుండగా, ‘కల్కి 2’ సినిమానీ పట్టాలెక్కించాలని నిర్ణయించారు. విజయవంతమైన ‘కల్కి 2898 ఏడీ’కి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమే ‘కల్కి 2’. నాగ్ అశ్విన్ కొంతకాలంగా ఈ సినిమా పూర్వ నిర్మాణ పనుల్ని చేస్తూ వస్తున్నారు. వచ్చే నెలలోనే ప్రారంభం కానున్న ఈ సినిమాకీ ప్రభాస్ కొన్ని రోజులు డేట్స్ కేటాయించినట్టు తెలుస్తోంది. అంటే... మళ్లీ మూడు సినిమాల్ని ఒకేసారి ముందుకు నడిపిస్తారన్నమాట. ‘ది రాజాసాబ్’ ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా ఆయన కొత్త సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే ఉద్దేశంలో ఉన్నట్టు తెలుస్తోంది.



## అల్లు అర్జున్ లోకేశ్ కనగరాజ్ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ బ్యూటీ

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, లోకేశ్ కనగరాజ్ సినిమా అఫిషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం సమకూరుస్తున్నాడు. ఓ పుస్తకం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సైన్స్ ఫిక్షన్ స్టోరీ బాక్సాఫీస్‌ను షేక్ చేయడం ఖాయమంటున్నారు విశ్లేషకులు. ఇందులో బన్నీ సూపర్ నేచురల్ పవర్స్ ఉన్న సైంటిస్ట్‌గా కనిపించబోతున్నాడని టాక్. కాగా ఆయనకు జోడీగా బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ నటిస్తుందనే రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఫైనల్ అయిపోయిందని.. త్వరలో ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రిలీజ్ కానుందని తెలుస్తోంది. ఇక శ్రద్ధ ప్రస్తుతం ‘ఈట’ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉంది. ఇప్పటికే ప్రభాస్ ‘సాహో’ మూవీ ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన బ్యూటీ.. ఈ సినిమాతో మరింత ఫేమ్ దక్కించుకునే అవకాశముంది.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Maria, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.